


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 12 జూలై 2025 19 పేజీలు






# బౌ..బౌ.. కుక్కలు..
# బాబోయ్ కోతులు..



- భయపడుతున్న జనాలు
- అడవులు, గుట్టలు ధ్వంసమవడంతో గ్రామాల్లోకి కోతులు..
- జనంపై ఎగబడుతున్న కుక్కలు
- దాడితో ఆసుపత్రుల పాలవుతున్న జనం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

**సూర్య మెట్‌పల్లి:-**

పట్టణంతో పాటు పలు గ్రామాల్లో వీధి కుక్కలతో పాటు కోతుల సంచారం విపరీతంగా పెరిగిపోతుంది. ఒంటిరిగా వెళ్తున్న మహిళలు, చిన్నారులపై దాడి చేస్తున్నాయి. ముఖ్యంగా ఇటీవల కాలంలో గ్రామాలు, పట్టణాలు అని తేడా లేకుండా కోతులు రెచ్చిపోతున్నాయి. ఆహారం కోసం జనసంచార ప్రాంతాల్లోకి వచ్చి స్వైర విహారం చేస్తున్నాయి. సేద్యం పారిశ్రామిక అవసరాల కోసం అడవులు ధ్వంసం చేయడంతో అడవిలో జీవించాల్సిన కోతులు గ్రామాల్లోకి వస్తున్నాయి. గ్రామాలపైకి గుంపులు గుంపులుగా వస్తున్న కోతులు ఇళ్లల్లో చొరబడుతూ జనాన్ని ఆగం చేస్తున్నాయి.

2లో

### ఘనంగా కరీంనగర్‌లో
# బండి సంజయ్ జన్మదిన వేడుకలు

- కరీంనగర్ అభివృద్ధిలో మంత్రి బండి సంజయ్ కీలక పాత్ర
- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు

**సూర్య కరీంనగర్**

కేంద్ర హెూంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బీజేపి నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, రక్తదానం, అన్న దానం, మొక్కలు పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భగత్‌నగర్ (మిగతా 2లో)





### కరీంనగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని
# వెంటనే నిర్మించండి

- ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించండి
- టీటీడీ బోర్డు ఛైర్మన్ నాయుడును కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



- అందరూ ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
- గర్భిణీ, బాలింతలు అంగన్వాడీ సేవలు వినియోగించుకోవాలి
- స్వయం సహాయక సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరాలి
- "శుక్రవారం సభ"లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

2లో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



# బౌ..బౌ.. కుక్కలు. బాబోయ్ కోతులు

**సూర్య మెట్‌పల్లి:-**

వాటిని అడ్డకునే వారిపై దాడి చేస్తున్నాయి. కుక్కలతో పాటు వానరాల గుంపుతో పట్టణాలు, గ్రామాల్లో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. కోతులు చేస్తున్న అలజడితో ప్రశాంతత కోల్పోతున్నారు. మరో వైపు గ్రామ సింహలుగా పిలవబడే శునకాలు సైతం గర్జిస్తున్నాయి. జనంపై ఎగబడుతూ గాయాలపాలు చేస్తున్నాయి. ఓ వైపు కోతులు మరోవైపు శునకాలు సృష్టిస్తున్న దాష్టీకాలతో పట్టణాలు పల్లెలు ప్రశాంతత కోల్పోయి పరేషాన్ లో పడుతున్నాయి.

**- వీధుల్లో కుక్కలు - కోతుల స్వైర విహారం**

పట్టణంతో పాటు పలు గ్రామాల ప్రజలు కంటిమీద కునుకులేకుండా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఒకప్పుడు పల్లెటూర్లు అంటే ప్రతి ఇంట్లో పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ళు వాడవాడలో దర్శనమిచ్చేది. కానీ ఆధునిక ప్రపంచంలో రైతులు పంటల తీరును మార్చడంతో పశు సంపద తగ్గిపోయింది. పాడి పంటలు తగ్గాయి.నాటు కోళ్లు సైతం కనుమరుగవుతున్నాయి. ఎక్కడ ఏ వాడ చూసినా గుంపులు గుంపులుగా వానరాలు దర్శనమిస్తున్నాయి. మనుషులకు మానసిక ప్రశాంతత లేకుండా చేస్తున్నాయి. ఇంట్లో చొరబడి వంట పాత్రలను, సరుకులను ఎత్తుకెళు న్నాయి ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మనుషులపై దాడి చేస్తూ గాయపరుస్తున్నాయి.వందల్లో ఉన్న వీటి సంఖ్య



వేల సంఖ్యను దాటిపోయినట్లుంది. మరోవైపు గ్రామసింహలుగా పిలవబడే శునకాలు ఒకప్పుడు గ్రామానికి కొత్తవారు వస్తే అరచి గోల చేసి సంకేతాలు ఇచ్చే శునకాలు ఇప్పుడు స్వంత ఊరు, పరాయి ఊరు అని తేడా లేకుండా జనం పై పడి గాయపరుస్తున్నాయి. చిన్నారులు వృద్ధులపై పడి గాయపరుస్తున్నాయి. వృద్ధుల పై పడి దాడి చేసి ప్రాణాలు తీసిన ఘటనలు సైతం కోకోల్లలు. కోతులకు తోడు ఊర కుక్కల బెడద పెరగడంతో జనం ప్రశాంతత కోల్పోతూ. ప్రమాదాల బారిన పడుతున్నారు. గాయాల పాలై ఆసుపత్రుల్లో చేరుతున్నారు.

**-గుట్టల ధ్వంసంతో జనావాసాల్లోకి వానరాలు..**

వ్యాపారం పేరుతో మానవుడు నియంత్రణ లేకుండా గుట్టలు, అడవులు ధ్వంసం చేయడంతో అడవుల్లో జీవనం సాగించే వానరాలు తమ ఆవాసాలను జనావాసాల్లోకి మార్చుకున్నాయి. సహజంగా అడవుల్లో చెట్లపై చేసే వింతలు విన్యాసాలు జనవాసాలపై చేస్తున్నాయి. అడవుల్లో కనపడని విచిత్ర వస్తువులు పరి స్థితులు జనావాసాల్లో కనపడటంతో వాటితో అవి విచిత్ర ధోరణిలో వ్యవహరిస్తున్నాయి. వానరాల వ్యవహారంతో జనజీవనానికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుంది. కోతుల బెడదతో రైతులు కూరగాయలను సాగు చేయడానికి జంకుతున్నారు. పంట చేలను పాడు చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడదతో గ్రామీణ ప్రాంతాల్లో చాలా వరకు కూరగాయల సాగు తగ్గిపోయింది.అవి చేసే వింత చేష్టలతో ఆస్తినష్టం పంటనష్టం జరుగుతుంది. ఇక గుంపులు గుంపులుగా గ్రామాల్లోకి ప్రవేశిస్తున్న కోతులు అవి గ్రామాన్ని వదిలి వెల్లే వరకు గ్రామంలో యుద్ధ వాతావరణమే ..ఎప్పుడు ఎలా దాడి చేస్తాయో అని జనాలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

**- రెచ్చిపోతున్న శునకాలు**

గ్రామ సింహాలుగా పిలవడే శునకాలు ఇప్పుడు రెచ్చిపోతున్నాయి. రోడ్లపై పడవేస్తున్న చికెన్,మటన్, చేపల వ్యర్థాలను తిని జనం పై పడి పీక్కు తింటున్నాయి. కర్రలతో కొట్టినా వదలకుండా గాయపరుస్తున్నాయి. ఒకప్పుడు గ్రామానికి రక్షణగా ఉన్న శునకాలు రెచ్చిపోతు జనాన్ని గాయపరచడంతో జనం ప్రశాంతత కోల్పోయి పరేషాన్ అవుతున్నారు. కోతులు, శునకాల నుంచి కాపాడాలని వేడుకుంటున్నారు.

### కోతులు, శునకాల బెడద తప్పించాలి

**- దొనికేల నవీన్ బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి.**

గ్రామాల్లో, పట్టణంలో కోతులు, శునకాల బెడద ఎక్కువయితున్నది. చిన్న, పెద్ద తేడా లేకుండా అందరిపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. కోతులు ఇంట్లోకి చొరబడి దొరికిన వస్తువు దొరికిన వస్తువు దొరికినట్లు ఎత్తుకెళుతున్నాయి. అధికారులు కోతులు, శునకాల ను పట్టుకొని సంరక్షణ కేంద్రాలకు తరలించి. వాటి బారి నుండి ప్రజలను కాపాడాలి.

### పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు

**- తోట ప్రసాద్. బిజెపి నాయకుడు.**



కోతులు, శునకాలు పట్టణంలో బీభత్సం సృష్టిస్తూ ప్రజలను భయభ్రాం తులకు గురిచేస్తున్నాయి. ఈ జంతువుల వలన ప్రజల ప్రాణాలకు ప్రమాదం పొంచి ఉంది. కోతులు, శునకాలను పట్టించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ప్రాణ నష్టం జరగకముందే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలి.

# మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు, కూరగాయలు తృణధాన్యాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కోతిరాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది.ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు తమ ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని అన్నారు. సుమారు 50 వేల ఖరీదు చేసే "ఆరోగ్య మహిళ" ఉచిత వైద్య పరీక్షలను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవాలని సూచించారు. దీనివల్ల అనేక వ్యాధులను ముందస్తుగా గుర్తించి ప్రాణాపాయం నుండి తప్పించవచ్చని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్షల ద్వారా ఏడాది కాలంలో 13 మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధిని మొదటి దశలోనే గుర్తించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా మహిళా గ్రూపు సభ్యులు తప్పనిసరిగా ఈ సేవలు వినియోగించుకొని ఇతర మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు అనేక సేవలు అందుతున్నాయని, ఆహారంతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తున్నారని, ఈ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు సంబంధించిన అన్ని మాత్రలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభిస్తాయని, ఖర్చు పెట్టి బయట కొనద్దని తెలిపారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలను సంప్రదించినా ఈ మాత్రలను ఉచితంగా అందిస్తారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలకు నాలుగు ఉచిత వైద్య పరీక్షలతో పాటు టీఫా స్కానింగ్ చేయిస్తున్నామని తెలిపారు. చదువు మధ్యలో ఆపేసిన స్వయం సహాయక సంఘాల సభ్యులు ఓపెన్ స్కూల్లో చేరి పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేయాలని సూచించారు.మున్సిపల్



కమిషనర్ ప్రపుల్ దేశాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఏడాదికాలంగా నిర్వహిస్తున్న శుక్రవారం సభ ద్వారా అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుతున్నామని తెలిపారు. మహిళలకు కుటుంబ, ఆరోగ్య తదితర సమస్యలు ఏమున్నా శుక్రవారం సభలో వెల్లడించవచ్చని అన్నారు. ప్రభుత్వ పథకాలు, ఆరోగ్య పరీక్షలు, ఆహార నియమాలు, పిల్లలు ఆరోగ్యం పై శుక్రవారం సభలో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, మెప్మా పీడీ వేణుమాధవ్ , సిడిపిఓ సబిత, వైద్యారోగ్య, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ అధికారి విచారణ చేపట్టాలి

**సూర్య కొత్తపల్లి......**

కరీం నగర్ లోని కొత్తపల్లి పట్టణంలో ఇటీవల నిర్మించిన అక్రమ నిర్మాణాల ను టౌన్ ప్లానింగ్, అధికారులు విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నా రు. అధికారులు నిర్లక్ష్యం వీడి నిర్మాణా లపై దృష్టిసారించాలని పలువురుకోరు తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారికి తెలియాకుండానే ఏలా నిర్మాణాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపి స్తున్నారు. ఇప్పటికైన జిల్లా అధికారు లు అక్రమ నిర్మాణాలపై స్పందించాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తా మని అన్నారు.





# ఘనంగా కరీంనగర్‌లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

క్యాంపు కార్యాలయంలో మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు నాయకత్వంలో జరిగిన కార్యక్రమంలో ప్రజలతో కలిసి కేక్ కట్ చేసి మొక్కలు పంపిణీ చేశారు. అనంతరం గిద్దెపెరుమాండ్ల దేవాలయం, సుభాష్‌నగర్, టవర్ సర్కిల్, బోట్ జంక్షన్, భగత్‌సింగ్ విగ్రహం వద్ద నిర్వహించిన రక్తదాన, అన్నదాన కార్యక్రమాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సంజయ్ సామాన్య కార్యకర్త స్థాయి నుండి కేంద్ర మంత్రిగా ఎదగడం గర్వకారణమని, ఆయన నేతృత్వంలో తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. స్మార్ట్ సిటీ, అమృత్ పథకాల ద్వారా కరీంనగర్ అభివృద్ధిలో సంజయ్ పాత్ర కీలకమని మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు కొనియాడారు. ఈ కార్యక్రమాల్లో బీజేపి నాయకులు, మహిళా శ్రేణులు, బీజేవైఎం కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని వెంటనే నిర్మించండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్‌లో టీటీడీ ఆధ్వర్యంలో భూమిపూజ చేసిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బీఆర్.నాయుడుని కోరారు. కొద్దిసేపటి క్రితం బండి సంజయ్ తిరుమలలో టీటీడీ ఛైర్మన్ నాయుడును కలిశారు. గతంలోనూ బండి సంజయ్ టీటీడీ ఛైర్మన్ ను కలిసి ఈ అంశాన్ని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మళ్లీ కరీంనగర్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన నిర్మాణ అంశాన్ని లేవనెత్తారు. భూమిపూజకే పరిమితమయ్యారని, ఇప్పటి వరకు నిర్మాణ పనులు ప్రారంభం కాలేదని వివరించారు. కరీంనగర్ లో శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం కోసం లక్షలాది మంది భక్తులు ఎదురు చూస్తున్నారని, వారి ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని యుద్ధ ప్రాతిపదికన ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయాలని కోరారు. దీంతోపాటు హుజూరాబాద్ నియోజకవర్గంలోని పురాతన ఇల్లందకుంట రామాలయం, కొండగట్టు అంజన్న ఆలయాల చరిత్రను బండి సంజయ్ వివరించారు. నిధుల్లేక ఈ చారిత్రక ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీటీడీ ఆధ్వర్యంలో ఆయా ఆలయాలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమగ్ర అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయపడ్డారు. తక్షణమే టీటీడీ తగిన నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన టీటీడీ ఛైర్మన్ నాయుడు అతి త్వరలోనే తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.





# విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం

**సూర్య కరీంనగర్**

కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ఎలగందులలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సైకిల్ పంపిణీలో భాగంగా కొత్తపెల్లి మండలం ఎలగందుల గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో 43 మంది విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ప్రతి పేదవాడి కి త్వరలోనే మోడీ కిట్ అందజేస్తామని వారు వెల్లడించారు.అంతేకాకుండా ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి లో 100% ఉత్తీర్ణత సాధించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి జవ్వాజి రమేష్ కదర్ల రతన్ వేముల అనిల్ కదారి శ్రీనివాస్ బైరెడ్డి వంశీ అంజన్ కుమార్ నరేష్ మల్లేశం అంజయ్య రాములు చందు కార్తీక్ సాయి సిద్దు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శనివారం 12 జూలై 2025




# మత్తడి పోచమ్మ సేవలో ప్రభుత్వ విప్ ఆది

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణం తూర్పువాడ మున్నూరు కాపు కులస్తులు ముత్తడి పోచమ్మ అమ్మవారికి బోనాలు తీస్తున్న సందర్భంగా అమ్మవారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి దయవల్ల అందరూ ఆయురారోగ్యాలతో



సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండి రైతుల జీవితాల్లో వెలుగులు నిండాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. వారి వెంట మున్నూరు కాపు సంఘం నాయకులు కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, తోట రాజు, కొండ శేఖర్, బొద్దిల మహేష్, కూరగాయల ఆగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, డైరెక్టర్ ఖమ్మం గణేష్, మాజీ కౌన్సిలర్ తూము మధు తదితరులు ఉన్నారు.

# సర్కారు బడిలో ఆన్లైన్ కోర్సులు

## - మద్రాస్ ఐఐటీతో భాగస్వామ్యం - ఆగస్టు నుంచి క్లాస్‌లు ప్రారంభం

**సూర్య ఇల్లంతకుంట**

స్కూల్ కనెక్ట్ ప్రోగ్రాంలో భాగంగా ఐఐటీ మద్రాస్‌తో మండల కేంద్రమైన ఇల్లంతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాగస్వామ్యం అయిందని, ఐఐటీ మద్రాస్ ఈమెయిల్ నిర్ధారణ చేస్తూ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాళు ప్రేమలత గురువారం రాత్రి లేఖలు చేరినట్లు శుక్రవారం తెలిపారు. పాఠశాల విద్య, ఉన్నత విద్య మధ్య అంతరాన్ని తగ్గించడం లక్ష్యంగా ఐఐటీ మద్రాస్, సెంటర్ ఫర్ అవుట్ రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్ (కోడ్) ద్వారా స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్ ప్రారంభించబడిందని,ప్రోగ్రామ్ జిల్లా నుంచి జిల్లా పరిషత్ ఇల్లంతకుంట పాఠశాల ఎంపికయ్యాయని,ఆన్లైన్ ద్వారా కోర్సులు ఆగస్టు నుండీ ప్రారంభం అవుతాయని,ఐఐటీ మద్రాస్, స్కేలర్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీతో కలిసి పనిచేయనుంది. ఈ భాగస్వామ్యంలో ఐఐటీ మద్రాస్ విద్యార్థులకు ఆన్లైన్ కోర్సులు అందిస్తుంది. డేటా సైన్స్ అండ్ ఏఐ, లకు ఏరోస్పేస్, ఆర్కిటెక్చర్ అండ్ డిజైన్, ఇంజినీరింగ్ బయోలాజికల్ సిస్టమ్స్, మ్యాథ్స్ అన్నుగ్,గేమ్స్ అండ్ పజిల్స్, పర్యావరణం, ఫన్ విత్ మ్యాథ్స్ అండ్ కంప్యూటింగ్, లా, ఎలక్ట్రానిక్ ఎన్ లార్జ్,హ్యూమానిటీస్ వంటి 10 కోర్సులను "8"వారాల వ్యవధితో ఐఐటీ మద్రాస్ విద్యార్థులకు అందిస్తుంది. ఇందుకు విద్యార్థుల నుంచి నామ మాత్రం రుసుం ఐఐటీ మద్రాస్ వసూలు చేస్తుం దని, పదో తరగతి విద్యార్థులకు ఆన్లైన్ విధానంలో ఆగస్టు నుంచి ప్రారంభమయ్యే ఈ కోర్సులు 2 నెలల పాటు జరుగుతాయని,ఐఐటీ మద్రాస్, సెంటర్ ఫర్ ఔట్రీచ్ అండ్ డిజిటల్ ఎడ్యుకేషన్ (కోడ్) ద్వారా స్కూల్ కనెక్ట్ ప్రోగ్రామ్‌కు మా పాఠశాల భాగస్వామ్యం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంచార్జి ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రంగా పనిచేస్తున్న వుడుత మహేశ్చంద్రను, ఐఐటీ మద్రాస్ వారు సూచిం చినట్లు ఇకనుండి,జడ్.పి.హెచ్.ఎస్. ఇల్లంతకుంట పాఠశాల ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యా యులు ఆర్. రమణారెడ్డి,ఎస్ మధుసూదన్ రావు, ఎం.మంజుల, ఐ. ప్రదీప్ రెడ్డి, ఎం.లత, పి. అనిల్ కుమార్,పి. సునీత, పుష్పలత,ఏ.కవిత, స్వప్న, సి.హెచ్. సంపత్ రావ్, వి. సరిత, ఎన్. సత్తయ్య, ఫయాజ్ మొహమ్మద్, ఎస్. సుజాత దేవి హర్షం వ్యక్తం చేశారు.

**- మద్రాస్ ఐఐటీతో గాలిపల్లి సర్కారు బడి భాగస్వామ్యం**

మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మద్రాస్ ఐఐటీతో భాగస్వామ్యం అయినట్లు ప్రధానోపాధ్యాయురాళు మేకల పావని శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సర్కార్ బడిలో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు సాగుతోందన్నారు. పదో తరగతి విద్యార్థులు రాబోయే రెండు సంవత్సరాల పాటు ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ల నుండి ఆన్లైన్లోఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎ1), డేటా సైన్స్, ఫౌండేషన్ కోర్సులు, కోడింగ్ ప్రాథమిక అంశాలను నేర్చుకుంటారని తెలిపారు.దీని ప్రయోజనాలు ఇలా..విద్యార్థులకు ఐఐటీలో చేరడానికి అవసరమైన ప్రాథమిక విజ్ఞానం,ఉన్నత విద్య మరియు ఉజ్వల భవిష్యత్తుకు దోహదంపడుతాయన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మేకల పావని మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలని, సులువుగా చేరుకుంటారని తెలుపుతాయని పేర్కొన్నారు.

# నర్సక్కపేట గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహారం అందజేత

**- రూ. 10 లక్షల చెక్కు అందించిన రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్**

**సూర్య ఇల్లంతకుంట**



గల్ఫ్ బాధిత కుటుంబానికి పరిహార చెక్కును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అందజేశారు. ఇల్లంతకుంట మండలం నర్సక్క పేట గ్రామానికి చెందిన ముత్యం వెంకటేశం కుటుంబానికి మంజూరైన పరిహార చెక్కును కలెక్టర్ శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో అందజేశారు. ముత్యం వెంకటేశం ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశమైన సౌదికి వెళ్లాడు. అనా రోగ్య కారణాలతో మరణించాడు. వెంకటేశం పని చేసిన కంపెనీ నుంచి పరిహారం రూ.10,81,121/- చెక్కు వచ్చింది. ఈ సందర్భంగా వెంకటేశం బార్య ముత్యం పద్మకు కలెక్టర్ చెక్కు అందజేశారు. వారి వెంట కుటుంబ సభ్యులు వున్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

**- టిపియుపిఎస్ అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్**

**సూర్య బోయినపల్లి**



విద్యారంగ సమస్యల పరిష్కరానికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని తపస్ జిల్లా అధ్యక్షులు గసికంటి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బోయినపల్లి మండలంలో శుక్రవారం నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా అయన మాట్లాడుతూ పిఆర్సి అమలు చేయడంతో పాటు ఆయుదులను విడుదల చేయాలని 317 జీవో బాధితులకు న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు. కొత్త డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి జగన్ మోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలరెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు వెంకట్రావు, మధు, మోహన్ కృష్ణ, నరేష్, నరేందర్, పర్శరాంలు పాల్గొన్నారు.

# ఉత్తమ సర్జన్‌గా డాక్టర్ పెంచలయ్య

**సూర్య రాజన్న సిరిసిల్ల**



ఉత్తమ సర్జంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన డాక్టర్ పెంచలయ్య మరోసారి ఎంపికయ్యారు. అంతర్జాతీయ జనాభా దినోత్సవం సందర్భంగా శుక్రవారం పోతుగల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ప్రముఖ ప్రభుత్వ సర్జన్ డాక్టర్ పెంచలయ్యకి ఉత్తమ సర్జన్‌గా ప్రశంసా పత్రం అందజేశారు.గత సంవత్సరం జిల్లాలో అత్యధిక ఆపరేషన్లు చేసినందుకు ఈ పురస్కారం లభించింది.ఇదే పురస్కారాన్ని గతంలో ఐదు సార్లు వివిధ ప్రాంతాల్లో పెంచలయ్య అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, పోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏంజెలీనా, డాక్టర్ సంపత్, డాక్టర్ గీతాంజలి, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య గంభీరావుపేట**



కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు కోడె రమేష్ స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. బండి సంజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బండి సంజయ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధులు దేవసాని కృష్ణ,గడ్డమిది ప్రసాద్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు తొట్ల మల్లేష్ యాదవ్, విగ్నేష్, నాయకులు గంట అశోక్, వాజీద్ హుస్సేన్, రాజు గౌడ్ దేవేందర్ ఆంజనేయులు సత్యనారాయణ గౌడ్ మోహన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

**- మేనేజర్ గుంటి సాయి కుమార్**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రంలోని జెడ్పి హెచ్ ఎస్ పాఠశా లలో విద్యా ర్థులకు కేడి సిసి బ్యాంక్ ఆధ్వర్యంలో ఆ శాఖ మేనేజర్ గుంటి సాయి కుమార్ విద్యార్థులకు నోటుబుక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా మేనేజర్ గుంటి సాయి కుమార్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 2025 సంవత్సరాన్ని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన సందర్భంగా అలాగే జ్ఞాపకం మరియు కేడీసీసీ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్రావు జన్మదిన పురస్కరించుకొని నోట్ బుక్‌లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని కోరారు. తమ బ్యాంకులో ఫిక్స్ డిపాజిట్‌లపై ఇతర బ్యాంకుల కంటే అత్యధిక వడ్డీ అందిస్తున్నట్లు తెలిపారు. అన్ని అవసరాలకు రుణాలు అందజేస్తున్నమని ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, బ్యాంకు సిబ్బంది ఉన్నారు.



# రాజన్న ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వైభవంగా ఆషాడ మాసం బోనాలు

**సూర్య, వేములవాడ**



శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఉద్యోగులు ఆలయంలో కోడె మొక్కు, స్వామి వారికి అభిషేక నిర్వహించిన తరువాత ఉప్పు గడ్డ విధిలోని యూని యన్ ఆఫీస్ నందు బోనం, పుణ్యాఃవచనము, అర్చకులచే గ్రామ దేవత, శీతల దేవత పూజ చేసి ఊరేగింపుగా వెళ్లి శ్రీ బద్దీ పోచమ్మ ఆమ్మవారికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిఎన్జీఓ అధ్యక్షులు మారం జగదీశ్వర్,ఉపాధ్యక్షులు గజ్వేల్లి రమేష్ బాబు,రాష్ట్ర కార్యదర్శిలు ఉపాధ్యాయుల చంద్ర శేఖర్,హార్మిందర్ సింగ్,రాగి శ్రీనివాస్,కరీంనగర్ టీఎన్జీఓ అధ్యక్షుడు దారం శ్రీనివాస్,కార్యదర్శి సంగెం లక్షన్ రావు, గంగారపు రమేష్,సిరిసిల్ల జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు ఎల్సాని ప్రవీణ్ కుమార్,కార్యదర్శి సుదర్శన్ శివసాయి,జగిత్యాల టీఎన్జీఓ అధ్యక్షుడు నాగేందర్ రెడీ,కార్యదర్శి అమరెందర్ రెడ్డిలతో రాజన్న ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు కూరగాయల శ్రీనివాస్,కార్యదర్శి పురాణం వంశీ,గౌరవ అధ్య క్షుడు అప్పాల కిషన్ చంద్,ఈఈ రాజేష్,డీఈ రఘునందన్,రాంకిషన్ రావు, ఏఈఓలు శ్రవణ్ కుమార్,జయకుమారి,బి.శ్రీనివాస్‌లతో పాటుగా పర్యవేక్షకులు గోలి శ్రీనివాస్, పూజిత శ్రీరాములు, యాదగిరిగుట్ట ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.బోనాల కార్యక్రమంలో ప్రతాప రామకృష్ణ, చల్మెడ లక్ష్మీ నరసింహ రావు, ఏనుగు మనోహర్ రెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.





## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

**- ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్, విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలపగా పార్టీ కార్యాలయంలో స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్రం సైతం జన గణనలో కుల గణన కూడా కలపడం రాష్ట్ర ప్రభుత్వ కష్టానికి,నిబద్ధతకు దక్కిన గుర్తింపు.బీసీ రిజర్వేషన్,కుల గణన అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్,ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో అమోదం తెలపడం తనకు ఈ సువర్ణ అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్న. జగిత్యాల ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్న అన్నారు. రిజర్వేషన్ అమలు విషయంలో కేంద్రం రాజ్యాంగ సవరణ చేయాలి అన్నారు. మున్సిపల్,పంచాయతీ ఎన్నికలలో రిజర్వేషన్



బీసీ లకు రాజకీయ ఎదుగుదలకు ఒక గొప్ప అవకాశం.ముఖ్యమంత్రి అగ్ర వర్ణాలకు చెందిన బీసీ పక్షపాతి పథకాలు,కార్యక్రమాలు అమలు చేస్తున్నారు అన్నారు. గతంలో గంగపుత్రులకు చెరువులపై, గౌడ కులస్తులకు చెట్టుపై, రజకులకు దోబి ఘాట్ హక్కు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు.నేడు వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎస్సారెస్పీ ప్రాజెక్ట్, బాగ్రానంగల్ ప్రాజెక్ట్ నిర్మాణం, జగిత్యాల కేంద్రంగా కాడా ప్రాజెక్ట్ ఉత్తర తెలంగాణకు గుండె కాయగా ఉంది అన్నారు. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా నేడు బీసీ రిజర్వేషన్.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ 42 శాతం రిజర్వేషన్ అమలు కానుంది అన్నారు. గత ఎన్నికల్లో సైతం బీసీ,ఎస్సీ,ఎస్టీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయటానికి బిఫాంలు ఇచ్చి పెద్ద పీట వేయటం జరిగింది. కేంద్ర ప్రభుత్వంను కోరుతున్నా గతంలో తమిళనాడుకి ఇచ్చిన రిజర్వేషన్ సవరణ తెలంగాణకు కూడా అమలు చేయాలి.బీసీ రిజర్వేషన్ కమిటీ,ఉప సంఘం, సభ్యులు,మంత్రులు,క్యాబినెట్ సభ్యులు, ముఖ్యమంత్రికి బీసీల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మోర హనుమాన్లు, గిరి నాగభూషణం, కోల శ్రీనివాస్, బాల ముకుందం,అడువాల లక్ష్మణ్, రవీందర్రావు, గన్నెరాజిరెడ్డి ,కాటిపల్లి గంగారెడ్డి,రాజేందర్ రెడ్డి మనోహర్ రెడ్డి, క్యాదసు నాగయ్య,చెట్పల్లి సుధాకర్, అంకం సతీష్, శేఖర్ గౌడ్, ముసుకు నారాయణరెడ్డి, గంగ రాజం, కుసరి అనిల్, వీరబత్తిని శ్రీను, రవీందర్ రెడ్డి, గోడిసెల గంగాధర్, రౌతు గంగాధర్, రామ్మోహన్రావు, శ్రీనివాస్ గౌడ్, కట్టరాజేందర్,గంగారెడ్డి, బిక్షపతి, జింబర్తి రాజ్ కుమార్,క్యాదసు నవీన్, సొల్లు సురేందర్, సుశీల్, హరీష్,మల్లారెడ్డి, సుధాకర్ రావు, ప్రవీణ్ రావు,రవి, ప్రవీణ్, గంగాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ కే ఎన్ ఆర్ కళాశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

**- 60 వసంతాల ఉత్సవాలను దిగ్విజయంగా నిర్వహించుకుందాం - ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం**

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ సైన్స్ కళాశాల 60 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ, జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ కళాశాలను సందర్శించడానికి వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు కళాశాల బృందం, ఎన్‌సీసీ విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు కళాశాల ఆవరణలో పూల మొక్కను నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల ఆవిర్భవించి 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు అందరూ త్వరలో సమావేశమై 60 వసంతాల ఉత్సవాలను కళాశాలలో ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా



ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే సంజయ్ కుమార్లు కళాశాల అభివృద్ధికి ఒక్కొక్కరు లక్ష రూపాయల చొప్పున విరాళాలను ప్రకటించారు. కళాశాల పూర్వ విద్యార్థులు 60 వసంతాల సందర్భంగా కళాశాల అభివృద్ధికి తమ వంతుగా విరాళాలు, సహాయ సహకారాలు అందించాలని కోరారు. త్వరలో నిర్వహించబోయే ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో అడ్మిషన్లు పెంపొందించుటకై కావాల్సిన కార్యాచరణ సూచించారు.కళాశాల ఆవరణలో హాస్టల్ వసతి, ఆడిటోరియం భవన నిర్మాణం, నూతన పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, అధ్యాపక పోస్టుల భర్తీ కొరకై త్వరలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించి అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఏ. అశోక్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్న వసతులు, కోర్సులు, అడ్మిషన్ల కొరకై తీసుకుంటున్న చర్యలను వారికి నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, కళాశాల పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, తాజా మాజీ కౌన్సిలర్లు తోట మలికార్జున్, వోల్లెం మల్లేశమ్, అడువాల లక్ష్మణ్, ప్రభాస్ సింగ్, నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి జన్మ దిన వేడుకలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకు కట్ చేసి స్వీట్స్, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం దేవాలయాలలో ఆయన ఆరోగ్యంగా ఉండలని పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, కిసాన్ మోర్చ జిల్ల అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కంటే సత్య నారాయణ,రాచమడుగు వెంకటేశ్వర రావు, తోట గంగారెడ్డి పటేల్, జిల్లా సత్య నారాయణ, అల్లకొండనవీన్ గౌడ్, మిట్టపల్లి ప్రకాష్, ఏలేటి వెంకట్ రెడ్డి,గడ్డం నర్సారెడ్డి, కొప్పేర మోహన్ రెడ్డి, పల్లి రాజు, కథలాపూర్ మాహేష్,జలంధర్, కాశోజి ప్రతాప్ తదితరులు ఉన్నారు.



### కలెక్టరేట్‌లోని కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్ లోని అన్ని కార్యాలయాలను అదనపు కలెక్టర్ బి ఎస్ లత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.అధికారులతో జిల్లా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు సమయపాలన పాటించాలి అన్నారు. పెండింగ్‌లో ఉన్నటువంటి ఫైల్ లను వెంటనే పరిష్కరించాలి అలాగే ప్రజావాణిలో దరఖాస్తులను పెండింగ్ ఉన్నట్లయితే వెంటనే పూర్తి చేయాలని అధికారులకు సమయ పాలన తప్పకుండా పాటించాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట కలెక్టరేట్ ఏవో హకీం, సెక్షన్ సూపర్డెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

**సూర్య జగిత్యాల**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను జగిత్యాల అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బిట్ల నరసయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అసిస్టెంట్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నరసయ్య బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీని కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఏపీపీకి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిట్ల నర్సయ్య, న్యాయవాదులు తుమ్మనపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డు కోసం దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



టొలాసా మెక్సికో (అమెరికా) యూనివర్సిటీ నుండి 2025 సంవత్సరంకుగాను వివిధ రంగాలలో సేవలు అందించిన వారికి అంబేద్కర్ ఇంటర్నేషనల్ అవార్డును అందిస్తున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు టొలాసా యూనివర్సిటీ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కాయితి శంకర్ శుక్రవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. అర్హత ఆసక్తి ఉన్న వారు జూలై 30వ తేదీలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 17 తేదిన మహారాష్ట్రలోని షోలాపూర్‌లో యూనివర్సిటీ అధి కారుల చేత అవార్డు ప్రదానం చేస్తారని తెలిపారు. దరఖాస్తులు 94913 22556 వాట్సాప్ నెంబర్‌కు పంపించాలని కోరారు.

### పోలీసుల స్పెషల్ డ్రైవ్

**- 70 వాహనాలు సీజ్, వాహనదారులకు కౌన్సెలింగ్**

**సూర్య జగిత్యాల**



జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు,డీఎస్పీ జగిత్యాల సూచనలతో శుక్రవారం పట్టణంలో టౌన్ సిఐ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్సై మల్లేష్ లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని, పత్రాలు సరిగ్గా లేని 70 వాహనాలను గుర్తించి, వాటిని సీజ్ చేసి వారికి చలాన్లు విధించారు. వాహనదారులకు నెంబర్ ప్లేట్ కచ్చితంగా అమర్చుకోవాలని కౌన్సిలింగ్ నిర్వహించారు.ఇకపైన జగిత్యాలలో వాహన దారులందరూ నెంబర్ ప్లేట్లు సరిగా ఉండే విధంగా చూసుకుంటూ ట్రాఫిక్ రూల్స్‌ని క్రమం తప్పకుండా పాటించాలని పోలీస్ అధికారులు ప్రజలకు సూచించారు.

### విద్యార్థులపై పిచ్చికుక్క దాడి

**- ఎనిమిది మంది విద్యార్థులకు, ఓ మహిళకు గాయాలు**

**- పాఠశాలకు వెళ్తుండగా వారిపై ఎగబడ్డ కుక్క**

**సూర్య మెట్‌పల్లి**



పాఠశాలకు వెళ్లే విద్యార్థులపై పిచ్చికుక్క దాడి చేసిన ఘటన పట్టణంలో శుక్రవారం చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని వినాయక నగర్‌లో ఉన్న ఓ పాఠశాలకు వెళ్లే ఎనిమిది మంది విద్యార్థులతో పాటు ఒక తల్లిపై పిచ్చి కుక్క దాడికి పాల్పడింది. గాయపడిన విద్యార్థులను పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. విద్యార్థులను పరీక్షించిన వైద్యులు స్వల్ప గాయాలు కావడంతో వ్యాక్సినేషన్ వేసి చికిత్స అందించారు. ఉదయం పూట పాఠశాలకు వెళుతున్న సమయంలో ఒక్కసారిగా ఎనిమిది మంది విద్యార్థులతో పాటు ఓ మహిళ పై పిచ్చి కుక్క దాడికి పాల్పడగా వారితోపాటు స్థానికులు భయందోళనకు గురయ్యారు. పిచ్చికుక్క దాడికి పాల్పడుతుందని మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ ద్వారా తెలుపగా దానిని పట్టుకునే, చంపివేసే అధికారం వారికి లేదని కమిషనర్ తెలిపాడని స్థానికులు చెబుతున్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

శనివారం 12 జూలై 2025




# పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ బోర్డు పెట్టేలా చేసుకోవద్దు

- ఖాకీ యూనిఫామ్ ఇచ్చింది దుద్దిల్ల కుటుంబం కాదని పోలీసులు గ్రహించాలి
- ఊకదంపుడు కేసులు, బెదిరింపులకు మేము భయపడేది లేదు
- ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యంను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం
- పోలీసులపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఫైర్

**సూర్య మంథని**

పోలీసులకు ఖాకీ యూనిఫాం ఇచ్చింది దుద్దిళ్ల కుటుంబం కాదనే విషయాన్ని నియోజకవర్గం లోని పోలీసులు గ్రహించాలని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగం ప్రకాం మే ఉద్యోగాలు వచ్చాయని గుర్తించాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. రామగిరి మండలానికి చెందిన మాజీ మార్కెట్ కమిటి చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూదరి సత్యనారాయణగౌడ్‌ను గురువారం రాత్రి అరెస్ట్ చేసి శుక్రవారం మంథని కోర్టులో హాజరు పర్చారు. కోర్టు నుంచి బెయిల్‌పై బయటకు వచ్చిన పూదరి తో కలిసి ఆయన మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో బీసీ నినాదం ఎత్తుకున్న తమపై అణిచివేయాలనే ఆలోచనతో మంథని ఎమ్మెల్యే చాలా తెలివిగా ఇక్కడ బీసీ, ఎస్సీ అధికారులను పెట్టించి తమపై అక్రమ కేసులు బనాయించాలని చూస్తున్నారని అన్నారు. కులాల మధ్య చిచ్చుపెట్టి మంటకాగుతున్నారని, పోలీసులను వాడుకోవడం మంథని ఎమ్మెల్యేకు అలవాటేనని ఆయన విమర్శించారు. ఇప్పటికే ఇక్కడి పరిస్థితులపై పోలీసులకు వివరించడం జరిగిందని, పరిస్థితులను అర్థం చేసుకోవాలని చెప్పినా పోలీసుల్లో మార్పు రావడం లేదన్నారు. మంథని సీఐ, రామగిరి ఎస్ఐతో పాటు పెద్దపల్లి ఎస్ఐ అత్యుత్సాహం ప్రదర్శించారని ఆయన మండిపడ్డారు. ఓ ప్రేమ వ్యవహారంలో పూదరి సత్యనారాయణను అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రేమించి పెళ్లి చేసుకున్న అమ్మాయిని పెద్దపల్లిలో తల్లిదండ్రులకు అప్పగించారని, అయితే తాలిబొట్టు తీసేసి ఇబ్బందిపెడితే మళ్లీ రామగిరికి వచ్చిందన్నారు. ఈ క్రమంలో గ్రామ పెద్దలుగా అక్కడకు వెళ్లిన పూదరిపై కేసు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఓ వైపు ప్రభుత్వాలు కులాంతర



వివాహాలను ప్రోత్సహించాలని పదేపదే చెప్తుంటే ఇక్కడ మాత్రం పోలీసులు కులాంతర వివాహాలను అడ్డుకుని కులాలను మాత్రమే ప్రోత్సహిస్తున్నారని, అలాంటి పెద్దపల్లి, రామగిరి ఎస్ఐల పై చర్యలు తీసుకుని సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో పెద్దపల్లి ఎస్ఐని మఫ్టిలో రామగిరికి ఎలా పంపించారో ఏసీపీ సమాధానం చెప్పాలన్నారు. ఒక్క రామగుండం కమీషనర్ తప్ప మిగతా పోలీసులంతా మెజిస్టేట్‌ను ఒప్పించే ప్రయత్నాలు చేశారని, కానీ పూదరిపై కేసు న్యాయబద్దంగా లేదంటూ తిరస్కరించారని అన్నారు. నియోజక వర్గంలో అక్రమ కేసులు పెట్టిన జక్కు శ్రావన్, జువ్వాజి తిరుపతి, నేడు పూదరి సత్యనారాయణ గౌడ్‌ల విషయంలో కోర్డు తీర్పునుచూసి పోలీసులు అవమానపడాలన్నారు. సమాజంలో న్యాయ వ్యవస్థల ద్వారా ప్రజాస్వామ్యం వర్థిల్లుతుంది, కనుకనే ఈ కేసులను తిరస్కరించారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో అనాదిగా మంథని ఎమ్మెల్యే కుటుంబం పోలీసులను వాడుకోవడం, పోలీసులపై తాము కొట్లాడటం ఇదేమి కొత్తది కాదని, ఇది అలవాటుగానే మారిందన్నారు. తాను ఒంటిరిగా ముందడుగు వేసినా ఈనాడు నియోజకవర్గంలో 72వేల మంది తనవెంట ఉన్నారనే విషయాన్ని పోలీసులు గమనించాలని, 35ఏండ్ల రాజకీయ జీవితంలో తాను మంథని ఎమ్మెల్యేకు ఓనమాలు నేర్పించిన విషయాన్ని గుర్తించాలన్నారు. ఇప్పటికే పూదరిపై 15కేసులు పెట్టారని, ఇంకా 50కేసులు పెట్టినా భయపడేది లేదని, ఊకదంపుడు కేసులకు వెనుకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికే పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ కార్యాలయ బోర్డులు పెడుతామని హెచ్చరించామని, డిసెంబర్‌లోగా మార్పు రాకపోతే బోర్డులు పెట్టక తప్పదన్నారు. కేవలం తమ సామాజిక వర్గాలకు చెందిన వాళ్లు ఉన్నారనే ఆలోచనతోనే ఆలస్యం చేస్తున్నామని, తమ సామాజిక వర్గంలో ఉద్యోగం రావాలంటే ఎన్నో కష్టాలు పడాల్సి వస్తుందనే ఆలోచన చేస్తున్నామని, తమ వర్గాలకు రాజకీయ, ఆర్థిక సామాజిక చైతన్యం వచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. మంథని పోలీసులకు చిత్తశుద్ధి ఉంటే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఇచ్చి ఒక్కటి అమలు చేయకుండా ఈ సమాజాన్ని మోసం చేసిన మానీఫెస్టో కమిటి చైర్మన్, మంథని ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలని అన్నారు. అంతే కాకుండా రామగిరి మండలంలో గంజాయికి అలవాటు పడి బాల్యం చెడిపోతుందని, మంథని ఎమ్మెల్యే తీసుకువచ్చిన జేఎన్‌టీయూ వల్ల యువత డ్రగ్స్‌కు అలవాటుపడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని, అనేక వీడియోలు వైరల్ అవుతున్నాయని అన్నారు. అలాంటి వాటిని కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలనే కానీ ఊకదంపుడు కేసులు పెడుతూ భయాందోళనలకు గురి చేస్తామంటే సహించేదిలేదని ఆయన స్పష్టం చేశారు. చట్టం పోలీసులకు ఉద్యోగాలు ఇచ్చింది తమను కంట్రోల్ చేసి అక్రమ కేసులు పెట్టడానికి కాదనే విషయాన్ని ఈ ప్రాంత పోలీసులు గమనించాలని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కమాన్పూర్, రామగిరి, ముత్తారం, కాటారం, మహాదేవపూర్, మల్హార్, మంథని మండలాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యమంలా వన మహోత్సవం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఐటిఐ కళాశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, జిల్లా అటవీ అధికారి శివయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి ఆకు పచ్చ తెలంగాణ కోసం తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. మానవాళికి ప్రాణవాయువు ఇచ్చే చెట్లను అధికంగా నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతలను తీసుకోవాలన్నారు.పచ్చదనాన్ని పెంచే వన మహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం 18 కోట్ల మొక్కలను నాటేందుకు లక్ష్యాన్ని నిర్ణయించినట్లు తెలిపారు. లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో ఈ సంవత్సరం అత్యధికంగా మొక్కలు నాటేందుకు ప్రతి ఒక్కరూ లక్ష్యంగా పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, ఆర్డీవో రంగారావు, తాసిల్దార్ రాజయ్య, అటవీశాఖ అధికారులు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

- డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రుకి పిల్లల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఆర్జీ-2 పరిధిలోని పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డైరెక్టర్ (పా) గౌతమ్ పోట్రుకి పిల్లల తల్లిదండ్రులు వినతిపత్రం అందజేశారు. పాఠశాలలు ప్రారంభమైనప్పటికీ నూతన టీచర్లను తీసుకోలేదని వెంటనే వారిని తీసుకోవాలని కోరారు. స్కూల్ మెయిన్ గేట్ వద్ద తప్పనిసరిగా వాచ్ మెన్ ను ఉంచాలని, సెంటినరీ కాలనీ నుంచి పాఠశాలకు కంపెనీ ఆధ్వర్యంలో బస్సులను నడపాలని కోరారు. వచ్చే సంవత్సరం నుండి ఆర్జీ-3 ఏరియాలో కూడా ఒక పాఠశాలను సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని, అలాగే పిల్లల కోసం యోగ, పర్సనాలిటీ డెవలప్మెంట్, డ్రాయింగ్, డాన్స్ క్లాసులను కూడా పెట్టాలని కోరారు. దీనికి స్పందించిన డైరెక్టర్(పా) గౌతమ్ పోట్రు మాట్లాడుతూ తప్పకుండా పిల్లల భవిష్యత్తు కోసం సంస్థ మంచి నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరగోని సంతోష్, జోసెఫ్, కిరణ్, రామాంజనేయులు, కృష్ణ, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## గాయత్రిలో పేపర్ బ్యాగ్ డే

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్లాస్టిక్ సంచులకు బదులుగా పేపర్ బ్యాగు వాడకాన్ని అలవాటు చేయాలని లక్ష్యంతో ప్రతి సంవత్సరం జూలై 12న నిర్వహించే పేపర్ బ్యాగ్ డే ను శుక్రవారం పెద్దపెల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ పాఠశాలలో పేపర్ బ్యాగ్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కాగితపు సంచులను తయారు చేశారు. పోస్టర్ ప్రదర్శన, ప్లాస్టిక్ ద్వారా కలిగే నష్టాలను నాటిక ప్రదర్శన ద్వారా వివరించారు. ప్లాస్టిక్ వాడకం మానేయండి, భూమిని పరిరక్షించండి అంటూ నినదించారు. అనంతరం గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు పర్యావరణానికి హానికరమని వాటికి బదులుగా పేపర్ బ్యాగులను ఉపయోగించడమే పర్యావరణ పరిరక్షణకు మొదటి అడుగు అని అన్నారు. పర్యావరణ హితమైన పేపర్ బ్యాగుల తయారీలో విద్యార్థులు చూపిన సృజనాత్మకతను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున దేవస్థానంలో సంజయ్ జన్మదిన పురస్కరించుకొని ప్రత్యేక పూజలు జరిపారు. కొలనూర్ ఎస్సీ కాలనీ ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్స్, మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామ అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కైరునిసా తాజ్, పుల్ల సదయ్య గౌడ్, కొంగర అనిల్, అనిల్ రావు, పృథ్వీరాజ్, కారంగుల నవీన్, దేవరకొండ శ్రీనివాస్ చారి, దాత రాకేష్, గొడుగు బిక్షపతి, చిన్నాల సుమన్, రాజు, గోపగోని తిరుపతి, మడపు శ్రీకాంత్, ఉప్పు శ్రీకాంత్, రాకేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా రైతుల మధ్య, పంట పొలాల్లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడేపు జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో పంట పొలాల్లో మహిళ రైతుల తో మధ్య వారితో కలిసి ఘనంగా నిర్వహించారు. వరినాటు వేసే పొలంలో మహిళ రైతులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గూడేపు జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని కరీంనగర్ కార్పొరేటర్ నుండి నేడు కేంద్ర సహాయ మంత్రిగా ఎదిగిన గొప్ప నాయకుడు బండి సంజయ్ అని వారు కొనియాడారు. వరి పొలంలో మహిళ రైతులతో కలిసి బండి సంజయ్ అన్న జన్మదిన వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. వారు ఆయురారోగ్యాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా బిజెపి జిల్లా అధ్యక్షులు గూడెపు జనార్దన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల, రామగిరి మహేందర్, ఏదునూరి వెంకటేశ్వర్లు, జంగా కిరణ్ రెడ్డి ,కూస రాజు, కాల్వ రాధాకృష్ణారెడ్డి శేనమేన కుమార్, కటకం సాయిచంద్, పెరుగు రాజు ,మహిళల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# లండన్‌లో టాక్ బోనాల జాతర సంబరాలు

## - ప్రత్యేక ఆకర్షణగా లండన్ పురవీధుల్లో తొట్టెలతో ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు

సూర్య కోరుట్ల రూరల్




లండన్ : తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ యునైటెడ్ కింగ్డమ్ టాక్ ఆధ్వర్యంలో లండన్‌లో బోనాల జాతరను వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు యుకే నలుమూలల నుండి సుమారు రెండు వేలకు కు పైగా ప్రవాస కుటుంబ సభ్యు లు హాజరు అయిన బోనాలను అంగరంగ వైభవంగా సంబరాలతో నిర్వహించుకు న్నారు తెలంగాణ అంటేనే బోనాలు బోనాలు అంటేనే తెలంగాణ అని తెలంగాణ ఖ్యాత గురిం చి తెలియజేశారు. టాక్ అధ్యక్షుడు రత్నాకర్ కడుదుల, ఉపాధ్యక్షులు శ్రీమతి శుష్మణ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి సుప్రజ పులుసు నాయకత్వంలో ప్రారంభమైన వేడుకలకు, వ్యాఖ్యాతలుగా ఉపాధ్యక్షులు సురేష్ బుడగం, కమ్యూనిటీ అఫైర్స్ ఛైర్పర్సన్ గణేష్ కుప్పాల మరియు కార్యదర్శి శైలజా జెల్ల వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా పార్లమెం టరీ అండర్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ (మైగ్రేషన్ , సిటిజన్ షిప్ సీమా మల్హోత్రా, మాజీ ఎంపీ వీరేంద్ర శర్మ, హౌంస్లో నగర మేయర్ అమీ క్రాఫ్ట్ మరియు అతిదులుగా కెన్సింగ్టన్ అండ్ చెల్సియా డిప్యూటీ మేయర్ ఉదయ్ ఆరేటి ఎంపీ కంటెస్టెంట్ ఉదయ్ నాగరాజు, స్థానిక కౌన్సిలర్లు ప్రభాకర్ ఖాజా, అజిమీర్ గ్రేవాల్, ప్రీతమ్ గ్రేవాల్, బంధన చోప్రా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు టాక్ వ్యవస్థాపకుడు అనిల్ కూర్మాచలం మరియు యూకే తెలుగు బిజినెస్ ఛాంబర్ డైరెక్టర్ సిక్కా చంద్రశేఖర్ గౌడ్ ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. స్వదేశంలో జరుపుకున్నట్లు సాంప్రదాయ బద్ధంగా పూజలు నిర్వహించి, తొట్టెల ఊరేగింపు ప్రత్యేక ఆకర్షణ గా నిలిచాయి. కుటుంబ సమేతంగా అంతా కలిసి ఇలా వేడుకలు చేసికొని రాబోయే తరాలకి తెలియజెప్పడం ఎంతో స్ఫూర్తినిస్తుందని,. బ్రిటన్ అన్ని వర్గాల ప్రజలను, సంస్కృతుల్ని ఆదరించే గొప్ప దేశమని మనమంతా కలిసి మెలిసి ఐక్యం గా ఉండాలని ముఖ్య అతిదులు తెలిపారు .తెలంగాణ రాష్ట్ర ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు టాక్ వ్యవస్థాపకుడు అనిల్ కూర్మాచలం మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్రవాస తెలంగాణ సంఘాలు ఏర్పడి తెలంగాణ సంస్కృతిని విశ్వవ్యాప్తం అయ్యేయి కృషి జరుగుతుందంటే దానికి కారణం మన ప్రత్యేక రాష్ట్రం మనకు ఏర్పాటు అవడమేనని, కాబట్టి అన్ని సందర్భాల్లో రాష్ట్ర ఏర్పాటు కొరకై ముందుండి నాయకత్వం వహించిన ఉద్యమశిఖ రం రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి కెసిఆర్‌ను మనం అన్ని సందర్భాల్లో గుర్తు చేసుకోవాలని తెలిపారు. అలాగే తెలంగాణ ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలిపి, టాక్ సంస్థ చేస్తున్న కార్యక్రమాలు గొప్పగా ఉన్నాయని కార్యవర్గాన్ని అభినందించారు. మన రాష్ట్ర పండగని మరింత వైభవంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. టాక్ సంస్థ అధ్యక్షులు రత్నాకర్ కడుదుల మాట్లాడు తూ ప్రవాస తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. టాక్ సంస్థ ,తెలంగాణా ప్రజల కోసం, ప్రపంచం లో ఉన్న తెలంగాణా బిడ్డల కోసం చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించి, అందరు ఇందులో భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు. టాక్ సంస్థని అన్ని సందర్భాల్లో సూచనలు సలహాలు ఇస్తూ ముందుకు నడిపిస్తున్న ఎమ్మెల్సీ కవిత కు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ఉపాధ్యక్షురాలు శు షుమన రెడ్డి మాట్లాడుతూ, టాక్ సంస్థ ద్వారా జరుపుతున్న బోనాల వేడుకలకు విచ్చేసిన అతిథులకు, స్థానిక ప్రవాసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆడబిడ్డలందరు బోనాలతో మన సంస్కృతిని విశ్వవ్యాప్తం చేస్తున్న తీరు నూతన ఉత్సాహాన్ని నింపిందని అన్నారు. టాక్ చేస్తున్న కార్యక్రమాల గురించి అలాగే భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి సభకు వివరించారు. ప్రధాన కార్యదర్శి సుప్రజ పులుసు మాట్లాడుతూ బోనాల జాతర ఇంతటి విజయం సాధించడం సంతోషం గా ఉందని తెలిపారు. టాక్ వ్యవస్థాపకులు అనిల్ కూర్మాచలం అన్న తన సహకారం, సూచనలు, స్ఫూర్తి వల్లే ఇంత ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నాం అని తెలిపారు. ఎన్నారై బీ. ఆర్. యస్ యూకే అధ్యక్షులు మరియు టాక్ జాతీయ కన్వీనర్ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలందరికీ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. లండన్ లో తెలంగాణ రాష్ట్ర పండుగను ఇంత ఘనంగా నిర్వహించుకోవడం గర్వాంగా ఉందని, , ప్రవాస తెలంగాణ సంఘాలు ఏర్పడ్డాక బోనాలు - బతుకమ్మ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. టాక్ అడ్వైసరి చైర్మన్ మట్టా రెడ్డి మాటాడుతూ బోనాల జాతర వేడుకల విజయానికి కృషి చేసిన సహకరించిన స్థానిక ప్రభుత్వ యంత్రంగానికి, టాక్ కార్యవర్గానికి, స్థానికి సంస్థలకు మరియు అతిథులకు, అలాగే హాజరై ప్రోత్సహించిన ఎన్నారై మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నారై బీ. ఆర్. యస్ యూకే మాజీ అధ్యక్షులు మరియు టాక్ జాతీయ కన్వీనర్ అశోక్ గౌడ్ దూసరి వందన సమర్పణతో కార్యక్రమం ముగించారు. ఈ పూణాన కార్యక్రమం నిర్వహణ స్పాన్సర్స్, అలాగే సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని సంస్థ ఎగ్జిక్యూటివ్ టీం జ్ఞాపిక లతో ప్రసంశించారు. ఈ కార్యక్రమంలో టాక్ అధ్యక్షులు రత్నాకర్ కడుదుల, శుష్మున రెడ్డి, సుప్రజ పులుసు, అశోక్ దూసరి, నవీన్ రెడ్డి ,గణేష్ కుప్పాల, పవిత్ర, సత్య చిలుముల, మట్టా రెడ్డి, సురేష్ బుడగం, రాకేష్ పటేల్, సత్యపాల్ రెడ్డి పింగిళి, రవి రేతినేని , రవి ప్రదీప్ పులుసు , మల్లా రెడ్డి, , గణేష్ పాస్తాం , శ్రీకాంత్ జెల్ల , నాగ్ , శ్రీధర్ రావు , శైలజ జెల్ల ,స్నేహ , విజయ లక్ష్మి , శ్వేతా మహేందర్ , స్వాతీ , క్రాంతి , శ్వేత , శ్రీ విద్య , నీలిమ , పృద్వి , మని తేజ , నిఖిల్ రెడ్డి , హరి గౌడ్ , రంజిత్ , రాజేష్ వాక, మాధవ రెడ్డి , అంజన్, తరుణ్ లూణావత్, సందీప్ , ఆనంద్ , లత , పావని , జస్వంత్ , మాడి, ప్రశాంత్, వినోద్ నవ్య , ఉమా , తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

# అభివృద్ధి ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

సూర్య కోరుట్ల రూరల్




మండలంయూసుఫ్ నగర్ గ్రామంలో పద్మశాలి సంక్షేమ సంఘానికి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ మూడు లక్షల రూపాయల ప్రొం డింగ్ పత్రాన్ని పద్మశాలి సంక్షేమ సంఘ సభ్యుల కు అందజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం అదే గ్రామంలో గల విశ్వబ్రాహ్మణ సంఘానికి కూడా మూడు లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని సంఘ సభ్యుల కు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని ప్రజాసంక్షేమం అభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు అందులో భాగంగానే కుల సంఘాల అభివృద్ధికిసంఘ భవనాలకు కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు పద్మశాలి సంక్షేమ సంఘం విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలి

## - తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రావు

సూర్య జగిత్యాల ప్రతినిధి



ఉపాధ్యాయులకు సంబంధించి ఏడాదిగా పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులను ప్రభుత్వం విడుదల చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన్ పల్లి ప్రసాద్ రావు, నాయకులు డిమాండ్ చేశారు. జగిత్యాల మండలంలోని వివిధ పాఠశాల ఉపాధ్యాయులను కలుస్తూ తపస్ సభ్యత్వ అభియాన్ కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తపస్ జిల్లా ప్రధానకార్యదర్శి బోయినపల్లి ప్రసాద్ రావు మాట్లాడుతూ మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆరోగ్య భద్రత కార్డులు అందించాలని కోరారు. తపస్ నాయకులు మాట్లాడుతూ జీపీఎఫ్ పార్ట్ ఫైనల్, రిటైర్మెంట్ బెనిఫి ట్లతో పాటు పెండింగ్ లో ఉన్న బిల్లులను, నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగనున్న పదోన్నతుల ప్రక్రియ లోపీఎస్ హెచ్ఎం ప్రమోషన్లలో బీఈడీ, డీఈడీలలో కామన్ సీనియార్టీ ఆధారంగా ప్రమోషన్లు ఇవ్వాలని ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా ఉపాధ్యక్షులు కొలుముల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రమేష్,దేవరకొండ శ్రీనివాస్ గుండు రామకృష్ణ, జంగిలి గంగాధర్, మండలం ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం

సూర్య జగిత్యాల అర్బన్




జగిత్యాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్, హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ జనా భా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇంచార్జ్ ప్రిన్సి పల్ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు యన్ సంగీత రాణి డి సుజాత జి శ్రీలత, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ నీరజ జనాభా విస్ఫో టనం వలన కలిగే లాభనష్టాలు దుష్పరిణామాలు ఫలితంగా దేశంలో పేదరికం నిరుద్యోగం సామాజిక అసమానతలు ఎలా పెంపొందించ బడతాయో ఫలితంగా దేశ అభివృద్ధి ఎలా కుంటుపడుతుందో వివరించా రు. భావిభారత పౌరులుగా జనాభా విస్ఫోటనాన్ని నియంత్రించే బాధ్యత విద్యార్థులదే అని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తన అభిప్రా యాలను వెలిబుచ్చిన కళాశాల మొదటి సంవత్సరం బీకాం విద్యార్థిని అధిక ఆనంను కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ప్రమోద్ కుమార్ అధ్యాప కులు అభినందించారు. ఈ అవగాహన కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ చంద్రయ్య, హెల్త్ క్లబ్ కో - ఆర్డినేటర్ జి నీరజ, జమున, మల్లికార్జున్, జ్యోత్స్న కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు ఉచిత మల్టీ మెగా వైద్య శిబిరం

సూర్య జగిత్యాల ప్రతినిధి

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోని చిన్నాపూర్ గ్రామంలో శనివారం ఉచిత మల్టీ మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహ కులు ప్రముఖ గాయకులు ఎస్పీ మల్లిక్ తేజ తెలిపారు. వాస్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం వీ మ్యూజిక్ సారథ్యంలో మల్లారెడ్డి నారాయణ మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి సౌజన్యంతో ఈ వైద్య శిబిరం చిన్నాపురులోని ప్రాథమి క పాఠశాల లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్యు లు పరీక్షలు చేస్తారని తెలిపారు. జనరల్ ఫిజిషియన్, జనరల్ సర్జరీ, స్త్రీ సంబంధిత సమస్యలు, కీళ్ళు, ఎముకలు, చెవి, ముక్కు, గొంతు, కంటి, వెన్నెముక, గుండె పరీక్షలు,చర్మవ్యాధులు, ఊపిరి తిత్తుల వ్యాధులు, చిన్న పిల్లల తదితర వైద్యులు శిబిరంలో పాల్గొని పరీక్షిస్తారని మల్లిక్ తేజ వివరించారు. చిన్నాపూర్ చందయ్యపల్లె గ్రామాలతో పాటు చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు ఉచితవైద్య శిభిరానికి హాజరై వారి ఆరోగ్య సమస్యలను డాక్టర్ల దృష్టికి తీసుకెళ్లి పరీక్షలు చేయించుకుని మందులు, అవసరమైన వారికి ఆపరేషన్లు చేయించుకోగలరని ఆయన విజ్ఞప్తి చేశారు.

# శక్తి కేంద్రాలను నొక్కడం వల్ల సహజ సిద్ధంగా రుకుమాతలనుండి ఉపాసన పొందవచ్చు

## - వైద్యులు సాంబారి ప్రభాకర్

సూర్య కోరుట్ల రూరల్



పట్టణంలోని శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు బోగ రవి కుమార్ ఆధ్వర్యంలో సనాత ధర్మ పరిరక్షణ ధ్యేయంగా ఏర్పడిన ఈ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సీనియర్ హైకోర్టు అడ్వకేట్ చెరుకుపల్లి రాజేష్ బాబు కోరుట్లలో ఆదర్శనగర్ లోని ఎమ్మార్వో కార్యాలయం ఎదు రు భవనంలో ఉచిత హోలిస్టిక్ అక్యుపంక్చర్ థెరపీ సాంబారి అశోక్ కుమార్, యాభై మంది పేషంట్ల నుఉద్దేశించి మాట్లాడుతూ పురాతన కాలం నుండి వాడకంలో ఉన్న వైద్యం విధానం ఇందులో రోగి యొక్క నాడి పరీక్షించి అంతర్గత పంచ భౌతిక స్థితులను బ్యాలెన్స్ చేయడం శక్తి కేంద్రాలను నొక్కడం వల్ల సహజసిద్ధంగా రుకుమాతల నుండి ఉపాసనం పొందవచ్చు అన్నారు ఆధ్వర్యంలోవైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగిం దని ఈ సదవకాశాన్ని కోరుట్ల పట్టణ నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు కూడా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ప్రతి శు క్రవారం ఉదయం తొమ్మిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారని ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్విని యోగం చేసుకోవాలని కోరుచున్నాం మా శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ కోరుట్ల ప్రముఖులు సందర్శన నిమిత్తము విచ్చేసిన అష్టలక్ష్మి టెంపుల్ కోరుట్ల చిలక గంగాధర్ సుజాతకు సంస్థ నుండి చిరు సన్మానము చేయ డం జరిగింది రాష్ట్ర అధ్యక్షులు బోగరవి కుమార్, చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు ముక్క దాము, ఉపాధ్యక్షులు సంపత మల్లయ్య, కార్యదర్శి తుమ్మలపెల్లి మహేష్, కోరుట్ల కాంసెన్సీ ఇన్చార్జ్ శ్రీ అదువల ప్రభాకర్, నాయకత్వంలో కోరుట్ల ఉచిత వైద్య సేవా ఇన్చార్జ్, ఎడెలి రాజారాం, పోలవరం తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

సూర్య కోనరావుపేట



కోనరావుపేట మండలం ధర్మారం లో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు అతికం శ్రీనివాస్ గౌడ్ తండ్రి ఆగయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెంద గా బాధిత కుటుంబాన్ని మాజీ జడ్పీ టీసీ చెన్నమనేని శ్రీకుమార్ శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంగలి వెంకన్న, నాయకులు అసరి దేవరాజు,గుర్రం బాలయ్య, పొట్లపల్లి గోపాల్ రావు ఉన్నారు.

# ఆలయ అభివృద్ధి పాలకవర్గం లక్ష్యం కావాలి

## - పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**సూర్య తిమ్మాపూర్**



శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధి నూతన పాలకవర్గం లక్ష్యం కావాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలోని శ్రీ సీతారామ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కొత్త పాలకవర్గం ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జాతర, పండుగల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. అంతేకాకుండా సంపూర్తి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. ఆలయాల అభివృద్ధి, సౌకర్యాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ ఇచ్చారు. అంతకు ముందు ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ బండారిపెల్లి లక్ష్మణ్, పాలకవర్గ సభ్యులు గాజుల అంజయ్య, బూత్కూరి శ్రీనివాస్, కవ్వంపల్లి మహేశ్, జినుక శ్రీనివాస్, గోలి లక్ష్మి, కందుకూరి లక్ష్మీరాజం ప్రమాణ చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి నాగుల అనిల్ కుమార్ వీరిచేత ప్రమాణం చేయించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్మన్ సహా నూతన పాలకవర్గ సభ్యులకు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, శ్రీగిరి రంగారావు, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, కొండల్ రావు, మాచర్ల అంజయ్య, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, రాములు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో

## కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్**



బిజెపి మైనార్టీ మోర్చా ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కరీంనగర్లోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల ఈద్గా వద్ద కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మైనార్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ మాట్లాడుతూ కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి స్థాయి వరకు బండి సంజయ్ కుమార్ అంచెలంచలుగా ఎదిగారని, ఆయన రాణించిన విధానం ప్రతి ఒక్కరికి మార్గ నిర్దేశనం లాంటిదన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో కరీంనగర్లో పార్టీ బలోపేతం కోసం బండి సంజయ్ కుమార్ అహర్నిశలు కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎండి సమీపర్వేజ్, బషీరోద్దీన్, తాజ్, బల్వీర్ సింగ్, సాబీర్, సయ్యద్ చిస్తీ, సమీ ఉల్లా అహ్మద్, సోనూ, ఫసి, ఆమీర్, మహిళా మోర్చా నాయకురాలు ఫిర్దోస్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీ టాట్స్‌లో కెప్టెన్స్, వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహణ

**సూర్య కరీంనగర్**



వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ లో వార్షికంగా నిర్వహించే కెప్టెన్స్,వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం వేడుకగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ అధినేత డా.వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులలో పాఠశాల స్థాయిలోనే నాయకత్వ లక్షణాలను పెంపొందించాల్సిన అవసరాన్ని వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఎన్నికల ద్వారా కెప్టెన్స్‌గా ఎన్నికై ప్రమాణం స్వీకరించారు. ధ్రువ:వి.అభిరుత్విక్, ఎం.సాయి రిశ్వంత్, లక్ష్యా:టీ.సాకేత్, పి.శివభార్గవ్, సరస్: బి.శివ సాయి ఆదిత్య, ఏ. కతీక, తేజస్: ఆర్.రాహుల్, సుమయ్య సాదఫ్ కెప్టెన్స్‌గా ఎన్నికై ప్రమాణం స్వీకరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్న ఈ వేడుకలో ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన సీఐకి సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య వీణవంక**



నూతనంగా వచ్చిన జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణను వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుతో పాటు సీనియర్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలతో సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సీనియర్ నాయకుడు గంగాడి తిరుపతి రెడ్డి, పంజాల సతీష్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్ పై శిక్షణ, కరపత్రం విడుదల

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ బస్టాండ్‌లోని సమావేశ మందిరంలో ఆర్టీసీ, అద్దె బస్సులు, జేబీఎం డ్రైవర్లకు సురక్షిత డ్రైవింగ్ పై శిక్షణా తరగతులు నిర్వహించాయి. రీజనల్ మేనేజర్ బి. రాజు, జిల్లా రవాణా అధికారి శ్రీకాంత్ చక్రవర్తి, డిప్యూటీ రీజనల్ మేనేజర్లు భూపతిరెడ్డి, మల్లేశం పాల్గొన్నారు. వర్షాకాలం మొదలైంది – కాస్త జాగ్రత్త" అనే శీర్షికతో కరపత్రము విడుదల చేసి డ్రైవర్లకు పంపిణీ చేశారు. సెల్‌ఫోన్ వాడకాన్ని నివారించి, ఏకాగ్రతతో డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ వార్డెన్స్ శేఖర్, బాలయ్య, సీహెచ్. రావు, లక్ష్మణ్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాగేశ్వరి కాలేజ్‌లో బి.ఫార్మసీ ఫేర్వెల్ సెలబ్రేషన్స్

**సూర్య తిమ్మాపూర్**




తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో బి.ఫార్మసీ చివరి సంవత్సరం విద్యార్థుల ఫేర్వెల్ సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డా. గంద్ర శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఫార్మసీ రంగంలో పరిశోధనకు మంచి అవకాశాలు ఉన్నాయని, తక్కువ ధరకు ఔషధాలు తయారీపై దృష్టి పెట్టాలని విద్యార్థులకు సూచించారు. ఈ వేడుకల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి డా.డి.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు సీ.హెచ్. ప్రకాశ్ రెడ్డి, వి.వినోద్, ప్రిన్సిపాల్ డా.ఎమ్.శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**సూర్య కరీంనగర్**



ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటరమణ అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశంలో జనన రేటు తగ్గుతోందని, తెలంగాణలో అది 1.5గా ఉందని తెలిపారు. స్త్రీ విద్య, వివాహ వయస్సు పెరుగుదల, గర్భనిరోధక సాధనాల లభ్యత, జీవన వ్యయం పెరుగుదల వల్ల జనన రేటు తగ్గుతోందని తెలిపారు. ఆరోగ్య సేవల విస్తరణకు మాతా శిశు కేంద్రాలు, ఆయుష్మాన్ కేంద్రాలు, 102 అంబులెన్స్, జననీ సురక్ష యోజన వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని వివరించారు. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలలో సేవలందించిన డా.మహమ్మద్ అలీమ్, డా.నిక్కత్ పర్వీన్, డా.శ్రీకాంత్ రెడ్డిలను సత్కరించారు. అలాగే శాశ్వత నియంత్రణ పద్ధతులు అవలంబించిన దంపతులను అభినందిస్తూ ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధికారులు, వైద్యులు, నర్సులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు బట్టల పంపిణీ

**సూర్య కరీంనగర్**



కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలు కరీంనగర్ ఈస్ట్ జోన్ బిజెపి నాయకురాలు తోట సునీత అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆంజనేయ స్వామి దేవాలయంలో బండి సంజయ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మారుతి నగర్ మున్సిపల్ కార్మికులకు నూతన బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తోట సునీత అనిల్ మాట్లాడుతూ బిజెపి పార్టీ సిద్ధాంతాన్ని నమ్ముకొని రాజకీయ క్రమశిక్షణతో, ప్రజా ఆశీస్సులు,పైకి వచ్చిన దిగ్విజయనేత బండి సంజయ్ కుమార్ అని ఆమె కొనియాడారు. కార్పొరేటర్ నుండి కేంద్రమంత్రి వరకు బండి సంజయ్ కుమార్ ఎదిగిన తీరు, రాజకీయ ప్రస్థానం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీలత, క్రాంతి, ప్రసాద్, వంశీ, అన్వేష్, సన్నీ, బంటి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు

**సూర్య, హుజురాబాద్**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించిన నేపథ్యంలో శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరిపారు. టపాకాయలు కాల్చిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా నిలబెట్టుకుంటుందని అన్నారు. బీసీ కుల గణన చేయడమే కాకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం క్యాబినెట్లో ఆమోదం పొందిందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ద్వారా పేద ప్రజలకు ప్రభుత్వం గూడు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మేకల తిరుపతి,కొల్లూరి కిరణ్ ఆలేటి సుశీల హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, మార్కెట్ డైరెక్టర్ బండారి సదానందం, నాయకులు, అప్పాల రఘుపతి, ఉప్పు శ్రీనివాస్ ఖాలీద్ హుస్సేన్, రావుల వెంకట్, ఎర్ర రవీందర్ ఎర్ర శ్రీనివాస్, గంట మధుకర్,ఇమ్రాన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత డిమాండ్‌కు తలొగ్గిన రాష్ట్ర ప్రభుత్వం

### - బీసీలకు 42% రిజర్వేషన్ ఆర్డినెన్స్ విజయవంతం

**సూర్య కరీంనగర్**



తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ ఉద్యమానికి ఫలితంగా రాష్ట్ర క్యాబినెట్ బీసీలకు 42% రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావడాన్ని నాయకులు విజయంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కవితను కలిసి యుపిఎఫ్ నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, గొట్టం మహేష్, పోన్నం అనిల్ గౌడ్, భారతం అఖిల్, చరణ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. బీసీల హక్కుల కోసం సంవత్సరం పాటు కవితక్క పోరాటం కొనసాగించారని, ఇది బడుగు వర్గాల శక్తి ప్రదర్శనగా పేర్కొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు విలాసాగరం రామచంద్రం, నాయకులు పుల్లెల రాము, అన్నాడి రామకృష్ణారెడ్డి, అటికం రామచంద్రం, బండి తిరుపతి, మచ్చ బాలరాజు, బోడ ప్రతాప్ రెడ్డి, రాజిరెడ్డి, బుర్ర చంద్రశేఖర్ గౌడ్, దొగ్గల జగన్, బొమ్మడి సురేందర్ రెడ్డి, గీకురు అంజయ్య,అటికం రమేష్, గూడూరి జగన్, మచ్చ సాయి, రంగనవేని కుమార్, బోయినీ వేణు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా -రోడ్డు భద్రత ప్రమాణాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

**-రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రత సమావేశాన్ని శు క్రవారం సాయంత్రం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో నిర్వహించారు. సిరిసిల్ల, వేములవాడ ఎల్లారెడ్డిపేట, తంగళ్ళపల్లి ప్రాంతాల్లో ప్రమాదాలు అధికంగా జరగడానికి గల కారణాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ,రోడ్ల వద్ద ఉన్న ఆక్రమణలను పూర్తి స్థాయిలో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల్లో ఎవరు ప్రాణాలు కోల్పోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అధికంగా రోడ్డు ప్రమా దాలు జరిగే బ్లాక్ స్పాట్ లకు గుర్తించి అక్కడ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న యూటర్న్ లను మూసి వేయాలని, రోడ్డుపై అధిక వేగంతో ప్రయాణించే వాహనాలను చెక్ చేసేందుకు స్పీడ్ గన్స్ కొనుగోలు చేయాలని అన్నారు. సిరిసిల్లలోని వెంకటాపూర్ జంక్షన్, వేములవాడ నాంపల్లి ఐ రోడ్ , అనుపురం , ముస్తాబాద్, తంగళ్ళపల్లి, పెద్దూరు రగుడు జంక్షన్ ల వద్ద అవసరమైన జాగ్రత్తలు తీసుకునేందుకు ప్రతిపాదనలు



సమర్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డుకు సమీపంలో ఉన్న పాత బావుల పూడ్చివేత , రోడ్డుకు ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేపట్టి పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు ఇతర రోడ్ల లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ సమీపంలో గల ఆయుష్మాన్ భారత్ అమలు చేసే ఆసుపత్రులకు మ్యాపింగ్ చేయాలని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఎమర్జెన్సీ టోల్ ఫ్రీ నెంబర్ 112 కు ఫోన్ చేయాలి అనే అంశం ప్రస్తుత ప్రచారం చేయాలని కలెక్టర్ తెలిపారు. రోడ్ల వెంబడి ప్రమాదాల నివారణకు ప్రస్తుతం రేడియం స్టిక్కర్లు, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని కలె క్టర్ సూచించారు.రోడ్లపై వ్యూ అంతరాయం కలగకుండా పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న ప్రాంతాల్లో రేడియం సైన్ బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల సంఖ్య తగ్గుతూ రావాలని, దాని కోసం అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలోని అంతర్గత ప్రాంతాల్లో జరిగే ప్రమాదాల నివారణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని రోడ్డు మరమ్మత్తు ప్రాంతాల్లో శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో ఉన్న సిరిసిల్ల, వేముల వాడ పట్టణాలలో రోడ్డు పై ఉన్న అనవసర బ్యానర్లు, ఫ్లెక్సీలు తొలగించాలని కలెక్టర్ సూచించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో టి జంక్షన్ రోడ్ల వద్ద అవసరమైన స్పీడ్ బ్రేకర్, రంబల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, సరుకు రవాణా వాహనాలు, ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, జిల్లాలోని ప్రతి విద్యాసంస్థలో రోడ్డు భద్రత ప్రమాణాల పై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రిబుల్ రైడింగ్, మద్యం తాగి వాహనం నడపడం, సీట్ బెల్ట్ ధరించడం మొబైల్ మాట్లాడుతూ వాహ నాలు నడపడం, అతివేగం వంటివి ప్రమా దకరమని, చట్ట ప్రకారం నేరమని ప్రజలకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఆర్టీఏ నాన్ అఫీషియల్ మెంబర్ సంగీతం శ్రీనాథ్, ఈఈ ఆర్ అండ్ బీ,వెంకట రమణయ్య, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్ , డీఈవో వినోద్ డిపిఓ షరీఫుద్దీన్ డిఎంహెచ్వో రజిత మున్సిపల్ కమిషనర్లు, పోలీసు ఎక్సైజ్ అధికారులు సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై క్యాబినెట్ నిర్ణయం చారిత్రాత్మకం

**- రాజకీయంగా బీసీలు ముందడుగు - వెనుకబడిన వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ జనాభాలో సగానికిపైగా ఉన్న వెనుకబడిన తరగతుల జనాభా అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని మరోసారి చాటుకుందనీ, ఎంత జనాభాకు అంత వాటా (జితనీ ఆబాదీ.. ఉతనీ హిస్సేదారీ) ఉండాలనే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ప్రకటనను తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలోకి తీసుకొస్తోందన్నారు.తెలంగాణ క్యాబినెట్ ప్రస్తుతం తీసుకున్న నిర్ణయంతో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో బీసీలకు పెద్ద ఎత్తున మేలు కలుగుతుందనీ, రాజకీయంగా బీసీలు ముందడుగు వేయడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి మేం కృతజ్ఞతలు తెలుపారు. తొలి నుంచి కాంగ్రెస్ పార్టీ వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ వస్తోందనీ అన్నారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర, భారత్ జోడో యాత్ర చేసి దేశ ప్రజల ఆకాంక్షలను రాహుల్ గాంధీ తెలుసుకున్నారు. తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని ఆయన ప్రకటించారు. కుల గణనను దేశ సామాజిక పరిస్థితులకు ఎక్స్‌రేగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. రేవంత్ రెడ్డి



పీసీసీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు కామారెడ్డి డిక్లరేషన్ చేశాం అని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని నాడు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారన్నారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కామారెడ్డి డిక్లరేషన్‌కు అనుగుణంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఆర్థిక, ఉద్యోగ రాజకీయ, కుల సర్వే ప్రక్రియ పర్యవేక్షణకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, సీతక్క సభ్యులుగా మంత్రివర్గ ఉప సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించిందన్నారు.

**- బీఆర్ఎస్ డీఎన్ఏలోనే బీసీ వ్యతిరేకత,బీసీలపై ద్వేషం ఉంది**

సర్వేను ఫెయిల్ చేయాలనే ఉద్దేశంతో కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్ ఈ సర్వేలో పాల్గొనలేదనీ, సర్వేపై విషం చిమ్మారని వ్యాఖ్యానించారు. సర్వేపై మాట్లాడే నైతిక హక్కు వారికి లేదని, ప్రస్తుతం 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదించిన తర్వాత కూడా బీఆర్ఎస్ నేతలు విషం చిమ్మే ప్రచారాన్ని ఆపడం లేదని దుయ్యబట్టారన్నారు. కుల సర్వే, తాజాగా బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదించడంతో తమ రాజకీయ పీఠాలు కదిలిపోతున్నాయనే భయం కేసీఆర్ కుటుంబ సభ్యుల్లో నెలకొందనీ,కాంగ్రెస్‌లో బీసీలు రాష్ట్ర, జాతీయ పార్టీ అధ్యక్షులయ్యారని, భవిష్యత్తులోనూ అవుతారన్నారు. బీఆర్ఎస్‌లో ఎప్పటికైనా ఒక బీసీ అధ్యక్షుడు కాగలరా...? బీఆర్ఎస్‌లో వర్క్ చేయని ప్రెసిడెంట్, వర్కింగ్ ప్రెసిడెంట్ అంతా ఆ కుటుంబ సభ్యులేనని ఆరోపించారు.బీసీలపై బీఆర్ఎస్ నేతలకు నిజంగా ప్రేమ ఉంటే సకల జనుల సర్వేలో కులాల సమాచారం సేకరించి కూడా ఎందుకు బయటపెట్టలేదనీ ప్రశ్నించారు. ఆ సర్వే సమాచారాన్ని కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు తమ రాజకీయ అవసరాల కోసం ఉపయోగించుకున్నారే తప్ప బీసీల అభ్యున్నతి కోసం ఉపయోగించలేదని, నిజంగా కేసీఆర్‌కు బీసీలపై ప్రేమ ఉంటే తన హయాంలో సేకరించిన సమాచారాన్ని బయటపెట్టి, బీసీల అభ్యున్నతికి వినియోగించేవాడని, అవేం లేవు కాబట్టే సర్వే తన ఇంటిలో దాచుకున్నారన్నారు.

**- ప్రజా ప్రభుత్వంలో బీసీల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి**

గౌడన్నల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలను (కిట్) అందించాం అని, గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే అందించే పరిహారాన్ని రూ.5 లక్షలకు పెంచారని, నేత కార్మికులకు పని కల్పించేందుకు గానూ స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించే చీరల తయారీ ఆర్డర్లను ప్రభుత్వం ఇచ్చిందనీ తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపినందున ప్రతి బీసీ బిడ్డ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవాలనీ



# గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

**- నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం**

**- 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామాల అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి, కురిక్యాల, గట్టుభూత్కూ గ్రామాలలో 30లక్షల సీసీ రోడ్ల నిర్మాణం ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు.చొప్పదండి నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో పల్లెల్లో అభివృద్ధి జరగక వెనుకబాటుకు గురైనాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించిందన్నారు. ఒద్యారం ప్రభుత్వ పాఠశాలకు 43 ఇంచుల టీవీ, వాటర్ ప్యూరిఫైయర్, బీరువా, విద్యార్థులకు షూలు, స్పోర్ట్స్ డ్రెస్ అంద జేసిన మాజీ సర్పంచ్ మునుకుంట్ల సంపత్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తిర్మల్ రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య, బుర్గు గంగన్న , అజయ్ రావు,రోమల రమేష్, సాయి గౌడ్, గుజ్జుల బాపు రెడ్డి, పడిత పల్లి కిషన్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 12 మందికి నివేశన స్థలాలిస్తూ

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం

**- నల్లగొండలో భూమిపూజ చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**

**సూర్య, తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామంలో 12 మందికి నివేశనా స్థలాల ఇప్పిస్తూ ఆ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు శుక్రవారం మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమిపూజ చేయిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఇంటి జాగా లేని వారికి కూడా ప్రభుత్వపరంగా నివేశన స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇంటి స్థలం లేని వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇందుకు నల్లగొండ ఉదంతమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ గ్రామంలో 12 మందికి నివేశ స్థలాలను ఇచ్చేందుకు కృషి చేసిన తిమ్మాపూర్ తహసీల్దార్ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ కార్యక్రమమైనా పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెడుతుందన్నారు. అందులో భాగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీ హామీలను అమలు చేస్తున్నదని ఆయన వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అనేక పథకాలను అమలు చేసిందని, అలాగే 60వేలకు పైగా ఉద్యోగాలు ఇచ్చిందని, త్వరలో మరిన్ని ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం కసరత్తు చేస్తున్నదని ఆయన వివరించారు. ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి అప్పులపాలు కావద్దని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రమే వైద్యం చేయించుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైన నిరుపేదలకు నిమ్స్ లో మెరుగైన వైద్యం పొందే అవకాశం కల్పిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి విజయకుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్, మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, మార్న నర్సయ్య, రొడ్డ సాగర్, మొండయ్య, లింగారావు, మల్యాల సంపత్, బి.సంపత్, బుదారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, ఎస్.కొండల్ రావు, చింతల లక్ష్మారెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి,రాములు యాదవ్, రెడ్డిగాని రాజు, ఎల్కు రాజు, గుంటి మల్లేశం, అలువాల కుమార్, పెంట వినోద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక, మట్టి సమస్య రాకుండా చర్యలు

- డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

సూర్య,ముస్తాబాద్



పారదర్శకంగా లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్‌లో ముస్తాబాద్, గూడెం, కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల లాటరీ కేటాయింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సందీప్ కుమార్ ఝు మాట్లాడుతూ... 94 ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులకు లాటరీ పద్ధతిలో పారదర్శకంగా కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు లేని నిరుపేదలకు నేడు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు ప్రొసీడింగ్స్ అందిస్తామని, ఇండ్లు పొందిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కొండాపూర్ ఇందిరమ్మ ఇండ్ల వద్ద రోడ్డు, ప్లంబింగ్ పనులు నిర్మించాల్సి ఉందని వీటి నిర్మాణం కోసం 30 లక్షల రూపాయలు కలెక్టరేట్ నిధుల నుంచి మంజూరు చేసి నెల రోజుల లోపు పూర్తి చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వద్ద మౌలిక వస్తువుల కల్పనకు ఇసుక, మోరం (మట్టి) సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కూడా వేగవంతంగా లబ్ధిదారులు పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు అధికారులు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ సంబంధిత లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. పరిశ్రమల శాఖ మంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో సాండ్ ట్యాక్సీ విధానం అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 200 మంది యువకులకు వాహనాలు అందించే వారి ద్వారా ఇసుక మట్టి తరలింపుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం గూడెం గ్రామం పరిధిలోని నూతనంగా కేటాయించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కేకే మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ తాలారీ రాణి పీడీ,హౌసింగ్ శంకర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, మండల ప్రత్యేక అధికారి ఎంఏ భారతి, తాసిల్దార్ సురేష్,ఎంపీడీవో బీరైయ్యా,సంబంధిత అధికారులు, సిబ్బంది ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ర్యాంబో డాగ్‌తో డ్రగ్స్ గంజాయి కోసం తనిఖీ.

- చిగురుమామిడి ఎస్ ఐ ఆర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో.

సూర్య చిగురుమామిడి



చిరుమామిడి మండలంలోని అనుమానం ఉన్న దుకాణాలలో, పాన్ షాపులలో,ఎస్ఐ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ర్యాంబో డాగ్ తో డ్రగ్స్, గంజాయి కోసం మండలంలోని కిరాణా షాపులు మరియు పాన్ షాపులు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. ఇక మీదట మండలంలోని అనుమానం ఉన్న అన్ని షాపులు తనిఖీ చేయబడును గంజాయి సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ కు లేద 100 డయల్ ద్వారా చిగురుమామిడి పోలీసులకు తెలియజేయగలరని. మండలంలోని అన్ని గ్రామాలలో ఎప్పుడైనా డాగ్ స్క్వాడ్ తో వచ్చి తనకి చేయబడును ఇందుకు ప్రజలు దుకాణ యాజమానులు సహకరించాలని, డ్రగ్స్ గంజాయిని అరికట్టాలంటే ప్రతి వాహనము టు వీలర్ కావచ్చు ఫోర్ వీలర్ కావచ్చు త్రీ వీలర్ కావచ్చు, ఆర్టీసీ బస్సు అయినా సరే క్షుణ్ణముగా తనిఖీ చేయబడును. డ్రగ్స్, గంజాయి దొరికినచో ఎవరినైనా ఎంతటి వారినైనా విడిచి పెట్టేది లేదని ఎస్ ఐ ఆర్ సాయి కృష్ణ తెలిపారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సహకార సంఘాల ఆవైశ్యకత పై అవగాహనా సదస్సు

సూర్య కరీంనగర్

కరీంనగర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం అంతర్జాతీయ సహకార సంఘ సంవత్సరము -2025 సంవత్సరమును పురస్కరించుకొని శ్రేష్టమైన ప్రపంచ నిర్మాణానికి సహకార సంఘాల ఆవశ్యకత, విద్యార్థులతో సహకార సమూహాల ఏర్పాటు అను అంశం పైన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వరలక్ష్మి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కోపరేటివ్ ఆఫీసర్ ఎం సత్యనారాయణ రావు, కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ సీఈవో విద్యార్థులకు సహకార బ్యాంకుల విశిష్టత, పొదుపు ఆవశ్యకత వాటి ప్రయోజనాలు విద్యార్థులకు బ్యాంకులు అందించే పైచదువుల రుణాల విషయంపై అవగాహన కల్పించారు. కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు జన్మ దినమును పురస్కరించుకొని విద్యార్థినులకు పుస్తకములు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో డాక్టర్ లక్ష్మణరావు, స్వప్న, రాధ కళాశాల కార్యవర్గము, బ్యాంక్ మేనేజర్లు తదితరులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.






## విజన్ హై స్కూల్ రేకుర్తిలో గోరింటాకు సంబరాలు

సూర్య కొత్తపల్లి

కరీంనగర్ లోని విజన్ హై స్కూల్ లో గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిరిపురం ప్రసాద్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో ముఖ్యంగా రెండు పండుగలు జరుపుకుంటారు ఒకటి బోనాల పండుగ, రెండవది మహిళలు గోరింటాకు పెట్టుకోవడం. ఈ విధంగా ఆనవాయితీగా వస్తున్న మహిళల గోరింటాకు వేడుకలు ఈరోజు మన స్కూల్లో జరుపుకోవడం ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. ఈ వేడుకలలో పాల్గొన్న మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు, ఈ విధంగా వేడుకలు ఏర్పాటు చేయడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ సందవేణి వెంకట్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ,విద్యార్థిని విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరు వైపులా ఎలాంటి వీధి వ్యాపారాలు చేయరాదు: కమిషనర్

సూర్య, చొప్పదండి



చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో హై వే పై ఎలాంటి వీధి వ్యాపారాలు చేయరాదని మున్సిపల్ కమీషనర్ నాగరాజు తెలిపారు. కమిషనర్ ఆద్వర్యంలో శుక్రవారం వీధి వ్యాపారుల (టీవీసీ) కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో విక్రయదారుల సూచనలు పరిగణలోకి తీసుకొని చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి,టీజీబీ బ్యాంకు మేనేజరు వెంకటసాయి, కమిటీ సభ్యుల సూచనల మేరకు పట్టణంలోని గుమ్లాపూర్ ఎక్స్ రోడ్ నుండి నవోదయ పాఠశాల వరకు రోడ్డుకి ఇరు వైపున గల ప్రదేశాలని రెడ్ జోన్ గా గుర్తించినట్లు తెలిపారు. గాంధీ చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యలయం వద్ద ఉన్న మున్సిపల్ కార్యాలయ రేకుల షెడ్ లకు మాత్రమే గ్రీన్ జోన్ గాను, వివేకానంద చౌరస్తా నుండి ఆంజనేయ స్వామి ఆలయం వరకు రెస్ట్రిక్టెడ్ జోన్ గాను గుర్తించి నట్టు పేర్కొన్నారు. గాంధీ నగర్ నుండి రైతు వేదిక వరకు గ్రీన్ జోన్, తెలంగాణా గ్రామీణ బ్యాంకు నుండి వ్యవసాయ మార్కెట్ వరకు రెడ్ జోన్ గాను, అంబేద్కర్ చౌరస్తా నుండి భూపాలపట్నం రోడ్డు గ్రీన్ జోన్ ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. వీధి విక్రయ దారులు రెడ్ జోన్ ప్రాంతాలలో కాకుండా గ్రీన్ జోన్ ప్రాంతాలలో మాత్రమే విక్రయాలు చేసుకోవాలని మున్సిపల్ కమీషనర్ తెలియజేసారు. ఈ సమావేశం లో మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్, మెప్మా టీఎంసీ అనిత, జూనియర్ సహాయకులు శ్రీధర్ రెడ్డి,టీ ఎల్ ఎఫ్ అధ్యక్షులు జె.కనకలక్ష్మి,వీది విక్రయదారులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



## గంగులవి అసత్యం, అసూయాత్మకమైన ఆరోపణలు

- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

- గంగుల ఆరోపణలపై కాంగ్రెస్ ఖండన

సూర్య కరీంనగర్

కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఖండన తెలిపింది. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డిసిసిసి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, గంగుల ఆరోపణలు అసత్యం, అసూయాత్మకమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి పేరిట విధ్వంసం జరిగిందని, 640 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పూర్తి చేయలేదని గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తోందని తెలిపారు. సుడా నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, 3500 ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు. కేబుల్ బ్రిడ్జ్, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణాల్లో జరిగిన అవకతవకలను తీవ్రంగా విమర్శించారు. మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణపై చేసిన అసత్య ఆరోపణలను ఖండించారు. మీడియా సోదరులకు ఇళ్ల స్థలాల కేటాయింపు త్వరలోనే జరుగుతుందని తెలిపారు. సైకిల్ ఘటనపై బాధ్యతతో స్పందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎండి తాజుద్దీన్ కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, నాయకులు సర్దార్ ధన సింగ్, కుర్రపోశయ్య జొన్నల రమేష్, హస్త పురం రమేష్, రాజ్ కుమార్, మాసం ఖాన్, గాలి అనిల్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## గంగుల కమలాకర్ చేసిన అబద్ధపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

- పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

సూర్య కరీంనగర్



కరీంనగర్ మాజీ మంత్రి గంగుల కమలాకర్ చేసిన అబద్ధపు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు_న్నామని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ తెలిపారు. అధికారం కోల్పోయిన బాధతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. బీసీలకు 42% రిజర్వేషన్లపై కాంగ్రెస్ చిత్తశుద్ధితో ముందుకెళ్తోందని, ఇందిరమ్మ ఇళ్లు అర్హులందరికీ కేటాయిస్తామని చెప్పారు. గతంలో ఎంపీగా ఉన్న పొన్నం ప్రభాకర్ అభి వృద్ధికి అనేక కార్యక్రమాలు తెచ్చినట్లు గుర్తుచేశారు. బీఆర్ఎస్ హయాంలో నాణ్యతలేని పనులతో కరీంనగర్ పట్టణాన్ని విధ్వంసం చేశారని మండిపడ్డారు. మీడియా సోదరులకు భూకేటాయింపులో జాప్యం బీఆర్ఎస్ హడావుడి నిర్ణయాల వల్లేనని వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నేతలు కంకణాల అనిల్, ఇమ్రాన్, రోడ్ల సతీష్, దేవేందర్ పటేల్, ఆసిఫ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి దరఖాస్తులు తక్షణమే పరిశీలించాలి

- అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్

సూర్య, చొప్పదండి

చొప్పదండి తహసీల్దార్ కార్యాలయాన్ని కరీంనగర్ అడిషినల్ కలెక్టర్ లక్ష్మికిరణ్,ఆర్ డి ఓ మహేశ్వర్ శుక్రవారం సందర్శించారు. తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు,మండలంలో నెలకొన్న భూ సమస్యలు గురించి అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, దరఖాస్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తహసీల్దార్ నవీన్ కుమార్ ను ఆదేశించారు. అనంతరం సమస్యలను సత్వరమే పరిశీలన చేయాలని సూచించారు. కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి పట్టవా...!?

## - చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు - కాంగ్రెస్ ఇన్చార్జి వి. ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్.**

ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేకు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు పరిష్కరించే సమయం లేదా..? ప్రజా సమస్యలు ఆయనకు పట్టవా...? అని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితెల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు తమ ఆరోగ్య సమస్యల కోసం ఆసుపత్రికి వెళ్లి ఖర్చు అయిన డబ్బులకు ప్రభుత్వం నుండి సీఎంఆర్ఎఫ్ నుండి డబ్బుల కోసం దరఖాస్తు చేస్తే వాటిని ప్రజలకు ఇవ్వకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జాప్యం చేస్తున్నాడని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గాని, కళ్యాణ లక్ష్మి చెక్కులను గాని లబ్ధిదారులకు ఇవ్వడంలో తీరిక ఎమ్మెల్యేకు లేదా అని ఆయన ప్రశ్నించారు. ఇటీవల కమలాపూర్ మండలంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆలస్యంగా చెక్కులు పంచడం వల్ల బ్యాంకుకు వెళ్లిన లబ్ధిదారులకు చెక్కులు చెల్లవని ల్యాప్స్ అయ్యాయని బ్యాంక్ అధికారులు చెప్పడంతో ప్రజలు ఆందోళన చెందారని అన్నారు వెంటనే



తాను స్పందించి అధికారుల కు జాప్యం జరిగిందని తెలియజేసి తిరిగి తేదీని రివైజ్ చేయించామని అన్నారు. తనకు చెక్కులు పంచే అవకాశం కాంగ్రెస్ వారు ఇవ్వడం లేదని కోర్టుకు వెళ్లిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చెక్కులు పెంచడంలో మాత్రం జాప్యం చేస్తూ ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఇది సమంజసమా అని ప్రశ్నించారు. ప్రజలపై ఆయనకు ప్రేమ లేదు కేవలం హైదరాబాదులో ఉంటూ కేసిఆర్ కేటీఆర్ హరీష్ రావుల వెంబడి తిరిగినంత మాత్రాన ఆయన పెద్ద లీడర్ కాలేదని, తనను ఎన్నుకున్న ప్రజలకు అండగా ఉన్నవాడే నిజమైన లీడర్ అని అన్నారు. గతంలో హుజురాబాద్ ఎమ్మెల్యేలుగా పని చేసిన ఏ నాయకుడు కూడా ఇలా కౌశిక్ రెడ్డిలా బాధ్యత లేకుండా వ్యవహరించలేదని అన్నారు. ఆయనకు ఇన్స్టాగ్రామ్, ఫేస్ బుక్ లలో రీల్స్ చేయడానికి సమయం ఉంటుంది కానీ ప్రజలకు అందుబాటులో ఉండే సమయం ఉండదా అని ప్రణవ్ బాబు ప్రశ్నించారు. ఎమ్మెల్యే వైఖరి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ నాయకులు కూడా ఆయన వల్ల బాధలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తనని ఎన్నుకున్న ప్రజల పట్ల బాధ్యత గా ఉంటు , ప్రభుత్వం చేసే పనులపై సద్విమర్శలు చేయాలని అన్నారు. అడ్డగోలు విమర్శలు చేస్తే కౌశిక్ రెడ్డిని కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామాల్లో తిరుగనియరని ఆయన హెచ్చరించారు. దళిత బంధు రెండో విడత నిధులు మంజూరు కావడానికి తాను కృషి చేశానని విడతల వారీగా వారికి నిధులు అందుతాయని లబ్ధిదారులు ఎవరు దళారుల చెంతకు వెళ్లరాదని అన్నారు. నెలాఖరులోగా పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంచడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని కొన్ని సాంకేతిక కారణాలవల్ల రద్దు అయిన లబ్ధిదారుల కు త్వరలోనే తిరిగి మంజూరు అవుతాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజల కోసం పాటుపడే పార్టీ అని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల తిరుపతి పోలంపల్లి శ్రీనివాస్ రెడ్డి సొల్లు బాబు కొల్లూరు కిరణ్, పుష్పలత ఆలేటి సుశీల తోట రాజేంద్రప్రసాద్ వడ్లూరు విజయకుమార్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సహకార బ్యాంకుల పై విద్యార్థులకు అవగాహన

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి జెడ్ పి సెకండరీ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు హుజురాబాద్ కే డి సి సి బ్యాంకు ఆధ్వర్యంలో సహకార బ్యాంకులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ సహకార దినోత్సవ%శీ% ను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ కేడీసీసీ బ్యాంకు మేనేజర్ ఏ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ... సహకార బ్యాంకుల పనితీరు ప్రజలకు అందుబాటులో ఉంటుందని రైతులకు మహిళలకు విద్యార్థులకు సహకార బ్యాంకులు అన్ని రకాల సేవలను అందిస్తున్నాయని అన్నారు. సహకార బ్యాంకులు ప్రజల సహకారంతో వారికి ఆర్థిక సేవలు అందించడంలో ముందున్నాయని అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ లాల్ మహ్మద్ హెచ్ఎం రాజిరెడ్డి శివారెడ్డి శ్రీనివాస్ పలువురు బ్యాంకు ఉద్యోగులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సామూహిక లలితా శాస్త్ర పారాయణం

## - సాయంకాలం భాగవత సప్తాహ మహా యజ్ఞం

**సూర్య, మంథని**



భాగవత సప్తాహ మహా యజ్ఞం సందర్భంగా శు క్రవారం సాయంత్రం ప్రదోషకాల పవిత్ర సమయమున స్వర్గీయ మహావాది సరోజినీ దేవి నరసయ్యల జ్ఞాపకార్థం వారి స్వగృహంలో సామూహిక లలితా సహస్రనామ పారాయణము కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మానవుడు దైనందిన జీవితంలో నిర్వహించవలసినటువంటి కర్తవ్యాలను ధర్మాన్ని రక్షించాలి అని భాగవతంలో ప్రబోధించబడినదని, బ్రహ్మశ్రీ మారుపాక సత్య నారాయణ శర్మ, బ్రహ్మశ్రీ కొల్లారపు వెంకట్రాజము శర్మ లు ప్రవచన, పారాయణ కర్తలుగా శ్రీ మహా భాగవతమును సులభంగా అర్థమయ్యే రీతిగా భక్తులందరికీ తరింప చేశారు. ఈ కార్యక్రమాన్ని స్వర్గీయ శ్రీమతి సరోజినీ దేవి నరసయ్యల జ్ఞాపకార్థం వారి కుమారులు మహావాది సుధీర్, సతీష్, విజయ్ లు ఏర్పాటు చేశారు.



# ప్రతి మహిళా ఆరోగ్య పరీక్షలు విధిగా చేయించుకోవాలి

## - సీడీపీఓ నర్సింగ రాణి

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలం రాగంపేట ప్రైమరీ స్కూల్ ఆవరణలో రాగంపేట అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీడీవో,ఎంపీవో, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ,హెల్త్ స్టాఫ్ ఏపీఎం ఐకెపి ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ తల్లులకు ఆరోగ్య మహిళా గురించి అవగాహన కల్పించారు.ప్రతి మంగళవారం,శుక్రవారం ఆరోగ్య పరీక్షలు చేయబడునని, ప్రతి మహిళ హాస్పటల్ కి వచ్చి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల్ని నమోదు చేయించాలని ప్రైవేటుకు పంపించొద్దని అంగన్వాడీ నుండి ప్రైమరీ స్కూల్ కి ప్రైమరీ స్కూల్ నుండి హై స్కూల్ కి ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నదని తెలిపారు. డబ్బు ఖర్చు పెట్టుకొని ప్రైవేటుకు ఎందుకు వెళ్లాలని తల్లులకు అవగాహన కల్పించారు.ఎంపీడీవో కూడా గవర్నమెంట్ హాస్పిటల్స్ గవర్నమెంట్ స్కూల్స్ గురించి ప్రజలు తెలుసుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తల్లులు పిల్లలు కార్యదర్శి వివో,లు అంగన్వాడి టీచర్లు ఆయాలు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

## - ఎస్సై ఆవుల తిరుపతి

**సూర్య, వీణవంక**



చల్లూరు మానేరు వాగు మరియు కొండపాక మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు, ట్రాక్టర్లను స్టేషన్ కు తరలించి ట్రాక్టర్ యజమాని దామెర నర్సయ్య కొమురయ్య చల్లూరు మరియు సొల్లాల సమ్మయ్య ఓదెలు కొండపాకల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు.



# బీసీ బిల్లు రిజర్వేషన్ క్యాబినెట్‌లో ఆమోదం పొందడం చారిత్రాత్మకం

## - ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ అమలు

## - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పక్షాన ముఖ్యమంత్రి,మంత్రులకు కృతజ్ఞతలు

## - వొడితల ప్రణవ్ బాబు

**సూర్య, ఇల్లందకుంట**

గురువారం జరిగిన తెలంగాణ క్యాబినెట్ సమావేశంలో బీసీ బిల్లుకు 42 శాతం మద్దతుగా తీర్మానం చేయడాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని,ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు 42 శాతం అమలు చేస్తుం దని, బీసీ అభివృద్ధికి వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని అన్నారు. ఈ బిల్లుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి, ముఖ్యంగా బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీహరి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయాలతో రాజకీయ, విద్య,ఉద్యోగాల్లో మంచి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్య క్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో ను కలిసిన మీసేవ ఆపరేటర్స్

**సూర్య, ఇల్లందకుంట**



ఇల్లందకుంట మండల నూతన తహసిల్దార్ గా డి. రాజమల్లు బాధ్యతలు స్వీకరించిన తర్వాత మండలంలోని మీసేవ ఆపరేటర్స్ తహసిల్దార్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బుకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మీసేవ ఆపరేటర్స్ మూడెత్తుల శివకుమార్ , దార సురేష్, గన్ను శ్రీకాంత్ లు పాల్గొన్నారు.

# వివాదంగా మారిన బొమ్మకల్ గ్రామపంచాయతీ నూతన భవనం

## - పట్టా భూమిలో పంచాయతీ భవనం నిర్మించి ఇబ్బందుల గురి చేస్తున్నారని రియాల్టర్ ఆందోళన

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ సమీపంలోని బొమ్మకల్ గ్రామ పంచాయితీ నూతన భవనం వివాదస్పదంగా మారి సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పట్టా భూమిలో అక్రమంగా పంచాయతీ భవనం నిర్మించి మానసికంగా ఆర్థికంగా ఇబ్బందులు గురి చేస్తున్నారని మస్కాన్ డెవలపర్స్ నిర్వాహకులు రహీంపాషా ఆరోపించారు. కరీంనగర్లో విలేకరుల సమావేశం మాట్లాడుతూ అందుకు సంబంధించిన డాక్యుమెంట్లను చూపించారు. 2019లో వెంచర్ మొదలు పెట్టినప్పుడు గ్రామపంచాయితీ పాలకవర్గం అడ్డుకోవడంతో రెండు గుంటల భూమి పంచాయితీ భవన నిర్మాణానికి ఇస్తానని ఒప్పుకున్నాని తెలిపారు. కానీ, ఆ ఒప్పందానికి అనుగుణంగా వెంచర్ వద్ద గ్రామపంచాయితీ ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోగా ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరించడంతో 2021లో హైదరాబాద్ కు చెందిన ఆర్థిక రెడ్డికి విక్రయించామని తెలిపారు. ప్లాట్ అమ్మిన తర్వాత తాను గర్రెపల్లిలో ఉంటే అక్కడికి సర్పంచ్ శ్రీనివాస్ వచ్చి బలవంతంగా తనతో అగ్రిమెంట్ రాయించుకున్నారని తెలిపారు. ప్లాట్ ఒకరి పేరు మీద ఉంటే తాను అగ్రిమెంట్ రాసిస్తే ఎలా చెల్లుబాటు అవుతుందని ప్రశ్నిస్తున్నారు. పంచాయితీ భవనానికి ఇస్తామన్న రెండు గుంటల భూమి శ్రీనివాస్ అమ్ముకున్నాడని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా పట్టాదారు భూమిలో పంచాయితీ భవనం నిర్మించడమే కాకుండా తనపై చీటింగ్ కేసు పెట్టారని తెలిపారు.ప పట్టా భూమిలో అక్రమంగా పంచాయతీ భవన నిర్మాణం చేపట్టిన విషయంపై అధికారులు విచారణ జరిపించి న్యాయం చేయాలని కోరారు.

# రామంచలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు

- రెండు రోజులపాటు పెద్ద ఎత్తున సాగిన వేడుకలు -దర్గా నిర్వాహకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామంలో రెండు రోజులపాటు ఉర్సుఉత్సవాలను దర్గా నిర్వాకుడు మహమ్మద్ కరీంఖాన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. జిల్లాలోనే రెండో అతి పెద్దదిగా పేరొందిన ఈ దర్గాను ఉర్సు ఉత్సవాలకు విద్యుత్ బల్బులతో,పూలమాలలతో అద్భుతంగా ముస్తాబు చేశారు.దర్గాలో ఈనెల 10న రాత్రి నుండి 11న తెల్లవారుజాము వరకు నర్రా వేణుగోపాల్ రెడ్డి ఇంటి నుండి గంధం తీసుకొని ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ర్యాలీగా దర్గా వద్దకు చేరుకున్నారు.ఈ ర్యాలీలో మండలంలోని వివిధ గ్రామాల నుండే కాకుండా పలు



ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.దర్గా వద్ద పెద్ద ఎత్తున హాజరైన భక్తుల కోసం అన్నప్రసాద కార్యక్రమంతోపాటు అన్ని ఏర్పాట్లు చేసినట్లు కరీం ఖాన్ తెలిపారు.ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నమని,భక్తులకు అన్నదానం సైతం ఏర్పాటు ఏర్పాటు చేసినట్లు నిర్వహుకుడు కరీంఖాన్ వివరించారు.సందల్ ఊరేగింపులో పలు ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి మహమ్మద్ కరీం ఖాన్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫరీద్ బాబా, జిలాని, అఫ్జల్ ఖాన్,లడ్డు, షారుక్, ఇమ్రాన్, నవీన్, మహమ్మద్ నవాజ్, అజీజ్ ఖాన్, సిద్దంకి రాయమల్లు,ఖాతా తిరుపతి,రాచకొండ సంపత్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి పుట్టినరోజు వేడుకలు

**సూర్య తిమ్మాపూర్**



కేంద్ర మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం పర్లపల్లి, బాలయ్యపల్లి గ్రామాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి పేర్కొన్నారు. పర్లపల్లి గ్రామంలోని 75 మంది ప్రైమరీ పాఠశాల విద్యార్థులకు గొట్టిముక్కల తిరుపతి రెడ్డి ఆధ్వర్య ంలో నోట్ బుక్స్, పెన్నులు, బిస్కెట్ పాకెట్ లను, బాలయ్యపల్లి లోని పాఠ శాల పిల్లలకు కూడా బుక్స్, పెన్నులు తో పాటు గా,గురుపౌర్ణమి సంద ర్భంగా ఉపాధ్యాయ సిబ్బందికి సన్మానం నిర్వహించి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సేవా స్ఫూర్తిని చాటుకున్నారు. పుట్టినరోజున హంగు ఆర్భా టాలకు తావివ్వకుండా ప్రజాప్రయోజనమైన సేవలు చేయాలని బండి సంజ య్ చెప్పిన విధంగానే కార్యక్రమాలు నిర్వహించినట్లు మండల అధ్యక్షులు తెలి పారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ కార్యకర్తలు బుర్ర శ్రీనివాస్ గౌడ్,దేవ వినోద్ రెడ్డి,గట్టు రాజు, మహేష్,సత్యం, సంపత్, అఖి ల్, తిరు పతి, జాడి రాజు,వినయ్, మనోహర్,గణేష్, వెంకటేష్, కళ్యాణ్, విగ్నేష్, విష్ణు, అభిషేక్ తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

## సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ లో ఘనంగా వనమహోత్సవ (గ్రీన్ డే) వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



స్థానిక జ్యోతి నగర్ ,కరీంనగర్ లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సెన్స్ లో వనమహోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ రావు గారు పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు మరి యు వాటిని సంరక్షించే బాధ్యతను విద్యార్థులకు అప్పగించారు "పచ్చని చెట్టు ప్రగతికి మెట్టు" "వృక్షో రక్షతి రక్షితః" మొక్కలను మనం పెంచితే, రక్షిస్తే అవి మన భావిత రాలను రక్షిస్తాయని తద్వారా ఆకుపచ్చని సమాజం నిర్మితమవు తుంది. అందమైన ఆరోగ్యమైన ప్రకృతిని మన భావితరాలకు అందించిన వారవు తామని, వనమహోత్సవం ను ఒక ఉద్యమంగా చేయాలని, మన ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్లుగా మన ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కల ను నాటాలని పాఠశాల చైర్మన్ డా. సిహెచ్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస రావు గారు హై స్కూల్ ప్రిన్సిపల్ వి. కుమారస్వామి గారు, ప్రైమరీ ప్రిన్సిపల్ ఆర్. ధనలక్ష్మి , పి.ఈ.టి గోలి. నరేందర్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**వీణవంక**



భారతీయ జనతా పార్టీవీణవంక అధ్యక్షుడు, బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది మండల కేంద్రం లో బస్టాండ్ చౌరస్తాలో కేకులు కటింగ్ చేసి స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ గారు ఎల్లవేళలా ఆయురారోగ్యం తో ప్రజాసేవలో ఎప్పటికీ ఉండాలని భారతీయ జనతా పార్టీ వీణవంక శాఖ తరపున కోరుకుంటున్నాము. ఆర్ఎస్ఎస్ కార్యకర్తగా తయారై ఏబీవీపీ లీడర్గా ఎదిగి ఒక బ్యాంకు డైరెక్టర్గా రాజకీయ జీవితం ప్రారంభించి మెంబ ర్ ఆఫ్ పార్లమెంటరీగా కేంద్ర మంత్రిగా ప్రజల కు సేవలు అందిస్తున్న పేద విద్యార్థులకు సైకిల్స్ మోదీ కిట్టు ఓ వినూత్న ఆలోచనతో ఆయనే పుట్టినరోజు కానుకగా చేయడం కరీంనగర్ పార్లమెంటు పేద ప్రజలకు సంతోషకరమైన విషయముగా పేద ప్రజలు భావిస్తున్నారు ఇలాంటి నాయ కుడు కరీంనగర్ పార్లమెంట్లో ఉండడం పేద ప్రజలు ఆనందానికి హద్దులు లేవు ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా కార్యదర్శి ch.నరసింహా రాజు, అది రెడ్డి,, వెంకటేష్, m. వెంకటేష్, శ్రీనివాస్ యాదవ్, లింగా రెడ్డి, పెద్ది మల్లారెడ్డి, ఉడుత కుమార్, రవీందర్, దసరాపు రాజు, అశోక్, రాకేష్, దామోదర్, ఓదెలు, స్వామి, వీరాస్వామి, తిరుపతి రెడ్డి, నాగరాజు, రవీం దర్ రెడ్డి, రాజయ్య, అరవింద్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అనారోగ్యంతో బాధపడుతున్న క్లాస్మేట్‌కు సహాయహస్తం

**సూర్య కరీంనగర్**



ఇందుర్తి గ్రామానికి చెందిన కూన సాయి బాబా అనారోగ్యంతో హైద రాబాద్‌లో చికిత్స పొందుతుండగా, అతని చిన్ననాటి క్లాస్మేట్స్ ఒక్కటై ఆర్థిక సహాయంగా రూ. 1,08,500 అందజేశారు. యశోద ఆసుపత్రిలో బ్రెయిన్ బ్లడ్ క్లాట్ ఆపరేషన్‌కు ఖర్చు లు ఎక్కువవడంతో సహాయానికి ముందు కొచ్చిన క్లాస్మేట్స్, సాయి బాబా భార్య రజితకు ఈ మొత్తం అంద జేశారు. ఈ సందర్భంగా బూడిద సదా శివ, అందె చిన్న స్వామి మాట్లాడు తూ, సాయి బాబా నిరుపేద కుటుం బానికి చెందినవారని, ప్రైవేట్ ఉద్యోగ ంతో కుటుంబాన్ని పోషిస్తున్నారని తెలిపారు. సహాయంలో మేకల కుమార్, వొద్దిరాల విజయ్ కుమార్, పులి శ్రీనివాస్, అంతగిరి సాయిలు, సుతారి శ్రీనివాస్, బూడిద బాలు పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు

**సూర్య జమ్మికుంట**



బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్య ంలో జమ్మికుంట పట్టణంలో కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేయడం జరిగింది, పొనగంటి రవి ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ, ఉడుగుల మహేందర్ ఆధ్వర్యం లో అన్నదానం నిర్వహించారు, ఈసందర్భంగా కొలకాని రాజు మాట్లాడుతూ బండి సంజయ్ అన్న కరీంనగర్ ఎంపీగా రెండు సార్లు గెలిచిన ఆరు సంవత్సరాలలో వరంగల్ నుంచి వయా హుజూరాబాద్ మీదుగా కరీంనగర్ నేషనల్ హైవే రోడ్, ఉప్పల్ రైల్వే బ్రిడ్జి, కరీంనగర్ జిల్లా కేంద్రాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దారు, ప్రభుత్వ బడుల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమం చేస్తున్నారని, జమ్మికు ంట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో త్వరలోనే అభివృద్ధి పనులు చేపట్టేందుకు సాను కూలంగా స్పందించారని, తెలిపారు ప్రజల ఆశీ ర్వాదంతో ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని కోరారు, ఈకార్యక్రమంలో ఆకు ల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీని వాస్, కంకణాల రమారెడ్డి, రాజేష్ ఠాకూర్, పల్లపు రవి, కైలాసకోటి గణేష్, మోతె స్వామి, ఇటుకల స్వ రూప, తూడి రవిచంద్ర రెడ్డి, బచ్చు శివన్న, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, గిరవేన విజేందర్, కొండ్ల నగేష్, బూరుగుపల్లి రాము, రాచపల్లి ప్రశాంత్, గర్రెపల్లి నిరూపారాణి, కేశ స్వరూప, శనిగరపు రవి, శ్రీవర్ధి అఖిల్, గుట్టు రాకేష్, పొన్నగంటి రవికుమార్ ఉడుగుల మహేందర్ పాల్గొన్నారు

## రక్త దానం చేసిన బీజేపీ కార్యకర్తలు

-ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం ముది మానిక్యం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్, పాల్గొని మాట్లాడుతూ దాదాపు ఇరవై మంది యువకులు రక్త దానం చేశారనీ తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ స్కూల్ లో చదువుకునే పదవ తరగతి విద్యార్థులకు చదువుకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసినందుకు బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు త్వరలోనే మన మండలముకు కూడా వస్తాయని పేద ప్రజలకు ఇంకా సేవ చేయాలని అమ్మవారిని కోరుకుంటున్నామని తెలిపారు. తరువాత కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.రక్త దానం చేసిన కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య, గర్దాస్ సతీష్,బండి ఆదిరెడ్డి,బుర్ర మహేందర్,కొమిరే రాజయ్య, జుపాక రాకేష్,పైడిపల్లి తిరుపతి, పేసరి హరీష్,పున్నం రాజలింగం,మిదిదొడ్డి ప్రశాంత్, సిద్దెంకి అనిల్,కయ్యం రజినీకాంత్,బుస చెందు, పెంటం కళ్యాణ్,ముసాపురి రాజేష్,నమిలికొండ ప్రశాంత్, గట్టు అజయ్,ఈశ్వర్, బోయిని సందీప్,పైసా కార్తీక్, పైసా ప్రణీత్, బొయిని చరణ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ

**వీణవంక**



వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా వీణవంక సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ బెజ్జంకి అభిలాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్ను లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థి విద్యార్థులకు భవిష్య త్ భావి తరాలకు ఉన్నంత చదువుల కోసం వెళ్లేందుకు సహకార బ్యాంకు నందు ప్రతి విద్యార్థి అకౌంటు ఖాతా తీసుకొని నీకు వీలైనంత డబ్బులను డిపాజిట్ చేసుకొని పై చదువులకు ఉపయోగపడతాయని వారు అన్నారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యుడు సురేష్ బాబు, లింగయ్య సహకార బ్యాంక్ సిబ్బంది సల్వాల లక్ష్మణ్, ప్రదీప్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదిన కానుకగా విద్యార్థులకు సైకిళ్లు

**సూర్య కరీంనగర్**



కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ గారి జన్మదినం సందర్భంగా చింత కుంటలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఉచిత సైకిళ్ళ పంపిణీ జరిగింది. కరీంనగర్ పార్లమెంటు పరిధిలో 20 వేల మంది విద్యార్థులకు రూ.12 కోట్ల విలువైన సైకిళ్లను పంపిణీ చేసిన భాగం గా, చింతకుంట పాఠశాలలో 58 మంది విద్యార్థులకు సైకిళ్లు అందజే శారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మ ఆనందం, ప్రధానోపాధ్యాయులు కె.కవిత, భాజపా నాయకుడు జిట్టవేని రేణు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని అధికారులు ఆకాంక్షించారు.

## నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

-పోతురాజులు వేషధారణ లో అలరించిన చిన్నారులు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయంలో విద్యార్థులు శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవత పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. పోతరాజుల వేషధారణ లో నృత్యం చేశారు. బోనాల విశిష్ట తను పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా బోనాల పాటలతో నృత్యం చేశారు. విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జి. గోపాల్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు భాగస్వాములు కావాలి

**- బాలల చదువు భవతికి వెలుగులు - బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్ చంద్ర బోస్**

**సూర్య, ఇల్లంతకుంట.**



బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయి కృషిచేయాలని, బాలల చదువు భవతికి వెలుగు అనే నినాదంతో ముందుకు సాగుతామని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ అన్నారు. శుక్రవారం మండలంలోని అనంతగిరి ముత్యాల పోచమ్మ దేవాలయాన్ని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న అనంతరం బాలల హక్కుల ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర గవర్నర్ గారిచే సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్ర బోస్ నేత విలేఖరులకు ప్రకటనను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ విద్య నా హక్కు బాల కార్మిక వ్యవస్థను అంతం చేద్దాం అని నినాదంతో ముందుకు పోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలో ఉన్న వసతి గృహంలో ఉన్న విద్యార్థులకు దోమతెరలు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.దేశం అభివృద్ధి చెందాలంటే విద్యార్థులే నవనిర్మాణ వ్యక్తులుగా తయారు కావాలని ఆయన అన్నారు బాలలు పనులు చేయకండి పలక బలపం పట్టించండి వారి తల్లిదండ్రులు వేడుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా ఆరోగ్యంపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి అధిక నిధులు కేటాయించాలని కోరారు. అందమైన బాల్యాన్ని లేకుండా చేయడం అతిపెద్ద మానవ హక్కుల ఉల్లంఘన అన్నారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 24, 39,45,వ అధికార పిల్లలకు శ్రమ దోపిడి నుండి కాకుండా ఇతర రక్షణ కల్పిస్తున్నాయని తెలిపారు. వయసు తగిన ఆర్థిక కార్యక్రమాలు వృత్తి పని చేయకుండా భారత రాజ్యాంగం పిల్లలకు రక్షణ కల్పిస్తుంది దేశంలో రాష్ట్రంలో పిల్లలు రక్తహీనతకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు బాలల సంక్షేమమే సమాజ సంక్షేవుగా గుర్తించాలన్నారు. బాల్య వివాహాలు బాలల అక్రమ రవాణా లైంగిక వేధింపులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం బాల కార్మిక వ్యవస్థ రూపుమాపేందుకు ప్రత్యేకమైన చర్యలు చేపట్టాలని ఆయన కోరారు బాలల హక్కులను కాల రాయవద్దని కోరారు. బాలలకు స్వచ్ఛ గా ఉండే వాతావరణాన్ని కల్పించాలని ప్రతి చిన్న విషయంలో పిల్లలను మందలించవద్దన్నారు. బాలలు బడిలో ఉండాలని పనిలో ఉంటే నేరమన్నారు ఇటికబట్టీలు కారికానాల్లో హెూటల్లో బాల కార్మికులచే పని చేయించుకుంటే కఠినమైన చర్యలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు బాల కార్మిక వ్యవస్థకు వ్యతిరేకంగా మనమంతా కృషి చేద్దామని అన్నారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు తల్లిదండ్రులు ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని పేర్కొన్నారు.చిన్నారి బాలల చదువుల కోసం పునాదులు వేద్దామని అన్నారు. బాల కార్మిక చట్టాలు పకడిబందిగా అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు.బాల కార్మిక లేని వ్యవస్థను నిర్మూలి ద్దామని,పిల్లలు దేశ సంపదని నేటి బాలలే భావి భారత పౌరులు వారు అన్నారు బాల కార్మికులు గుర్తించి బడిలో చేర్పిద్దాం విద్యాబుద్ధులు నేర్పిద్దాం ఆయన కోరారు. దేశానికి స్వతంత్రం సిద్ధించి అప్పటికే 76 వసంతాలు పూర్తి చేసుకున్న ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉండడం చాలా బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బాలల హక్కులు ప్రపంచ దేశాల తీర్మానం 1989లో నవంబర్ 20వ తేదీన ఆమోదించిందన్నారు. బాలల హక్కులకు కట్టుబడి పిల్లల హక్కులను నాలుగు విధాలుగా వర్గీకరించారు. జీవించే హక్కు అభివృద్ధి చెంది హక్కు రక్షణ పొందే హక్కు భాగస్వామ్యపు హక్కు పిల్లల హక్కులు ఎవలు కాలు రాయవద్దని,పిల్లల విద్యా హక్కును సమగ్రగా పరిరక్షించుకోవడానికి ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 పకడ్బందీగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రాన్ని బాల కార్మిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అందుకు అవసరమున్న నిధులు బడ్జెట్లో కేటాయించాలని కోరారు. విద్యార్థులు మంచి లక్ష్యాలు పెట్టుకుని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా పిల్లల హక్కుల కోసం బాల్య వివాహాలు నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం నిరంతరంగా పని చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా నాయకులు వి బాలరాజు నేత, శ్రీనివాసు, నరసింహులు, శేఖర్ నేత, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- ఇల్లంతకుంట మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కి చట్టబద్దత కల్పించకుండా, కాంగ్రెస్ పార్టీ ఆర్డినేన్స్ తీసుకువస్తామని కేబినెట్ నిర్ణయం తీసుకోవడం ఒక డ్రామేనని ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు 42 శాతం కోటాకు చట్టబద్ధత కల్పించకుండాఆర్డినెన్స్‌కు క్యాబినెట్ నిర్ణయం ఒక డ్రామేనని ఘాటుగా విమర్శించారు.ఆర్డినెన్సే పరిష్కారమైతే, అసెంబ్లీ తీర్మాణమెందుకు చేశారని ప్రశ్నించారు.బీసీలను కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని,రాష్ట్రపతికి బిల్లును పంపడం డ్రామేనని,బీసీలకు 42శాతం కోటా అమలు చేయాలంటే రిజర్వేషన్ల మొత్తం 50శాతం మించకుండా సుప్రీంకోర్టు విధించిన పరిమితి వుందని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్‌లో చేర్చి, రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంటుంది. కానీ ఇవేవీ చేయకుండా అసెంబ్లీ తీర్మానంతో కాంగ్రెస్ సర్కార్ చేతులు దులుపుకొన్నట్లు గుర్తు చేశారు. కేంద్రంపై ఒత్తిడి తేకుండా, ఆర్డినెన్స్ అని కొత్త డ్రామా స్టార్ట్ చేసింది. ఆర్డినెన్సే పరిష్కారమని భావించినప్పుడు అసెంబ్లీ తీర్మానం ఎందుకు చేసినట్టు మరియు రాష్ట్రపతికి ఎందుకు పంపినట్టు అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గురువులను పూజించడం హిందూ సంప్రదాయం

**సూర్య, రాయికల్**



గురువులను పూజించడం హిందూ సాంప్రదాయమని, ప్రతి ఒక్కరు గురువులను పూజించాలని పలువురు వక్తలు పేర్కొన్నారు.మండలంలోని కొత్తపేట గ్రామంలోని హైస్కూల్ యందు గురుపూజ ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.అలాగే ఎస్ఎస్సి ఫలితాలలో మంచి మార్కులు సాధించి ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన గోనె మణికుమార్,అలాగే ఎనిమిదో తరగతి లో జాతీయ మెరిట్ స్కాలర్షిప్ కు సెలెక్ట్ అయిన కేతవేణి హర్ష వర్ధన్ ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బత్తిని రాజేశం,నాయకులు సందనవేణి గంగాధర్, కోటి రాధాకృష్ణ, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్,ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు పాల్గొన్నారు.

## పండగల బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య, ముస్తాబాద్**



భారతీయ జనతా పార్టీ ప్రియతమ నాయకుడైన బండి సంజయ్ జన్మదిన వేడుకలను మండల బాజాప అధ్యక్షులు సౌల్లా క్రాంతి ఆధ్వర్యం లో పండగల జరుపుకున్నారు.భారతీయ జనతా పార్టీ మండల శాఖ నాయకులు మిఠాయిలు పంచి సంబరం జరుపుకున్నారు .పీపుల్స్ దవాఖానాలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.బండి సంజయ్ ఆయురోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.అభిమాన నేత పేరిట అర్చనలు చేయించారు. మండల అధ్యక్షులు సౌల్లా క్రాంతి,ప్రధాన కార్యదర్శి గోపి,జిల్లా అధికాం ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజా గౌడ్,పట్టణ అధ్యక్షులు మెంగని మహేందర్,మీస సంజీవ్, కొల్ల కృష్ణ,మీస శంకర్,శ్రీ నివాస రావు,వరి వెంకటేష్,కామేటీకరి పద్మ,పాల్గొన్నారు.

## ఫామ్ హౌస్ పాలనను గద్దె దించుకుని ప్రజా ప్రభుత్వాన్ని గెలిపించారు

**- జువ్వాడి కృష్ణారావు**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ దుర్మార్గ పాలనకు ప్రజలు ముగింపు పలికి, ఉచిత పథకాలు, ప్రజా సంక్షేమం కేంద్రంగా పెట్టుకున్న కాంగ్రెస్ పార్టీకి విజయం చేకూర్చారని కాంగ్రెస్ సీనియర్ నేత జువ్వాడి కృష్ణారావు తెలిపారు.రాష్ట్రంలోని రైతులకు 21,000 కోట్లు రుణమాఫీ, ఉచిత రేషన్‌లో సన్న బియ్యం, మహిళలకు ఉచిత బస్సు, విద్యార్థులకు బోనస్ సహా పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని గుర్తు చేశారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానించేలా ఉన్నాయని, కేసీఆర్ కుటుంబం వల్లే రాష్ట్రానికి ?8 లక్షల కోట్ల అప్పు వచ్చిందని ఆరోపించారు.గత పాలనలో దళితులకు మోసం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ వర్గాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి ఇస్తోందని తెలిపారు.గురుకులాల్లో విద్య, భోజన నాణ్యత మెరుగుపర్చినట్టు, బీసీలకు 42% రిజర్వేషన్ మంజూరై జాగృతి, కాంగ్రెస్ పోరాట ఫలితంగా మంత్రివర్గ తీర్మానం జరిగిందని కొనియాడారు.

## ఘనంగా కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

**- రామాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**సూర్య, గంభీరావుపేట**



నాఫ్స్ కాబ్ చెర్మన్ కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక శ్రీ సీతారామ చంద్ర స్వామి రామాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. కొండూరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఎప్పుడూ ఉండాలని ఆ భగవంతుని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేని వెంకట్ యాదవ్ యూత్ అధ్యక్షుడు రత్నాకర్ నాయకులు కోమిరిశెట్టి లక్ష్మణ్ గంధ్యాడపు రాజు రాజేందర్ లింగం యాదవ్ నాగరాజ్ గౌడ్ మల్లేశం యాదవ్ ఎగదండి స్వామి ఏడబోయిన రాజు రామాంజనేయగౌడ్ హన్మాంతరెడ్డి గౌడుగు దేవయ్య యాదవ్ వహిద్ ఆనందం బండరమేష్ అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

**..వైద్య అధికారి డాక్టర్ ఆర్. కార్తీక్**


**సూర్య, బోయినపల్లి**



మండలం కోరం గ్రామంలో క్షయ వ్యాధి పై అవగాహనను టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్య అధికారి డాక్టర్ ఆర్. కార్తీక్ ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం డాక్టర్ కార్తీక్ మాట్లాడుతూ, ఎయిడ్స్ ,క్యాన్సర్, బీపీ, షుగర్ ,దీర్ఘకాళికా వ్యాధులు, మద్యపానం, పొగ తీసుకునే వారిలో క్షయ వ్యాధికి గురయ్యేఅవకాశం ఎక్కువగా ఉన్నాయని, క్షయ లక్షణాలు రెండు వారలకు మించి దగ్గు జ్వరం, ఆకలి లేకపోవడం, రాత్రిపూట చెమటలు పట్టడం,బరువు తగ్గడం వున్నవారు. తేమడ పరీక్షలు చేయించుకోవాల్సిందిగా సూచించారు.టీబీ ముక్త్ భారత్ అభియాన్ నిర్వహించిన కార్యక్రమంలో 92 మంది కి పైగా టీబీ స్క్రీనింగ్ చేశామని 25 మంది అనుమానితుల నుండి తేమడ నమూనాలను సేకరించి ల్యాబ్ కు పంపించమన్నారు. 08 మంది సింథమాటిక్ వాళ్ళని ఎక్సరే వేములవాడ ఏరియా హాస్పిటల్ కు పంపించామని అందులో క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికీ 6 నెలల పాటు పూర్తి ఉచితంగాపరీక్షలు, మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయ్ పోషన్ ద్వారా వ్యాధిగ్రస్థులకు నెలకి 1000/- రూపాయలు పావష్టికహారం కోసం ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, సూపర్‌వైజర్లు, శశికుమార్, హేమలత, %ూబు% గంగాధర్, హెల్త్ అసిస్టెంట్ లింగం కుమార్, అశోక్, ఆరోగ్య కార్యకర్తలు శ్యామల, మంజుల, ఉషా దేవి, వసంత, ఆశలు కల్పన శ్రీలత, భారతి ,మంజుల హిమబిందు, కోరం పంచాయతీ సెక్రెటరీ రవి మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## బోనాల వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు చెల్మెడ, ఏనుగు మనోహర్ రెడ్డి

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలోని మత్తడి పోచమ్మ తల్లికి తూర్పు వాడకట్టు మున్నూరు కాపు కులస్తులు ఘనంగా బోనాల పండగ నిర్వహించారు. ఆలాగే రాజన్న ఆలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి కి బోనాలు సమర్పించగా, ఈ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సైతం హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తూర్పు వాడకట్టు మున్నూరు కాపు కులస్తులు పాడిపంట, వ్యాపారాలు, వారి కుటుంబాలు చల్లగా ఉండాలని అమ్మవారికి బోనాల సమర్పించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. వారి వెంట సీనియర్ నాయకులు పొలాస నరేందర్, రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, గోలి మహేష్, జోగిని శంకర్, నాయకులు కొండ కనుకయ్య, కొండ నర్సయ్య, నీలం శేఖర్, వాసాల శ్రీనివాస్, లైశెట్టి మల్లేశం, గోసుకుల రవి, మల్లారం తిరుపతి, హింగే కుమార్, రవిచంద్ర గౌడ్, పోతు అనిల్ కుమార్, సందీప్, రాకేష్, సాయి పటేల్, ఉమర్, వేణు, నాగరాజు, బోనాల మహెూత్సవ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూన సాయి బాబా కుటుంబానికి ఆపన్న హస్తం

**- ఆపదలో ఉన్న క్లాస్మెంట్ కు సహాయం చేసిన తోటి క్లాస్మెంట్స్**

**- వైద్య ఖర్చుల కోసం లక్షా ఎనిమిది వేల ఐదు వందలరూపాయల ఆర్థిక సహాయం అందజేత**



**సూర్య చిగురుమామిడి.**

చిగురుమామిడి మండలం,ఇందుర్తి గ్రామానికి చెందిన కూన సాయి బాబా ఇటీవల ఆనారోగ్యానికి గురైన విషయం తెలుసుకున్న 1997-1998 పదవ తరగతి క్లాస్ మెంట్స్ తమ తోటి క్లాస్మెంట్ కూన సాయి బాబా అనారోగ్యానికి గురైతే చలించిపోయిన చిన్ననాటి క్లాస్మెంట్స్ అంతా కలిసి వైద్య ఖర్చుల కోసం జమ చేసిన 1,08,500=00 ఒక లక్షా ఎనిమిది వేల ఐదు వందలరూపాయలను, హైదారాబాద్ లోని హస్పిటల్ లో ఉన్న అతని భార్య కూన రజిత కు శుక్రవారం అందజేశారు.బూడిద సదాశివ ,అందె చిన్న స్వామి మాట్లాడుతూ కూన సాయి బాబా కు ,ఇటీవల బ్రెయిన్ లో బ్లడ్ ప్లాట్ అయి తీవ్ర అనారోగ్యంనకు గురై ,హైదారా బాద్ లోని యశోద ఆసుపత్రిలో అడ్మిట్ కావడంతో డాక్టర్లు తక్షణమే ఆపరేషన్ చేయాలని అందుకు లక్షల్లో ఖర్చు అవుతుందని చెప్పడంతో సాయి బాబా ను ఎలాగైనా బ్రతికించుకోవాలనే ఆకాంక్షతో అప్పులు తెచ్చి ఆపరేషన్ చేయించా రు.. ఇప్పటికే దాదాపుగా 20 లక్షలు ఖర్చు అయ్యాయని, కూన సంపత్ భార్య రజిత తెలిపారు.అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన సాయిబాబా కు ఎలాంటి ఆస్తిపాస్తులు లేకపోవడంతో బ్రతుకుదెరువు కోసం కరీంనగర్ వెళ్లి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేసుకుంటూ తన భార్యను, ఇద్దరు పిల్లలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడని,తన భార్య కూడా కుట్టు మిషన్ కుడుతూ బ్రతుకుతున్నారని తోటి క్లాస్మెంట్స్ బూడిద సదాశివ,అందె చిన్న స్వామి తెలిపారు. సాయి బాబా కుటుంబానికి అండగా నిలిచేందుకు అందరు కలిసి 1,08,500=00, ఒక లక్షా ఎనిమిది వేల ,ఐదు వందల రూపాయల ఆర్థిక సహాయాన్ని సాయి బాబా భార్య రజితకు అందజేసి,చికిత్స పొందుతున్న సాయిబాబాను చూసి ఆరోగ్య పరిస్థితి గురించి రజితను అడిగి తెలుసుకున్నారు.ఆర్థిక సహాయం అందజేసిన మేకల కుమార్,వోద్దిరాల కుమార్, పులి శ్రీనివాస్,అంతగిరి సాయిలు, సుతారి శ్రీనివాస్,బూడిద బాలు,తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేంద్ర మంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



కరీంనగర్ లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. బీజేపీ నాయకులు గుగ్గిలపు రమేష్ , గొట్టిముక్కుల రమణ, శశికాంత్, పోలేటి శ్రీధర్ ఇతర బీజేపీ నాయకులు మరియు పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి మొక్కలు నాటడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఎలగందుల సత్యనారాయణ,మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, కొత్తూరి ముకుందం, గట్టు రాంప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు టై,బెల్టుల పంపిణీ

**వీణవంక**



వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ప్రోగ్రెసివ్ రికగ్నైజ్ టీచర్స్ యూనియన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అయి లేని కరుణాకర్ రెడ్డి పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులందరికీ టై బెల్ట్ ల పంపిణీ చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాగంపేట చంద్రశేఖర్ రావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో గుణాత్మకతతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, రాగి జావా,మధ్యాహ్న భోజనం లాంటి అనేకరకాల వనరులు ప్రభుత్వం కల్పిస్తుందని తెలియజేశారు. గ్రామస్తుల ందరూ ఆలోచించి పాఠశాలను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు సంపత్, అనిల్ కుమార్,విమల అంగన్వాడి టీచర్ శ్రీవాణి మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులు నర్సమ్మ,తిరుమల తదితరులు పాల్గొన్నారు

# కరెంట్ కొరతతో నార్లు ఎండిపోతున్నాయి

**- సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి ఆవేదన**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని నల్లగొండ సబ్ స్టేషన్ పరిధి గ్రామాల్లో కరెంట్ కొరత వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి తెలిపారు. వరి నార్లు, నాట్లు ఎండిపోతున్నా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.పి.టి.ఆర్ రిపేర్ల పేరుతో పది హేను రోజులుగా తరచూ కరెంట్ తడబడుతోందని, సరైన రిపేర్లు చేయక పోవడం వల్ల మన్నెంపల్లి సబ్ స్టేషన్ నుంచి ఇచ్చిన లైన్ కూడా తేలికపాటుగా నిలుస్తోందని తెలిపారు.రైతుల పంటలు నిల్వ దొరకని పరిస్థితిలో ఉన్నాయని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని తక్షణమే నల్లగొండ సబ్ స్టేషన్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా రైతులు కనకం రాజేందర్, మొండయ్య, ఈర్ల రాజయ్య రెడ్డి, భూమసంపతి తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా వినూత్న సేవా కార్యక్రమాలు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండలం మైలారం గ్రామంలో ముత్యాల జగన్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామ ప్రజలు సంజయ్ గారి మాస్క్ ధరించి వినూత్నంగా వేడుకలు నిర్వహించగా, ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు, యాదవ సోదరులకు కవర్లు పంపిణీ చేశారు. ఖాసీంపేటలో స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్ ఇచ్చారు.జగన్ రెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ అభివృద్ధి పురుషుడిగా పేరు సంపాదించారని, మైలారం రోడ్డు కోసం 32 కోట్లు మంజూరు చేసి ప్రజల కల నెరవేర్చారని తెలిపారు. సైకిళ్ల పంపిణీ, హైమాస్ లైట్లు, కమ్యూనిటీ హాల్లు వంటి పలు అభివృద్ధి పనులు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నగునూరి శంకర్, పకిడె మహేందర్, తాళ్లపల్లి పరశురాం గౌడ్, గాదె వెంకన్న, సుమిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ మొదటి స్థానములో గెలవాలి

**-పార్టీ కార్యకర్తలు సమిష్టితో పనిచేయాలి**

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలో శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసి గ్రామ శాఖ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యకర్తలు సమిష్టితో పనిచేసి మండలంలో పార్టీ సత్తా చూపించాలని మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు ఆకవరం మఠం శివప్రసాద్,యాల్ల జనార్దన్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, గీట్ల తిరుపతి రెడ్డి, బోయిని రమేష్, ఎస్ కే సిరాజ్ పాషా, సన్నీళ్ల మల్లేశం, కలువల సంపత్ రెడ్డి, ఏంద్ర నారాయణ,కొమ్ము కొమురయ్య, రావుల వెంకన్న,పిల్లి వేణు, కత్తుల రమేష్, బిల్లా వెంకట్ రెడ్డి,తోడేటి శ్రీనివాస్, శ్యామకూర సంపత్ రెడ్డి,నాగేల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**సూర్య గంగాధర**

గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయంలో విద్యార్థులు శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవత పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. పోతారాజుల వేశాధారణ లో నృత్యం చేశారు. బోనాల విశిష్ట తను పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విద్యార్థులకు వివరిం చారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా బోనాల పాటలతో నృత్యం చేశారు. విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ జి. గోపాల్ రెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ప్రాథమిక పాఠశాల భువన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎం ఈ ఓ


**సూర్య కోరుట్ల రూరల్**



పట్టణ మాదాపూర్ కాలనీలో నూతన ప్రాథమిక విద్యాలయ ఏర్పాటు కొరకు మండల విద్యాధికారి అధికారి నరేష్, మాదాపూర్ కాలనీలో స్కూల్ బిల్డింగ్ కొరకు పర్యవేక్షించడం జరిగినది అందులో భాగంగా అంగన్వాడి సెంటర్ ను పరిశీలించడం జరిగినది రాష్ట్రం ప్రభుత్వం ఇటీవల పాఠశాలలు క్రొత్తవి ఏర్పాటు చేయుటలో భాగంగా మాదాపూర్ కాలనీకి నూతన స్కూలు రావడం జరిగిందని కాలనీ ప్రజలకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా మోర్తాడ్ లక్ష్మీనారాయణ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా కాలనీ ప్రజలు మాదాపూర్ కాలనీలో నూతన పాఠశాల ఏర్పాటు చేయాలని కోరినారు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి అలాగే కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వడి నర్సింగరావు విద్యాపట్ల ప్రత్యేక దృష్టి పెడుతూ తెలంగాణల ఉన్న ప్రజలందరూ నాణ్యమైన విద్యను అభ్యసించాలని నూతన పాఠశాలలకు శ్రీకారం చుట్టినారు అందులో భాగంగా కోరుట్ల పట్టణంలో మాదాపూర్ కాలనీలో నూతన స్కూలు ఏర్పాటుకు శ్రీ జువ్వడి నర్సింగరావు గారు ప్రత్యేకంగా చొరవ చూపినందుకు వారికి మరియు రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డికి వారి సహచర మంత్రివర్గానికి అధికారులకు కాలనీ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో గణేష్, సత్యనారాయణ, జావిద్, ఎస్.కె అజార్, వాజిద్, శంకర్, గోవర్ధన్, అంగన్వాడీ టీచర్ ఆయా లు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు జగిత్యాలలో శుక్రవారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కండేయ దేవాలయంలో పూజలు నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ సంజయ్ మంచి ఆరోగ్యంతో పాటు దీర్ఘాయుష్షును పొందాలని దేశ ప్రజల సంక్షేమం కోసం నిబద్ధత కలిగిన నాయకులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. దేశ పురోభివృద్ధికి వారు చేస్తున్న కృషి అంకితభావం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. భారత్ సురక్ష సమితి తరఫున బండి సంజయ్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తేయచేస్తున్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ రాజు, పుప్పాల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపెల్లి కాశీనాదం, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్,మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, వేముల పోచమల్లు, కృష్ణ, మాజీ కౌన్సిలర్ బండారి మల్లికార్జున్, మ్యాణ సుధాకర్, సిరిపురం గంగారాం, నారెందుల శ్రీనివాస్, గదాసు భూమయ్య, తుణికి అంజన్న, శీల గంగారాం, లవంగం గంగాధర్, రాపర్తి రవి, మహేష్ సంపత్ రావు, ప్రసాద్ రావు , బోగ దేవన్న, విఠల్, వీరన్న తదితరులు పాల్గొన్నారు

# చందుర్తి మండలం లో డి టి ఎఫ్ సభ్యత్వ నమోదు

**సూర్య చందుర్తి.**

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ చందుర్తి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం చందుర్తి మండలం లో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల నుండి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని డి టీ ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు బూర సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి లు చేపట్టారు . ఈ కార్యక్రమంలో మండల పరిధిలో ఉన్నటువంటి 100 కు పైగా ఉపాధ్యాయుల నుండి సభ్యత్వాన్ని సేకరించడం జరిగింది అని డి టి ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు సదానందం మాట్లాడుతూ రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాలను




వెంటనే కూల్చివేయాలని వర్షాకాలం కావడంవల్ల శిథిలావస్థలో ఉన్న పాఠశాల భవనాల వల్ల విద్యార్థులకు ప్రాణహాని జరగవచ్చని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న మెడికల్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ను అలాగే పెండింగ్లో ఉన్న డి ఎ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చందుర్తి మండల అధ్యక్షులు గుడిమల్ల సురేష్ మాట్లాడుతూ ప్రమోషన్లలో పీజీ ఎచ్ యం లతోపాటు ,ఎల్ ఎఫ్ యం ఎచ్ యం ప్రమోషన్లు కూడా చేపట్టాలని ప్రమోషన్లలో బీఈడీ చేసిన ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ మంగళగిరి చక్రపాణి,అంబటి శంకర్,గడప రఘుపతిరావు ,చందుర్తి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గుడిమల్ల సురేష్ మెట్ట మహేష్ జిల్లా కౌన్సిలర్లు గుండబోయిన శ్రీనివాస్, కొమ్ముజనార్ధన్ కుమార్,జలంధర్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వెంకటేష్ గౌడ్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్‌ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు

**- డా. రఘు, బీజేపీ రాష్ట్ర నేత**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై చేసిన వ్యాఖ్యలకు బీజేపీ రాష్ట్ర నాయకులు డా. రఘు కఠినంగా స్పందించారు. కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌కు అరవింద్‌ను విమర్శించే స్థాయి లేదన్నారు. పసుపు బోర్డు ఏర్పాటుతో పాటు, రెండు నవోదయ పాఠశాలలు, చెరుకు రైతుల సమస్యల పరిష్కారానికి అరవింద్ నిష్ఠతో కృషి చేశారని తెలిపారు. గతంలో ఎన్డీఎస్ఎల్ మూతవేత వల్ల వేలాది రైతులు నష్టపో యారని, ఇప్పటికీ వారు బాధలు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు.కేంద్ర పథకాలను ప్రజలకు అందించడంలో అరవింద్‌పాత్ర ముఖ్యమైందని, అవగాహన లేకుండా బీఆర్ఎస్ నేతలు విమర్శించడం తగదన్నారు. అభివృద్ధికి అడ్డుపడే విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమానికి సహకరించాలని సూచించారు.

## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో గోరింటాకు సంబరాలు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గోరింటాకు సంబరాలు నిర్వహించారు. ఆషాడ మాసంలో గోరింటాకు చేతులకు మరియు పాదాలకు పెట్టుకోవడం మూలంగా సూక్ష్మజీవుల నుండి రక్షించుకోవడం జరుగుతుంది. శరీరంలోని వేడిని తగ్గిస్తుంది మరియు శక్తి సామర్థ్యాన్ని పెంచుతుంది. రక్తప్రసరణను కూడా పెంచుతుంది అని ఆయుర్వేద శాస్త్రాలు చెబుతున్నాయి... పాఠశాల టీచర్స్ దాని ప్రాముఖ్యత గురించి పిల్లలకు వివరిస్తూ గోరింటాకును పిల్లలకు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు...



## పోగొట్టిన ఫోన్‌ను ట్రేస్ చేసి బాధితుడికి అప్పగించిన పోలీసులు

**సూర్య కరీంనగర్**



మంచిర్యాల కు చెందిన మోతే సంపత్ జూన్ 6న కరీంనగర్ వద్ద క్యాబుల్ బ్రిడ్జ్ దగ్గర తన ఫోన్ పోగొట్టుకున్నారు. రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, CEIR టెక్నాలజీ ద్వారా ఫోన్ రామగుండంలో ఉన్నట్టు గుర్తించి ట్రేస్ చేశారు. రూరల్ సీఐ ఏ. నిరంజన్ రెడ్డి ఫోన్‌ను శుక్రవారం బాధితునికి అప్పగించారు. ఫోన్ ట్రేస్‌లో కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ ప్రశంసించారు.

## హుజురాబాద్‌లో బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకలు బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీని బలోపేతం చేయడంలో సంజయ్ పాత్ర గొప్పదని ఆయన మరిన్ని గొప్ప పదవులు అలంకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు నాయకులు గంగిశెట్టి రాజు నల్ల సుమన్ అంకతి వాసు నరాల రాజశేఖర్ తిప్ప బత్తిని రాజు పుల్లూరి శ్రీకాంత్ యాళ్ల సంజీవరెడ్డి పోతుల సంజీవ్, తాళ్లపల్లి దేవేంద్ర సరిత క్యాస వెంకటేష్ డి అశోక్ , కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ హాకీ క్రీడాకారునికి అభినందన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన జాతీయ హాకీ క్రీడాకారిణి, కాకతీయ జూనియర్ కళాశాల విద్యార్థిని జంపాలా శివ సంతోషిని ని శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ వేణుమాధవ్ డైరెక్టర్ సిహెచ్ రాజేశ్వర్ రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని బంగారు పతకాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. హాకీ లో ఆమె చూస్తున్న ప్రతిభకు మిగతా క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు డైరెక్టర్లు అధ్యాపకులు పాల్గొన్నారు

## నగదు రహిత లావాదేవీల పై విద్యార్థులకు అవగాహన

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురకు శుక్రవారం కరీంనగర్ జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు రహిత లావాదేవీల పై అవగాహన కల్పించారు. బ్యాంక్ ఛైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మ దినం సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ యస్ రామక్రిష్ణ, అసిస్టెంట్ మేనేజర్ అనిల్ కుమార్,మనోజ్, పిఏసియస్ సిఇఓ ఎలిగేటి రవికుమార్,ఉప్పుమడుగు సిఇవో. తిరుపతి,పాఠశాల ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,చెరుకు మహేశ్వర శర్మ, పి.రమేష్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణి

**సూర్య ఇబ్రహీంపట్నం**

కే డి సి సి ఇబ్రహీంపట్నం బ్రాంచ్ వారు జడ్.పి.హెచ్.ఎస్ వర్ష కొండ లో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. కేడీసీ బ్యాంకు ల ఛైర్మన్ రవీందర్రావు జన్మదిన సందర్భంగా ఫైనాన్షియల్ లిటరసీ అనే కార్యక్రమం క్రింద 9 ,10 వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పెన్నులు నోటు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు అందరికీ పొదుపు చిన్ననాటి నుండి అలవాటు కావాలని అందుకోసం వారి బ్యాంకులో జీరో బ్యాలెన్స్ తో అకౌంట్ లో ఇస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి రాజేందర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మా పాఠశాలను ఎంచుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ జి మారుతి, అసోసియేషన్ సభ్యులు రాము ఉపాధ్యాయులు శ్రీనివాస్ ఇమ్మానియేల్ మహేష్ ఉపాధ్యాయుని మమత పిడి అనిత గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటిద్దాం

**- కమిషనర్ రవీందర్**

**సూర్య కోరుట్ల ప్రతినిధి**

సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించమని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్ గారు ప్రజలకు సూచించారు. దోమల ఉత్పత్తిని అరికట్టేందుకు మురికి కాలువలపై స్ప్రే, ఖాళీ కుండీలు, పాత టైర్లు, కూలర్లలోని నీటి తొలగింపు చర్యలు చేపట్టారు. పరిశుభ్రత పాటిస్తే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా వంటి వ్యాధులను నివారించవచ్చని ఆయన తెలిపారు. ప్రజల సహకారంతోనే ఆరోగ్యకరమైన పట్టణాన్ని నిర్మించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రవీందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే**

**సూర్య కోనరావుపేట**

కోనరావుపేట మండల కేంద్రంలో వనమహోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే , జిల్లా అటవీ శాఖ అధికారిణి బాలమాణి, విద్యార్థులు, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,.. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మన అవసరాల కోసం చెట్లను నరికడం వల్ల ఏర్పడిన ప్రతికూల పరిణామాలను ఎదుర్కొనాలంటే, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, అటవీ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణకు విజిబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి.

## - రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

సూర్య కోనరావుపేట

నేరాల నియంత్రణ కోసం గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. కోనరావుపేట పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ సందర్భంగా ఆయన పలురకాల అంశాలను సమీక్షించారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, శాంతిభద్రతల పరిరక్షణకు చేపట్టిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీసుల పని తీరు భేష్‌గా ఉందని ఎస్పీ గారు ప్రశంసించారు. స్టేషన్‌లో 5%వా% అమలు, రికార్డ్‌రూమ్, రైటర్ రూమ్ తదితర విభాగాలను సమీక్షించారు.ఈ సందర్భంగాఎస్పీ మాట్లాడుతూ..పోలీసులు ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా బాధ్యతాయుతంగా పనిచేయాలి. ఆధునిక



సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై పూర్తి అవగాహన ఉండాలి. విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా గ్రామాల్లో తరచూ పర్యటించాలని సూచించారు.అత్యవసర సమాచారం ప్రాశస్త్యం పెంచేందుకు ఇన్ఫర్మేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. పెట్రోలింగ్ సమయంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా, రౌడి/హిస్టరీషీటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై నిఘా పెంచుతూ, వాటి అనర్థాలపై యువతకు అవగాహన కల్పించాలని, సైబర్ నేరాలపై చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం మల్కపేటలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి, నూతనంగా ఏర్పాటు చేసిన వాలీబాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం పోలీసులతో కలిసి వాలీబాల్ ఆడారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్పీ శేషాద్రిని రెడ్డి, సిఐ వెంకటేశ్వర్లు,ఎస్సై ప్రశాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కొండూరి జన్మదిన వేడుకలు

సూర్య, ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీటీసీ కార్యాలయంలో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు వరుస కృష్ణ హరి, పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి రవీందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సీనియర్ ఉద్యమకారుడు అందే సుభాష్,మాజీ ఏఎంసీ చైర్మన్ కొండ రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బాలరాజు నరస గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నలిమికొండ శ్రీనివాస్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ బందారపు బాల్రెడ్డి, సీనియర్ నాయకులు పందిర్ల పరుశురాం గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి నాయక్, మాజీ కో ఆప్షన్ మెంబర్ హసన్, మందాటి రాము, దూస శ్రీనివాస్, గుండాడి వెంకటరెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సుధాకర్ రావు, రాజు నాయక్, అల్లం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అంటేనే బడుగు బలహీనవర్గాల పార్టీ

### - బి సి లకు 42 శాతం రిజర్వేషన్ పై హర్షం

సూర్య - కథలాపూర్

కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీనవర్గాల పార్టీ అని మరో సారి నిరూపించిందని పి సి సి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజులు అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బిసి లకు 42 శాతం రిజవేషన్ ను కేబినెట్ ఆమోదిస్తు ప్రకటించడంతో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి ఆనంతరం మాట్లాడారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి, ఉప ముఖ్య మంత్రి, భట్టి, టీ పి సి సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారం వల్ల బి సి లకు 42 శాతం రిజర్వేషన్ సాధ్యమైందని పేర్కొన్నారు .వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షుడు కాశవత్రి వంశీ,మండల బి సి సెల్ అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, ఏఎంసీ డైరెక్టర్ వాకిటి రాజారెడ్డి, ఆకుల శంకర్,పులి హరి ప్రసాద్,వర్ధినేని లింగారావు, ఎండి మొహిద్దిన్, బజాజ్ మహేష్, తిరుపతి నాయక్ తదితరులు ఉన్నారు.

## శ్రీ గ్రీన్ వుడ్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

సూర్య,రాయికల్

రాయికల్ మండల కేంద్రంలోని శ్రీ గ్రీను వుడ్ పాఠశాలలో బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.పిల్లలు పోతరాజుల విన్యాసాలతో ఆకట్టుకున్నారు.తెలంగాణ బోనాల సాంస్కృతిక పాటలతో నృత్యాలతో పిల్లలు అలరించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మిట్టపల్లి మహేష్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా జూలై/ఆగస్టులో వచ్చే ఆషాడ మాసం సమయంలో పండుగ మొదటి,చివరి రోజున ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని,ఈ పండుగను దేవతకు కృతజ్ఞత తెలిపే ఒక రూపంగా భావిస్తారన్నారు.బోనం అంటే తెలుగులో భోజనం అని అర్థం అని,ఇది అమ్మవారికి నైవేద్యం అని,ఇంట్లోని మహిళలు కొత్త మట్టి లేదా ఇత్తడి కుండలో పాలు,బెల్లం కలిపి బియ్యంతో తయారుచేసిన నైవేద్యాన్ని వండుకొని,వేప ఆకులు, పసుపు,సింధూరంతో అలంకరించి,మహిళలు ఊరేగింపుగా తీసుకెళ్లి గ్రామదేవతలకు నైవేద్యంగా సమర్పిస్తారని ఆయన తెలిపారు. ఓడి బియ్యం,గాజులు చీర పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని ఆయన విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మహేష్ రెడ్డి,డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,అకాడమిక్ డైరెక్టర్స్ యజ్ఞశ్రీ,అనిత హెడ్మాస్టర్ రాజేష్ ఉపాధ్యాయులు పిల్లలు పాల్గొన్నారు.





## మంత్రి మండలి నిర్ణయం పట్ల కాంగ్రెస్ శ్రేణుల హర్షం

సూర్య,రాయికల్

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ఆర్డినెన్సు తీసుకొచ్చే విధంగా రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం పై హర్షం వ్యక్తం చేస్తూ, రాయికల్ పట్టణంలోని గాంధీ చౌరస్తాలో జీవన్ రెడ్డి ఆదేశాను సారం భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు టపాసులు పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఆలోచన విధానాలకు అనుగుణంగా కులగనన చేసి,బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు,ఉద్యోగం ఉపాధి విషయాల్లో గాని అన్యాయం జరుగకూడదని,వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేసి,బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఆలోచన చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగానే రాష్ట్రంలో కులగననా చేసి,అలాగే బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచాలని మంత్రి మండలి ఆమోదించి కేంద్రానికి పంపించిన ఇప్పటికి కూడా ఆమోదం లభించకపోవడంతో బీసీలు అన్యాయమైపోతారని ఉద్దేశంతో ఆర్డినెన్సు తెచ్చి అయినా సరే బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని ఆర్డినెన్సు తెచ్చి రిజర్వేషన్ కల్పించే విధంగా రాష్ట్ర మంత్రి మండలి తీర్మానం చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర బీసీ జనాభానే కాక దేశం లో ఉన్న ప్రతి ఒక్కరు కూడ ఇదొక సువర్ణ అధ్యయంగా భావిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆలోచన విధానాన్ని మెచ్చుకుంటున్నారని, భవిష్యత్తులో రాజకీయంగా కూడా బీసీలను ఎదగడానికి ఉద్యోగ ఉపాది అవకాశాల్లో రిజర్వేషన్లు పెంపొంది ంచడానికి రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం చాలా సంతో షదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యడి మహిపాల్, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ షాకీర్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు బత్తిని నాగరాజు,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య రాకేష్ నాయక్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలేటి జలంధర్,నాయకులు బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,తంగేళ్ల రమేష్,తలారి రాజేష్,రాజు, ,మండ రమేష్,కడకుంట్ల నరేష్,కొత్తపెల్లి గోపాల్,భూమా గౌడ్, రాజీవ్, సాగర్ ,రాంకీ,సంతోష్, రాజేష్,రాజారెడ్డి,కాటిపెల్లి రాంరెడ్డి,మసుద్ ,రవి,కటుకం సాయి,సంతోష్,శివ,రాజేష్,కిశోర్, రాజారెడ్డి,నవీన్ తిరుపతి,పాశం భూమయ్య,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు ఇన్చార్జీలు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపినీ చేసిన ప్రణవ్

సూర్య, ఇల్లందకుంట



ఇల్లందకుంట మండల కేంద్రంలో 17 మంది లబ్దిదారులకు 7 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తుందని, అర్హులైన అందరికి ప్రభుత్వ పథకాలను చేరుస్తామని ఆదర్శమైన ప్రజాపాలన అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత

సూర్య, ఎల్లారెడ్డిపేట



ఇటీవల అనారోగ్యంతో తమ కుమార్తె చనిపోవడంతో తీరని దుఃఖంలో ఉన్న ఆ కుటుంబానికి పదవతరగతి స్నేహితులు అండగా నిలిచి ఆర్థిక చేయూత అందించారు. ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ తో మండలానికి చెందిన విశ్వనాథుల పూర్ణచందర్ కవిత దంపతుల కూతురు చనిపోయిన విషయం తెలిసిందే. సమాచారం తెలుసుకున్న కవిత చిన్ననాటి స్నేహితులు, పదో తరగతి క్లాస్మేట్స్ ఎల్లారెడ్డిపేటలోని శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించి రూ. 33,500 నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వామి, చక్రపాణి, శ్రీనివాస్, ప్రశాంత్, కిషన్,యూసుఫ్ పాషా, ఎన్ పద్మ, ఏ పద్మ, బాలయ్య, శశిధర్, బి శ్రీనివాస్ ఉన్నారు.

## పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

### - కమిషనర్ సమ్మయ్య

సూర్య, హుజురాబాద్




పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని, బాధ్యతగల పౌరులంతా వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. శుక్రవారం హుజు రాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ స్కూల్ లో విద్యార్థులకు " పర్యావరణం పరిరక్షణ - మన బాధ్యత" అనే అంశంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి బాధ్యతగా పరిసరాలతో పాటు ఇంటిదగ్గర పరిశుభ్రతను పాటించాలని తద్వారా అంటూ వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా జీవిస్తారని అన్నారు. తడి, పొడి చెత్తను వేరుచేసి విధిగా మీ గ్రామాలలో గాని లేదా మున్సిపల్ పరిధిలోని చెత్త సేకరణ కార్మికులకు అప్పగించాలని కోరారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని అన్నారు. పాఠశాల విద్యార్థులకు పలువురికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ యాదవ్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపాల్ సౌమ్య , మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

సూర్య, మెట్‌పల్లి:-



పట్టణంలోని 11వ వార్డు వెంకట్రావుపేట పరిధిలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణానికి మాజీ సర్పంచ్ టిపిసిసి నాయకులు కొమిరెడ్డి లింగారెడ్డి భూమి పూజ చేసి ఇంటి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని దశలవారీగా ప్రభుత్వం ఐదు లక్షల రూపాయల నగదును అందజేస్తుందని లబ్ధిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి ప్రేమలత, కాంగ్రెస్ నాయకులు పాషా, కురేసి,ఏషాల రాజశేఖర్ రెడ్డి, కడెం హైమపాల్గొన్నారు.

సూర్య
శనివారం 12 జూలై 2025

# ఉద్యోగులు విధి నిర్వహణలో అప్రమత్తత అవసరం

**- డిఎంఎస్ ఎన్. నాగేశ్వరరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఉద్యోగులు ఎల్లప్పుడూ అప్రమత్తతో విధులు నిర్వహించాలని హైదరాబాద్ రీజియన్-2 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ (మైనింగ్) ఎన్.నాగేశ్వరరావు అన్నారు. రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని సి.ఎన్.సి.ఓ.ఎ క్లబ్ నందు శుక్రవారం డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన 19వ ఏరియా స్థాయి త్రైపాక్షిక భద్రత సమీక్ష సమావేశానికి హాజరై పలు సలహాలు, సూచనలు అందజేశారు. సమావేశంలో భాగంగా ముందుగా ఓ.సి.పి-2 ప్రాజెక్ట్ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ గత త్రైపాక్షిక సమీక్షా సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఏరియాలో, అదేవిధంగా సింగరేణి సంస్థ వ్యాప్తంగా గత కొద్ది సంవత్సరాలుగా జరిగిన వివిధ రకాల ప్రమాదాల గణాంకాలు తెలియజేశారు. ఏరియాలో ప్రమాదాలు జరగకుండా భద్రతా పరంగా వివిధ గనులు, విభాగాలలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. తదుపరి వివిధ గనుల వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు వారి తనిఖీలో దృష్టికొచ్చిన విషయాలను తెలియజేశారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ తరఫున హాజరైన అధికారులు మాట్లాడుతూ వారి తనిఖీలో దృష్టికొచ్చిన అంశాలు తెలియజేసి, పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఏరియా జనరల్ మేనేజర్లు నరేంద్ర సుధాకరరావు, కొలిపాక నాగేశ్వరరావు మాట్లాడుతూ డి.జి.ఎం.ఎస్. అధికారులు అందించిన సూచనలు తప్పకుండా పాటిస్తామని, భద్రతాపరంగా లోటు పాట్లు రాకుండా చూస్తామని, అందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు. తదుపరి గనుల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులు మాట్లాడుతూ వారి రోజూ వారి విధి నిర్వహణలో



ఎలాంటి ఇబ్బందులు లేవని, పని ప్రదేశాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల ప్రతినిధులు వై.వి.రావు, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం ప్రతినిధి సి.హెచ్.వెంకటరమణ, మాట్లాడుతూ భద్రతా పరంగా యాజమాన్యం తీసుకునే నిర్ణయాలకు వారి సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారు. కార్పొరేట్ సేఫ్టీ విభాగం జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్, రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూదన్, రెస్క్యూ విభాగం జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థ గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డి.ఎం.ఎస్. (మైనింగ్) ఎన్.నాగేశ్వరరావు, డి.ఎం.ఎస్ (ఎలక్ట్రికల్) రాజ్ కుమార్ మాట్లాడుతూ భద్రత పట్ల నిర్లక్ష్యం చేయొద్దని, పని ప్రదేశాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ప్రమాదాల నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భద్రత విషయంలో వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ల పాత్ర కీలకమని, విషయాలను యాజమాన్యం దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రమాద రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా త్రాగునీరు లాంటి కనీస సదుపాయాల పై దృష్టి పెట్టాలని, సౌకర్యాలలో ఎలాంటి లోటు పాట్లు తలెత్తకుండా చూడాలని కోరారు.

అనంతరం సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి.సూర్య నారాయణ అధ్యక్షోపన్యాసం చేస్తూ ఉద్యోగులందరూ అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ భద్రతతో కూడిన విధులు నిర్వహించాలని కోరారు. భద్రత విషయంలో యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుందని, భద్రతా పరంగా ఎప్పటికప్పుడు డి.జి.ఎం.ఎస్. వారు అందజేసే ఆదేశాలు, సూచనలు అమలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ ప్రమాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న ఉద్యోగులు అధికారులు, సూపర్వైజర్ల సూచనలు తప్పకుండా పాటించాలన్నారు. సిబ్బంది కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాంట్రాక్టర్ల ఉద్యోగుల భద్రత పట్ల నిర్లక్ష్యం చేయకుండా, ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అడ్రియాల గనిలో భద్రతా ప్రమాణాలు పెంచుకొని జాతీయ భద్రతా పురస్కారాన్ని గెలవాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో డిడిఎంఎస్ (మైనింగ్) కె. ప్రేమ్ కుమార్, డిడిఎంఎస్ (ఎలక్ట్రికల్) రాజీవ్ ఓం ప్రకాష్ వర్మ, డిడిఎంఎస్ (మెకానిక్) దిలీప్ కుమార్, అనికేత్ సింగ్, ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖరబాబు, కె.యాదయ్య, ఎస్వోటుజీఎంలు బండి సత్యనారాయణ, ఏం.రామ్మోహన్, ప్రాజెక్ట్ ఆఫీసర్లు రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాటింగ్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భాను ప్రసాద్ రావు, వివిధ గనుల మేనేజర్లు, ప్రాజెక్ట్ ఇంజనీర్లు, విభాగాల అధిపతులు, అధికారులు, సేఫ్టీ ఆఫీసర్లు, వెల్ఫేర్ ఆఫీసర్లు, కాంట్రాక్టర్ల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అధిక జనాభా వలన అనర్థాలే

**- జిల్లా వైద్యాధికారి డా. ప్రమోద్ కుమార్**


**సూర్య జగిత్యాల ప్రతినిధి**




అధిక జనాభా వలన అనర్థాలే ఉంటాయని జిల్లా వైద్యాధికారి డా ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం జూలై 11 తేదీ నీ పురస్కరించుకొని స్థానిక సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనం వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఫ్లెక్సీ బ్యానర్లు, ప్లకార్డ్సులు చేత పట్టుకుని వైద్య సిబ్బంది జనాభా అదుపు చేయాలంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ జనాభా పెరుగుతుంది కానీ ఆర్థిక వనరులు తరిగిపోతున్నాయి, కావున కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటిస్తూ జనాభా పెరుగుదలను నియంత్రించడం వలన జనాభా పెరుగుదలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు “”ఇద్దరు వద్దు - ఒక్కరు ముద్దు “” అనే నినాదంతో ఒకరే పిల్లల్ని కనీ వారిని ప్రయోజకులుగా తీర్చిదిద్దాలని హితువు పలికారు. జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ పద్ధతులను వైద్య సిబ్బంది అర్హులైన దంపతులకు వివరించాలని ఎక్కువగా తాత్కాలిక పద్ధతులను, బిడ్డకు బిడ్డకు ఎడము కనీసం మూడు సంవత్సరాల వ్యవధి పాటించాలని, కాంట్రా సెప్టివి యూజర్స్, అంతర ఇంజక్షన్ల గురించి వివరించాలని పేర్కొన్నారు. జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజల్లో అవగాహన పెంచడానికి విస్తృతమైన కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కుటుంబ నియంత్రణలో మెరుగైన సేవలు అందించిన సిబ్బందికి మెమెంటోలు, ప్రశంసా పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ శ్రీనివాస్, వైద్యాధికారులు డాక్టర్ సంతోష్, డాక్టర్ స్వాతి, డాక్టర్ చైతన్య రాణి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్,డిపిఓ రవీందర్, శంకర్, రాజేశం, శ్రీధర్, ఇండీవర శ్యామ్, శ్రీనివాసు సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు నర్సింగ్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో శుక్రవారం అమ్మ వారికి కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ వడ్లగట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస్, అర్చక్నులు,చిలుకముక్కు నాగరాజు, మహిళా సమితి సభ్యులు లత, స్వాతి, గీత జయశ్రీ, శ్రీనిజ, సంధ్య, సుజాత, దేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం వందరోజుల కార్యక్రమంలో కళ జాత ప్రదర్శన

**సూర్య,రాయికల్**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యక్రమంలో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో రాయికల్‌లో సాంస్కృతిక వారధి కళాకారులచే ఆటపాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళల యొక్క ఆర్థిక అభివృద్ధి ఏ విధంగా మెరుగుపరుచుకోవాలి అనే అంశం పై కళాకారులు ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ టి. మనోహర్, మేనేజర్ వెంకటి,మెప్మా టీఎంసీ శరణ్య, సీనియర్ అసిస్టెంట్ హరీష్, ఆర్ పి లు,సంఘ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది, కళాకారులు పలిగిరి రాజేందర్,పరశురాం గౌడ్,భోగే అశోక్,సురేష్ నాయక్, ప్రవీణ్, తిరుపతి పాల్గొన్నారు.

## పొలాస ఆలయంలో ఘనంగా కుంకుమ పూజలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




జగిత్యాల రూరల్ మండలం పొలాస లలితామాత ఆలయంలో శుక్రవారం పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు.శ్రీ లలితామాత ఆలయంలో ఎక్కడ లేని విధంగా 108 శ్రీ చక్రాలు ప్రతిష్టించగా ఆలయ ఫౌండర్ ట్రస్టి చైర్మన్ చెల్లం స్వరూప సత్తయ్య ఆధ్వర్యంలో సుహాసినిలు లలితసాహస్ర నామ పారాయణం చేసి శ్రీ చక్రాలకు భక్తి శ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ ఫౌండర్ ట్రాస్టి చైర్మన్ చెల్లం స్వరూపను భక్తులు, వనజ తదితరులు సన్మానించారు.

## కుక్కల బెడద తొలగించాలి...

**- మున్సిపల్ కమిషనర్‌కు వినతి**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని, కుక్కల బెడద వలన ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్నారని. కుక్కలను పట్టుకోవాలని పలు కాలనీలవాసులు, బాధితులు, యువజన సంఘాల నాయకులు కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. ఒకే రోజు పదిమంది పాఠశాల విద్యార్థులపై కుక్కలు దాడి చేశాయని వాటి బెడద తొలగించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు గోపనవేని రమేష్ యాదవ్, సమీర్, ప్రశాంత్, మనోజ్, బాలకిషన్, శ్యామ్, పలు కాలనీల వాసులు పర్రే వసంత, వనిత, అనూష, ఫారెహాన్, లత, లక్ష్మి, నిరజ, తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెన్షనర్ల హక్కు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఉద్యోగ విరమణ అనంతరం ఉద్యోగులకు చెల్లించాల్సిన ఉద్యోగ విరమణ ప్రయోజనాలు ప్రభుత్వం నుంచి పొందడం వారి హక్కని తమ అసోసియేషన్ సభ్యుల తరపున వేసిన కేసులో హైకోర్టు తీర్పునిచ్చిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.ఉచితాలపై ఆలోచించాల్సిన తరుణం ఆసన్నమైందని, ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే ఉద్యోగల్లో, పెన్షనర్లలో అసంతృప్తి పెరిగే ఆస్కారం వుంటుందని,ఆ రిటైర్మెంట్ ఉద్యోగులకు రెండునెలల్లోగా ప్రయోజనాలు చెల్లించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి,ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథమ్, ఉపాధ్యక్షులు ఎం.డి.యాకూబ్, వెల్ముల ప్రకాష్ రావ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,ఉప్పుగళ్ల మురలీధర్, బొబ్బటి కరుణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గోరింటాకు వేడుకలు

**సూర్య - కథలాపూర్**



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం గోరింటాకు వేడుకలను విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ ఆషాఢ మాసంలో గోరింటాకు ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. మన సాంప్రధాయాన్ని గుర్తు చేసే పండగలను నిర్వహించుకోవడం చాల ఆనందంగా ఉందని, మన సంప్రదాయాలను భావి తరాలకు తెలియజేయడం మన భాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అచ్యుత రాజు, ఉపాధ్యాయురాలు రజిత, మాధవి, రాజ్య లక్ష్మి,సుమలత, సురేష్,విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతో సామాజిక న్యాయం

- 42 శాతం రిజర్వేషన్ అమలుకు తీర్మానంతో సంబురాలు
- ఇందిరా భవన్ నుండి తహసీల్ చౌరస్తా వరకు ర్యాలీ - టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ
- రాహుల్ గాంధీ ఆలోచన విధానం అమలు అందరి బాధ్యత
- బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కృషి చేస్తా
- మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి

**సూర్య జగిత్యాల**




తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో నిర్ణయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ, జగిత్యాల జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీ సీ నాయకులు సంబురాలు నిర్వహించారు. స్థానిక ఇందిరా భవన్ లో టపాసులు పేల్చి, నినాదాలు చేస్తూ, ఇందిరా భవన్ నుండి స్థానిక తహసీల్ చౌరస్తా వరకు కాంగ్రెస్ జెండాలు పట్టుకొని, నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్ళి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక న్యాయం తోనే అభివృద్ధి సాధ్యమని బలహీన వర్గాల హక్కుల సాధన కోసం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని, ఎన్నికల ప్రణాళిక లో కామారెడ్డి డిక్లరేషన్ లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ తెర పైకి తీసుకు వచ్చామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కుల గణన చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని చేసేందుకు రాష్ట్ర శాసన సభలో తీర్మానం చేసి ఆమోదించడంతోపాటు శాసన మండలి లో ఆమోదం చేసి కేంద్రానికి పంపినారు.బలహీన వర్గాల ప్రజలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని సీ ఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి నివేదించారనీ, బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు 9 వ షెడ్యూల్లో చేర్చాల్సిన బాధ్యత కేంద్రం పై ఉండగా, చలనం లేదనీ విమర్శించారు. ఏ బిల్లు పై అయినా మూడు నెలల్లోపూ నిర్ణయం చెప్పాలనీ సుప్రీమ్ కోర్టు తీర్పు చెప్పిన నేటికి కేంద్ర ప్రభుత్వం తన వైఖరి ప్రకటించలేదన్నారు. చట్టపరంగా బలహీన వర్గాల జనాభా పరంగా హక్కులు కల్పించేలా కృషి చేస్తామని, బీసీ రిజర్వేషన్ పెంపు పై భారత సమాజం హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానం బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రిజర్వేషన్ అమలు ఆగేది లేదు అని స్పష్టం చేశారు.గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు కాగా, తెలంగాన రాష్ట్ర ఏర్పాటు అనంతరం 22 శాతం కుదించ బడింది. గత ప్రభుత్వం జగిత్యాల మండల పరిషత్ అధ్యక్ష పదవి బలహీన వర్గాలకు కేటాయించినా చట్టంలోని సాంకేతిక లోపాలు సవరించలేదు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, చట్టంలో మార్పులు చేసి, బలహీన పార్టీ హక్కులు కాపాడామని స్పష్టం చేశారు. ప్రపంచంలో అగ్రగామిగా నిలువడానికి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ రాజ్యాంగమే కారణం అని, రాజ్యాంగ విలువలను కాపాడినవారే నిజమైన భారత పౌరులనీ, రాజ్యాంగాన్ని కాపాడితేనే సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది అన్నారు. బలహీన వర్గాల ప్రజలకు జనాభా కు అనుగుణంగా రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టామని, బలహీన వర్గాల హక్కుల రక్షణ కోసం కట్టుబడి ఉన్నామని, రాహుల్ గాంధీ ఆలోచన విధానం అందరికీ ఆదర్శం కావాలన్నారు. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ఆటంకాలు సృష్టిస్తే బలహీన వర్గాల ద్రోహిగా మిగిలి పోతారని, సామాజిక న్యాయం సాధన దిశగా తన వంతుగా కృషి చేస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండ శంకర్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొత్తమోహన్, కౌన్సిలర్ కండ్లపెల్లి దుర్గయ్య, పుప్పాల అశోక్, నక్క జీవన్, మైనార్టీ సెల్ నాయకుడు ముజీబ్, మహమ్మద్ సిరాజుద్దీన్, తోపారపు రజనీకాంత్, హనుమల్ల జయశ్రీ రఘు, గుంటి జగదీశ్వర్, బింగి రవి, బొడ్డు లక్ష్మణ్, గాజంగి నందన్న, రాజేందర్, నరసయ్య, జంగిల్ అనీల్, వందనాలు మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరవింద్‌ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు

**- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు**

**సూర్య మెట్‌పల్లి**



రైతుల చిరకాల వాంఛ అయిన పసుపు బోర్డును ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌ను విమర్శించే స్థాయి కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కి లేదని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు.ఇటీవల నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పై కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు. కొన్ని సంవత్సరాలు చెరుకు రైతులకు లాభదాయకంగా ఉన్న ఎన్డీఎస్ఎల్ ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా 2015 లో లే ఆఫ్ ప్రకటించిందన్నారు.సక్రమంగా నడుస్తున్న కర్మాకారాన్ని మూసివేయగా సుమారు 15 వేల ఎకరాల్లో పంటను చెరుకు రైతులు నష్టపోయి ఉపాధి లేక వారితో పాటు, వారి పిల్లల సైతం ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే ప్రస్తుతం చెరుకు రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కొంతమంది చెరుకును పండించలేక, మరి కొంతమంది రైతులు చెరుకును పండించి దూరప్రాంతాల్లో ఉన్న చక్కెర కర్మాగారాలకు తరలించుకుంటూ వ్యయ ప్రయాసాలను ఎదుర్కొంటున్నారన్నారు.గతంలో జరిగిన ఎన్నికల్లో చక్కెర కర్మకారాన్ని స్వాధీనం చేసుకొని నడిపిస్తామని హామీనిచ్చి అది నెరవేర్చకుండానే అప్పటి సీఎం కేసీఆర్ రైతులను నయవంచనకు గురి చేశారని గుర్తు చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికి రెండు నవోదయ పాఠశాలను మంజూరు చేయించిన ఘనత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్‌కు దక్కుతుందని. ఇందులో ఒకటి కోరుట్ల నియోజకవర్గంలో మంజూరు చేయించామని అన్నారు. ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని నవోదయ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడానికి నిజామా బాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కానీ ఇదంతా తెలియని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అవగాహన లేకుండా మాట్లా డడం సరికాదన్నారు. గత పదేళ్లుగా కేంద్ర ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజ లకు అందించడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామని, ఇది చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారానికి తెర లేపుతున్నారని పసుపు బోర్డు ఏర్పాటుతో ఇక్కడే రైతులకు ఎం తో మేలు చేకూరనుందని, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు మేలు కలగడం ఇష్టం లేకనే బీఆర్ఎస్ నేతలు అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి విమర్శలు మానుకొని అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సహకరించాలని కోరారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో ఘనంగా శ్రీకారం కల్చరల్ కార్నివాల్

**సూర్య మల్యాల**



సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలుగుతుందని చదువుకునే ప్రక్రియలో ఎదురవుతున్నటువంటి ఒత్తిడిని సైతం జయించగలుగుతారని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు మల్యాల క్రాస్ రోడ్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వార్షిక ప్రణాళికలో భాగంగా "శ్రీకారం" సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ వి.నరేందర్ రెడ్డిముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను చాలా సాధన చేయాలని, విశ్లేషణాత్మక ధోరణిని పెంపొందించుకోవాలని వారు సూచించారు. విద్యార్థులకు పలు విషయాల పట్ల అవగాహన కల్పించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో సైతం పాల్గొనే విధంగా ప్రోత్సాహాన్ని అందించి వివిధ కార్యక్రమాలకు ఎంపిక చేయాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అనూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తితో, సంబరాల సందడితో "ప్రగతి" బోనాల జాతర

**సూర్య,రాయికల్**



డప్పు చప్పుళ్లతో,డిజె సౌండ్లతో,పెద్దపులి వేషధారణ నృత్యాలతో,నెత్తిన బోనలెత్తి,చేతిలో త్రిశూలం ధరించి భక్తితో సంబరాల సందడితో ప్రగతి విద్యాలయం విద్యార్థుల బోనాల జాతర కన్నుల పండుగగా జరిగింది.రాయికల్ పట్టణంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆషాడమాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించినటువంటి ప్రగతి బోనాల జాతర కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయుడు బాలే శేఖర్ జ్యోతి ప్రజ్వలన చేసి,అమ్మవారి చిత్రపటానికి పూల మాల వేసి ఉత్సవాలను రెట్టింపు ఉత్సాహంతో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు బోనాల పండగ అత్యంత ప్రీతికరమైనదని,తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో తరాల నుండి అవలంబిస్తున్న ఈ ఘనమైనటువంటి సాంప్రదాయం ఎటువంటి లోటులేకుండా కొనసాగించడం చాలా శుభపరిణామమని, మహిళలకు అత్యంత ఆరాధ్యమైన పండుగ బోనాల పండుగ అని,బోనాలను గ్రామదేవతలకు సమర్పించడం ద్వారా కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో పాటు, శుభఫలాలు సిద్ధిస్తాయని ఒక ప్రగాఢ విశ్వాసమని తెలిపారు.ఈ వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి బోనాల నృత్యాలు ఆకట్టుకున్నాయి. సుమారు 300 మంది విద్యార్థినిలు సంప్రదాయబద్ధమైన దుస్తుల్లో విచ్చేసి,బోనాలను ఎత్తుకొని పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా పోతురాజుల వేశధారణ, శివసత్తుల విన్యాసాలు,పెద్దపులుల వేషధారణలో విచ్చేసిన చిన్నారులు చేసిన విన్యాసాలు చాలా అబ్బురపరచాయి. అనంతరం ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కార్యవర్గ సభ్యులకు సన్మానం...

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జగిత్యాల జిల్లా కార్యవర్గంలో పట్టణానికి చెందిన మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు భాశెట్టి హరీష్, సాజిద్ పాషాలు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాయి శ్రీనివాస హాస్పిటల్ అధినేత డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు బూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్,కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ పెంట ప్రణయ్ తేజ, జిల్లా ఫిషరీస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్, మెట్‌పల్లి బీసీ సెల్ ప్రెసిడెంట్ చిదుగు కృష్ణ గౌడ్, హాస్పిటల్ డైరెక్టర్ ఆవుట్ల లక్ష్మణ్ పాల్గొన్నారు.

# చొప్పదండిలో ఘనంగా కేంద్ర మంత్రి బండి జన్మదిన వేడుకలు

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి మండలంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గుమ్లాపూర్ లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు పంపిణి చేశారు. చొప్పదండిలో పట్టణ శాఖ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి స్విట్లు పంపిణి చేశారు.అనంతరం మున్సిపాలిటీ పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు అందచేశారు. ఆర్నకొండలో బీజేపీ రూరల్ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంచి పెట్టారు. అనంతరం మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిటిసి గొల్ల సునంద గట్టయ్య, కొలపురి కార్తీక్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్‌లో 50 మందికి జైలు శిక్షలు, జరిమానాలు

- మద్యం సేవించి వాహనాలు నడిపిన, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు
- వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా, ఒక్కరికి 10,000 రూపాయల జరిమాన,20 రోజుల జైలు శిక్ష,ఇద్దరికి 3000 రూపాయల జరిమాన 10 రోజుల జైలు శిక్ష,ముగ్గురికి 3000 రూపాయల జరిమాన,07 రోజుల జైలు శిక్ష,20 మందికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు శిక్ష,13 మందికి 3000 రూపాయల జరిమాన,రెండు రోజుల జైలు శిక్ష, ఆరుగురికి 3000 రూపాయల జరిమాన, ఐదు రోజుల జైలు శిక్ష,నాలుగురికి 5000 రూపాయల జరిమాన, రెండు రోజుల జైలు, ఒక్కరికి 3 రోజుల జైలు శిక్ష,19మందికి 3000 రూపాయల జరిమాన,05 గురికి 5000 రూపాయల జరిమానా విధిస్తు మెజిస్ట్రేట్ ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన మందు బాబులకు వేములవాడ ట్రాఫిక్ ఆర్.ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో మందు బాబులకు ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు,వాహన తనిఖీలు నిర్వహించాడం జరుగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై,బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రుల, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశాలకు పోలీస్ వెరిఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్, రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఇల్లంతకుంటలో ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య, ఇల్లంతకుంట**



మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసుకోని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ భారతీయ జనతా పార్టీలో ఒక సామాన్య కార్యకర్తగా ప్రారంభమై రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారని,ప్రత్యక్ష రాజకీయాలలో కార్పొరేటర్ స్థాయి నుండి దేశ హోం శాఖ సహాయ మంత్రిగా ఎదిగారని పేర్కొన్నారు.బండి సంజయ్ జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు మోడీ బహుమతి కింద 20 వేల సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఆ తదుపరి ఒకటవ తరగతి నుండి ఆరవ తరగతి వరకు గల విద్యార్థులకు మోడీ బహుమతిగా కిట్ బ్యాగ్ అందజేసే కార్యక్రమాన్ని చేపడతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలోజిల్లా కౌన్సిల్ మెంబర్ బత్తిని సాయి గౌడ్, రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా నాయకులు దేశెట్టి శ్రీనివాస్, మామిడి హరీష్, కొలనూరు ముత్యవ్వ అసెంబ్లీ కో కన్వీనర్ బత్తిని స్వామి మాజీ మండల అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, తాజా మాజీ సర్పంచులు కాచం శ్రీనివాస్ రెడ్డి చింతలపల్లి తిరుపతిరెడ్డి, మండల నాయకులు పున్ని సంపత్, గుంటి మహేష్, ఇట్టి రెడ్డి లక్ష్మారెడ్డి, కర్ర లక్ష్మణ్ అమ్ముల అశోక్, యాద సంపత్ బూత్ అధ్యక్షులు పిల్లి గోపాల్, తుమ్మనపల్లి కమలాకర్ రావు, మారవేణి రాజు శ్రీశైలం, కూన వేణి బాలరాజు, దండు సురేష్, గుంటి వేణు సుధ గోని శ్రీకాంత్, ఒరెమ్ భార్గవ్, బుట్టి మోహన్, దుర్శెట్ల ప్రశాంత్, గొర్రె అఖిల్, దూది సుధీర్, మంత్రి అరుణ్, అంతగిరి అనిల్ బూత్ కార్యదర్శులు జంగిటి బాబు, గజ్జల రమేష్ క్రియాశీల సభ్యులు పినికాశి అనిల్, గైని శ్రీనివాస్ చిట్యాల శ్రీనివాస్ కార్యకర్తలు కొడుముంజ జ్యోతి, గీత, స్వప్న, బోయిని నాగరాజులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

**సూర్య, మంథని**




ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంథనిలో ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పరిపయ్య మాట్లాడుతూ, ప్రపంచంలో అత్యధిక జనాభా గల దేశం మనదే శమని,జనాభా ఎక్కువ కాకుండా నైపుణ్యం గల జనాభా ఎక్కువ గా ఉంటే దేశం త్వరగా అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జనాభా అధికంగా ఉన్నా, తక్కువగా ఉన్నా దేశానికి ప్రమాదమేనని ఆ దేశం భరించే విధంగా జనాభా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యుఏసి కోఆర్డినేటర్ కృష్ణ, చరిత్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ సతీష్, అధ్యాపకులు అమర్నాథ్, బోధనేతర సిబ్బంది శ్రీనివాస్, సుధాకర్, రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నూతన కమిటీ ఎన్నిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ ముదిరాజ్‌ల దైవం పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంఘం నూతన కమిటీని శుక్రవారం ఎన్నిక జరిగింది. సెంటినరీ కాలనీ ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షుడు తీగల భూమయ్య, గుర్రాల పెద్దలు ఆధ్వర్యంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. సెంటనరి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా ఎద్దు కుమార్ అధ్యక్షుడిగా నూనె రామచందర్, ఉపాధ్యక్షులుగా చిట్టి మల్లయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్ట రాములు, కోశాధికారిగా మత్తమారి రవి, నూనె సంపత్ కుమార్ లను ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు నూనె రామచందర్ మాట్లాడుతూ ఈ నెల 16వ తేదీన పెద్దమ్మ తల్లి బోనాలు ఉన్నందున సెంటినరి కాలనీలోని ముదిరాజులందరూ సకాలంలో విచ్చేసి బోనాల పండుగను విజయవంతం చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. అలాగే సెంటనరి కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా నా మీద నమ్మకంతో నియమించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నాకు ఇచ్చిన బాధ్యతలను నా శాయశక్తుల సంఘం కోసం కృషి చేస్తానని తెలిపారు. అధ్యక్షుడిగా నియమించిన సీనియర్ నాయకులు నూనె రాజేశం ముదిరాజ్, తీగల భూమయ్య, గుర్రాల పెద్దలు ముదిరాజ్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై హర్షం

**సూర్య - కథలాపూర్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలపై మండల బిసి సెల్ అధ్యక్షుడు ఆల్లకొండ లింగం గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో బి సి లకు 42శాతం అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం బిసి వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఇది మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని ప్రజలకు అర్థమైందని అన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలను శుక్రవారం పెద్దపెల్లి పట్టణంలో బిజెపి నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో బిజెపి జిల్లా కార్యదర్శి జంగా చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పల్లె సదానందం, వల్లంపల్లి శ్రీనివాసరావు, మౌటం నరసింహం, బెజ్జంకి దిలీప్, తుడి రవీందర్, గనవేన రాజేందర్, మోర మనోహర్,పెండాల కరుణాకర్, మంతెన కృష్ణ,ఫహీం,ముత్యాల సంతోష్,భూషణవేనా శ్రీనివాస్ గౌడ్, కొమురుశెట్టి రమేష్, మెరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- గోరంటలలో ఘనంగా వన మహోత్సవం
- అటవీశాఖ రేంజ్ అధికారిని అంజలి

**సూర్య, గంభీరావుపేట**



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాతావరణ సమతుల్యత పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అటవీ శాఖ రేంజ్ అధికారిని అంజలి పిలుపునిచ్చారు. గంభీరావుపేట మండలం గోరం టాల గ్రామంలో శుక్రవారం అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి ఏఎస్ఐ శ్రీనివాస్, ఏపీఓ అరుణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమిరిశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, నాయకులు రవీందర్ రెడ్డి, అంజిరెడ్డి, బీట్ అధికారిని జ్యోతి నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి జన్మదిన వేడుకలు

**సూర్య, కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ 53వ జన్మదిన వేడుకలు బీజేపీ మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మల్కపేట్ పాఠశాలలో మొక్కలు నాటడం, రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పురుషోత్తం రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ గొట్టె రామచంద్రం,బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు తీగల జయశ్రీ, మాజీ వైస్ ఎంపిపి రవీందర్ గౌడ్, మాజీ సర్పంచ్ జవ్వాజి తిరుపతి గౌడ్,మాజీ ఉప సర్పంచ్ శంకర్, నాయకులు బొల్లారం తిరుపతి, ఆకుల నాగరాజు,జింక వెంకటి,దుర్గం దిలీప్ గౌడ్, ముష్టం శ్రీనివాస్ గౌడ్, సురేష్ గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, వెల్పుల తిరుపతి, అన్నవేని అభిషేక్,సోషల్ మీడియా కన్వీనర్ ఎక్కలదేవి జలందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండూరి రవీందర్ రావు జన్మదిన వేడుకలు

**సూర్య, మంథని**



కెడిసిసి బ్యాంక్ మంథని బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ ఉదయశ్రీ విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. సహకార బ్యాంక్, సహకార సంఘాల్లో కొండూరు రవీందర్ రావు అనేక విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని మేనేజర్ ఉదయశ్రీ అన్నారు. అంతేకాకుండా సహకార బ్యాంక్‌ను అన్ని విధాల అభివృద్ధి పరిచి జిల్లా, రాష్ట్రంలో, జాతీయస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావడంతో పాటు అనేక అవార్డులను సాధించడంలో గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిఈ సందెబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ మేనేజర్ పోతరాజు సతీష్ కుమార్, సిబ్బంది మహేందర్, సాయి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు

**సూర్య మల్యాల**

కేంద్ర హోంశాఖసహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకల సందర్భంగా శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో శ్రీ కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో కేంద్ర హోం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా వద్ద బిజెపి నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక సామాన్య కార్యకర్త నుండి జాతీయ స్థాయి నాయకునిగా కేంద్ర మంత్రిగా ఎదగడం ఎంతో స్ఫూర్తిదాయక మన్నారు, అనేక రకాల ప్రజా ఉద్యమాలు చేసి కింది స్థాయి నుండి వచ్చిన నాయకుడు అని అన్నారు, అలాగే కార్పొరేటర్ స్థాయి నుండి



కేంద్ర మంత్రివర్యులుగా ఎదిగిన అయన జీవితం, నేటి కార్యకర్తలకు, యువకులకు ఆదర్శమన్నారు, కష్టపడి పనిచేసే నిజాయితీ కలిగిన కార్యకర్తలకు కేవలం భారతీయ జనతా పార్టీలోనే గుర్తింపు ఉంటుందన్నారు, రాబోవు రోజుల్లో హోంమంత్రి బండి సంజయ్ కుమార్ అమ్మవారి ఆశీస్సులతో మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసారు, ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి వెంకటస్వామి యాదవ్. మాజీ ఎంపీటీసీ సంఘ ని రవి. బొట్ల ప్రసాద్. ముదుగంటి రాజు. కుదుదల రాజయ్య. పిల్లి రాజశేఖర్. కోలరాజు. లక్ష్మారెడ్డి. మైపాల్. కొక్కెర మల్లేశం యాదవ్. పొన్నం సాయి కుమార్. కటకం హర్షవర్ధన్. ముత్యాల మధు. నక్క ఆనందం. కొను శ్రీనివాస్. హరీష్. పొన్నగంటి గౌతం. పోరెడ్డి రంజిత్. కోటి మధు. సంకుర్తి తిరుపతి. గుగ్గిళ్ళ గంగారం. బండారి రాజు. చిర్ర రాజశేఖర్. ఇంద్రపాల రాజశేఖర్. వంశీ. పంబాల గంగా ధర్. సొనాకుల శ్రీనివాస్. నక్క ఆనందం. గడ్డం నడిపి మల్లేశం. గడ్డం చిన్న మల్లేశం. గడ్డం నాగరాజ్. భరత్. మామిడి నాగరాజు. నల్ల జీవన్. నవీన్. తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని రైతు వేదికలో శుక్రవారం జరిగిన విద్యుత్ వినియో గదారుల సమస్యల పరిష్కారవేదిక సభలో రాయికల్, సారంగపూర్, బీర్పూర్ మండలం లో ని వినియోగదారుల నుండి ఫిర్యాదులను విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల వేదిక విజయవం తంగా జరిగిందని ఏయ్ శ్రీనివాస్ తెలిపారు. వినియోగదారుల ఫిర్యాదుల కోసం నిర్వహించిన వేదికలో మొత్తంగా 10 దరఖాస్తుల వరకు వచ్చినట్టు వచ్చిన దరఖాస్తులను స్వీకరించినట్టు తెలిపారు. ఫిర్యాదులు స్వీకరించిన దరఖాస్తులలో అధిక బిల్లు లు వచ్చినవి 5, అదనపు ట్రాన్స్ఫార్మ ర్ ల గురించి 2, పేరు మార్పిడి 1 షిఫ్టింగ్ గురించి 3 వరకు దరఖాస్తులు వచ్చినవి అని తెలిపినారు. ఫిర్యాదులు వచ్చిన దరఖాస్తులను



పరిశీలించి వాటికీ సంబంధించి సందేహాలను నివృత్తి చేసి పెను వెంటనే దరఖాస్తుదారుల సమస్యలకు పరిష్కారం చూపించి పరిష్కారం చేయడం జరిగిందని తెలిపారు. పరిష్కారం చూ పని వాటిలో మిగతా వాటిని త్వరలో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధం గా విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్ర త్తలు తీసుకోవాలని విద్యుత్ సిబ్బంది కి తగు సూచనలు చేసారు.రైతులు మోటార్ ల కు కెపాసిటర్లు బిగించుకోవాలని సూచించారు. మండలంలో విద్యుత్ అధికారాలను నిరంతరం పనిచేస్తున్నారని విద్యుత్తు సంబంధించిన సమ స్యలు ఫిర్యాదులు చాలా తక్కువగా వచ్చాయ ని ఈ సందర్భంగా విద్యుత్ ఇంజనీర్లు లైన్మెన్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల నారాయణ చైర్ పర్సన్ , సలంద్ర రామకృష్ణ మెంబర్ టెక్నికల్, మరిపెల్లి రాజగౌడ్ 4వా మెంబెర్ సి క్యూ ఆర్ ఎఫ్,సుదర్శన్ ఎస్.ఈ, రాజిరెడ్డి డి.ఈ, తిరుపతి ఎస్ ఏ ఓ, సింధూర శర్మ ఏ డి ఈ, శంకర్ ఏ ఏ ఓ , శ్రీనివాస్ ఏ.ఈ, ప్రవీణ్ ఏ.ఈ, నవీన్ ఏ.ఈ, రాజేశం ఏ.ఈ , రాజు సబ్ ఇంజనీర్, రాకేష్ సబ్ ఇంజనీర్, సబ్ ఇంజనీర్ లు సంతోష్, శ్రీనివాస్, వేణు, లైన్మెన్ సతీష్, ఎస్ ఎల్ ఐ లు, ఎల్ ఐ , ఎల్ .ఎం ఏ ఎల్ ఎం ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...

## డ్రైనేజీ నిర్మించాలి

**- వినాయక నగర్ కాలనీ వాసులు**

**- కమిషనర్‌కు వినతి**

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని వినాయక నగర్ కాలనీ లో డ్రైనేజీ నిర్మించాలని,కుక్కలు, కోతుల బెడద తొలగించా లని వినాయక నగర్ కాలనీ వాసులు కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు కమిషనర్ మోహన్‌కు వినతి పత్రం అందజేశారు. తమ కాలని ఊరు చివర ఉండడం వలన అభివృద్ధికి నోచుకోవడం లేదని, వర్షాలు కురిస్తే వరద నీరు వెళ్ళేందుకు డ్రైనేజీ లేదని వర్షపు నీరు ఇండ్ల మధ్య నిలచి మురుగుగామారి దోమలు వ్యాప్తి చెంది, వ్యాధుల బారిన పడుతున్నామని. డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మించి తమ కాలనీని వ్యాధుల బారి నుండి రక్షించాలని, అలాగే కాలనీలో కుక్కలు, కోతుల బెడద తొలగించాలని వినతిపత్రంలో కోరినట్లు వారు తెలి పారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు తోట ప్రవీణ్, ఉపాధ్యక్షులు సంబారి శ్రీనివాస్, తోట ప్రసాద్, చెని రమేష్, కంమతం భరత్, కోరే రమేష్, నాగరాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బోనాల పండుగ సంబరాలు

**-పోతురాజులు వేశాదారణ లో అలరించిన చిన్నారులు**

**సూర్య గంగాధర**

గంగాధర మండలం లక్ష్మి దేవిపల్లి గ్రామం నరేంద్ర విద్యాలయంలో విద్యార్థులు శుక్రవారం బోనాల పండుగ ఘనంగా జరుపుకున్నారు. గ్రామదేవత పోచమ్మ తల్లికి బోనం సమర్పించారు. పోతరాజుల వేశాధారణ లో నృత్యం చేశారు. బోనాల విశిష్ట తను పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర రాజేశం విద్యార్థులకు వివరిం చారు. విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా బోనాల పాటలతో నృత్యం చేశారు. విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## రక్త దానం చేసిన బీజేపీ కార్యకర్తలు

**-ముఖ్య అతిథిగా బిజెపి మండల అధ్యక్షుడు పోలోజు సంతోష్**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ముది మానిక్యం గ్రామంలో గ్రామ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి వర్యులు బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మండల అధ్యక్షులు పోలోజు సంతోష్, పాల్గొని మాట్లాడుతూ దాదాపు ఇరవై మంది యువకులు రక్త దానం చేశారని తమ ప్రియతమ నాయకుడు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని పుట్టిన రోజు సందర్భంగా పార్లమెంటు పరిధిలో ప్రభుత్వ స్కూల్ లో చదువుకునే పదవ తరగతి విద్యార్థులకు చదువుకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఉచితంగా సైకిళ్ళు పంపిణీ చేసినందుకు బండి సంజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు త్వరలోనే మన మండలముకు కూడా వస్తాయని పేద ప్రజలకు ఇంకా సేవ చేయాలని అమ్మవారిని కోరుకుంటున్నామని తెలిపారు. తరువాత కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.రక్త దానం చేసిన కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అచ్చ రవీందర్,జిల్లా నాయకులు ముంజ చంద్రయ్య, గర్రన్ సతీష్,బండి ఆదిరెడ్డి,బుధర్తి మహేందర్,కొమిరే రాజయ్య, జుపాక రాకేష్,పైడిపల్లి తిరుపతి, పేసరి హరీష్,పున్నం రాజలింగం,మిదిదొడ్డి ప్రశాంత్, సిద్దెంకి అనిల్,కయ్యం రజినీకాంత్,బుస చెందు, పెంటం కళ్యాణ్,ముసాపురి రాజేష్,నమిలికొండ ప్రశాంత్, గట్టు అజయ్,ఈశ్వర్, బోయిని సందీప్,పైసా కార్తీక్, పైసా ప్రణీత్, బొయిని చరణ్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నుల పంపిణీ

**వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు జన్మదిన వేడుకల సందర్భంగా వీణవంక సహకార కేంద్ర బ్యాంక్ మేనేజర్ బెజ్జంకి అభిలాష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్ను లు పంపిణీ చేయడం జరిగింది అదేవిధంగా విద్యార్థి విద్యార్థులకు భవిష్య త్ భావి తరాలకు ఉన్నంత చదువుల కోసం వెళ్లేందుకు సహకార బ్యాంకు నందు ప్రతి విద్యార్థి అకౌంటు ఖాతా తీసుకొని నీకు వీలైనంత డబ్బులను డిపాజిట్ చేసుకొని పై చదువులకు ఉపయోగపడతాయని వారు అన్నారు.

## రాజంపేట మండల నూతన ఎంపీడీఓనిసన్మానించిన బీజేపీ నాయకులు

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల నూతన మండల అభివృద్ధి అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏ బాలకృష్ణని రాజంపేట మండల బీజేపీ నాయకులు శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అందరి సహకార ంతో మండలంలో తన వంతు అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమ ంలో బీజేపీ నాయకులు దగ్గరి నరేష్, ఓబీసీ అధ్యక్షులు బల్ల కిషోర్, టౌన్ కార్యదర్శి ప్రసాద్, బూత్ అధ్యక్షులు వంశీ మహేష్, పంతులు నవీన్ పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా సాధించిన ఇటిక్యాల యువతి



**సూర్య,రాయికల్**

రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామానికి చెందిన బిట్ల జ్యోతి చేసిన పరిశోధనలకు గాను ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది."దళిత్ మూమెంట్ ఇన్ తెలంగాణ అన్ ఇంపాక్ట్ స్టడీ హనరెస్ట్ వైల్ కరీంనగర్ డిస్ట్రిక్ట్" అనే అంశంపై రాజనీతి శాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ కళాశాల పర్యవేక్షణలో చేసిన విశిష్ట పరిశోధనకు గాను డాక్టరేట్ డిగ్రీని అందచేసినట్లు వివరించారు. పరిశోధన సమయంలో పలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన పత్రాలు, ప్రచురించారు. ప్రస్తుతం ఈమె మంచిర్యాల లోని సాంఘిక సంక్షేమ మహిళ గురుకుల డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగంలో అధ్యాపకురాలిగా విధులు నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ తన పర్యవేక్షకులు,కుటుంబ సభ్యుల సహకారం తోనే డాక్టరేట్ సాధించానని,వారికి నా యొక్క హృదయ పూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామ పెద్దలు, తదితరులు అభినందించారు.అలాగే డ్రీమ్స్ యూత్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## వీర్నపల్లి మండలంకు శాశ్వత ఆధార్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి

**-బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్**

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలంకు శాశ్వత ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని శు క్రవారం బహుజన సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..అన్ని రకాల అవసరాలకు ఆధార్ కార్డు కీలకం అవుతున్న తరుణంలో ఆధార్ సెంటర్ లేకపోవడం విడ్డూరం అని అన్నారు. మారుమూల అటవి గ్రామాల్లోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతూ జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని, ఆధార్ కార్డులలో ఎన్నోరకాల సవరణలు, అప్డేట్స్, బయోమెట్రిక్స్ అప్డేట్ లాంటి వివిధ పనులు ఉండటం మూలంగా జిల్లా కేంద్రంలో మాత్రమే ఆధార్ సెంటర్ ఉండటం మూలంగా ఇబ్బందులు తలెత్తున్నాయి అని అన్నారు. మరి ముఖ్యంగా రవాణా సౌకర్యం లేక మారుమూల గ్రామాల్లో ఇబ్బందులు పడుతూ ఆధార్ సెంటర్ కి వెళ్ళే సమయానికి సమయం సరిపోక జాప్యం జరుగుతుందని అన్నారు. కావున ప్రభుత్వం చొరవ తీసుకుని వెంటనే మండల ప్రజలకు అందుబాటులో ఆధార్ సేవలు అందించాలని ప్రభుత్వాన్ని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమంలో బీఎస్పీ సిరిసిల్ల నియోజక వర్గ కార్యదర్శి ఇసంపల్లి కొమురయ్య, గజ్జెల అశోక్, గజ్జెల భూమరాజు, మల్యాల నవకాంత్, గజ్జెల దిలీప్ తదితరులు పాల్గొన్నారు.